
తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM విశాఖపట్నం : fb.com/vaartha

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

29-1-2025 బుధవారం సంపుటి: 30 సంచిక: 361 పేజీలు: 14 వెల: 6.50



NBK

PADMABHUSHAN

నందమూరి బాలకృష్ణ

క్రమశిక్షణ, కష్టపడే తత్వం ఉన్న మాస్ హీరో. అన్నివేళలా ప్రజలకు అండగా నిలిచే నిబద్ధతగల నాయకుడు. క్యాన్సర్ పేషంట్లను, పేదలను ఆదుకునే ఆప్తుడు. ఒక కొడుకుగా, ఒక భర్తగా, ఒక తండ్రిగా, ఒక సోదరుడిగా, ఒక తాతగా తన బాధ్యతలను ఏనాడూ మరువని వ్యక్తి.

మీకు భారత ప్రభుత్వ ప్రతిష్టాత్మక పద్మభూషణ్ పురస్కారం వచ్చినందుకు మేమందరం ఎంతో గర్విస్తున్నాం. మీ చుట్టూ ఉండే అందరి జీవితాలకు వెలుగును పంచుతూ... మీరు ఎల్లప్పుడూ ఇలాగే చిరునవ్వులు చిందిస్తూ ఉండాలి.

జై బాలయ్య!

నందమూరి మరియు నారా కుటుంబసభ్యులు

శ్రీ నారా చంద్రబాబు నాయుడు, శ్రీమతి భువనేశ్వరి । శ్రీ నారా లోకేష్, శ్రీమతి బ్రాహ్మణి, దేవాన్ష్ । శ్రీమతి నందమూరి వసుంధరా దేవి
శ్రీ నందమూరి మోక్షజ్ఞ తారక రామ తేజ । శ్రీ మతుకుమిల్లి శ్రీభరత్, శ్రీమతి తేజస్విని, ఆర్యవీర్ । శ్రీ నందమూరి జయకృష్ణ, శ్రీమతి పద్మజ
కీ.శే. నందమూరి సాయికృష్ణ, శ్రీమతి మాధవి మణి । కీ.శే. నందమూరి హరికృష్ణ, శ్రీమతి లక్ష్మి । శ్రీ నందమూరి మోహనకృష్ణ, శ్రీమతి శాంతి
శ్రీ నందమూరి రామకృష్ణ, శ్రీమతి జయశ్రీ । శ్రీ నందమూరి జయశంకర్ కృష్ణ, శ్రీమతి శ్రీదేవి । శ్రీమతి గారపాటి లోకేశ్వరి, శ్రీ జ్ఞానేశ్వర రావు
శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి, శ్రీ వెంకటేశ్వర రావు । కీ.శే. ఉమా మహేశ్వరి, శ్రీ కంఠమనేని శ్రీనివాస్ ప్రసాద్

29-01Pg2exHMNWJQE.qxd:29-01Pg2exHMNWJQE.qxd 1/1/02 7:07 AM Page 1





మంగళవారం ప్రయాగరాజ్‌లోని త్రివేణి సంగమంవద్ద అత్యధిక సంఖ్యలో పుణ్యస్నానాలకు వచ్చిన భక్తులు

# రాష్ట్రానికి వచ్చే రెవెన్యూ సంక్షేమ చర్యలకే

## సూపర్‌సిక్స్ పథకాలకు ప్రభుత్వం కట్టుబడి ఉంది: సిఎం చంద్రబాబు

**విజయవాడ,జనవరి28,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రానికి ఎంత రెవెన్యూవస్తే అంతమొత్తాన్ని సంక్షేమానికి ఖర్చు చేయొచ్చునని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్పష్టం చేసారు.'ఎక్స్' వేదికగా సిఎం చంద్రబాబు రాష్ట్ర ఆర్థిక పరిస్థితులపై కీలక సమాచారాన్ని వెల్లడించారు.ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనప్పటికి ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని స్పష్టం చేసారు. సూపర్ సిక్స్ పథకాలకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఆదాయ మార్గాలను అన్వేషిస్తున్నామని. మళ్లీ అభివృద్ధి, సంక్షేమాన్ని సమతూకం చేస్తామని అన్నారు. మూడుసార్లు సిఎంగా ఉన్నప్పుడు లేని ఇబ్బందులు ఇప్పుడు వస్తున్నాయి. ఇప్పటికీ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా కంట్రోల్‌లోకి రాలేదు. ఆర్థిక వ్యవస్థ మరింత దారి తప్పకుండా గాడిన పెడతామని సీఎం చంద్రబాబు పునరుద్ఘాటించారు. కేంద్రం ఆదుకోబట్టే కొంతమేరకు ముందుకెళ్తున్నాం. అమరావతి, పోలవరం పనులు సాగుతున్నాయి. స్టీల్ ప్లాంట్‌కు నిధులు ఇచ్చారు అని ముఖ్యమంత్రి తెలిపారు. మూలధన వ్యయంలో 10 శాతం కూడా అభివృద్ధికి ఖర్చు చేయలేదు. మూలధన వ్యయంలో సామాజిక సేవా రంగంలో 2018- 19లో రూ.2,369 కోట్లు ఖర్చు చేస్తే, 2022- 23లో కేవలం రూ.360 కోట్లు మాత్రమే వ్యయం చేశారు. ఎకనమిక్ సర్వీస్‌లో 2018- 19లో రూ.16,691 కోట్లు వ్యయం చేయగా, 2022- 23లో రూ.6,684కోట్లు మాత్రమే వ్యయం చేయడం గత ప్రభుత్వ బాధ్యతారాహిత్యానికి అద్దం పడుతుంది. 2019- 24 మధ్య ఆదాయం, అప్పులు పెరిగాయన్నారు. ఆర్థిక వ్యయం వ్యవసాయం, ఇరిగేషన్, పరిశ్రమలు, ఎనర్జీ, రవాణా, గ్రామీణాభివృద్ధితో పాటు మరికొన్ని విభాగాలు ముఖ్యమైనవి ఉంటాయి. సామాజిక సేవ, సామాజిక భద్రతసంక్షేమం, విద్య, వైద్యం మొదలైనవి వస్తాయి. సామాజిక సేవలో కూడా గత ప్రభుత్వం చేసిందేమీ లేదు. గిరిజనులకు, ఎస్సీలకు ఎక్కువ వ్యయం చేశామని చెప్పారు. అలా చేయకపోగా వచ్చిన డబ్బులు ఏం చేశారో తెలియడం లేదు. ఆర్థిక వ్యవస్థను విధ్వంసం చేసి పెట్టారు. సుదీర్ఘమైన కసరత్తు చేసి రాష్ట్ర భవిష్యత్తు కోసం స్వర్ణాంధ్ర 2047 విజన్ ను సిద్ధం చేశాం. అప్పటికి వృద్ధి రేటు 15 శాతం నమోదైతే తలసరి ఆదాయం 45,787 డాలర్లకు చేరుతుందన్నారు. ఏపీకి 15 శాతం పైగా గ్రోత్ రేట్ సాధిస్తేనే రాష్ట్ర అభివృద్ధి, ప్రజల ఆకాంక్షలు నెరవేరతాయి. ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుంటూ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నాం. ఎన్టీఆర్ భరోసా పింఛన్లను రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెంచాం. దీపం2 పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్లకు రూ.895 కోట్లు విడుదల చేశాం. తొలి 100 రోజుల్లోనే అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామన్న విషయం గమనించాలన్నారు.

# అమెజాన్‌లో రూ. 102.88 కోట్ల మోసం

## రవాణా చార్జీల పేరుతో 22 మంది ఉద్యోగులు, మాజీ ఉద్యోగులు సంస్థకు టోకరా

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** ప్రముఖ ఈ కామర్స్ సంస్థ అమెజాన్‌ను ఆ సంస్థ ఉద్యోగులు, మాజీ ఉద్యోగులు మోసం చేసి 102.88 కోట్ల రూపాయలను కాజేశారు. ఈ గోల్‌మాల్ బాగోతం అమెరికాలో వెలుగు చూడగా ఇందులో హైదరాబాద్‌లో అమెజాన్ తరపున పనిచేసిన ఉద్యోగులు, మాజీ ఉద్యోగుల పాత్ర వున్నట్లు తేలడంతో అమెజాన్ అధికారులు సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులకు ఫిర్యాదు చేశారు. వివరాలు ఇలావున్నాయి. నగరంలోని మాదాపూర్ అమెజాన్‌రు రిలే అప రేషన్ సెంటర్ వుంది. ప్రపంచ వ్యాప్తంగా ఎక్కడ ఏ వస్తువులను డెలివరీ చేస్తున్నా ఈ సెంటర్ నుంచే పర్యవేక్షిస్తారు. అమెజాన్‌కు సంస్థకు చెందిన గోదాము నుంచి ఏదైనా సరుకు బయటకు వెళ్లినప్పటి నుంచి ప్యాకేజి మొదలు కుని వినియోగదారుడికి చేరేవరకు సంస్థ సిబ్బంది కదలికలను జిపిఎస్ ద్వారా ఈ సెంటర్‌లో పనిచేసే ఉ ద్యోగులు పర్యవేక్షిస్తుంటారు. కాగా వస్తువుల డెలివరీ వ్యవహారాన్ని థర్డ్ పార్టీకి కాంట్రాక్ట్ ఇస్తారు. అమెజాన్ సంస్థ సరుకులు వున్న గోదాము నుంచి వినియోగదారుడి చిరునామా వరకు దూరాన్ని బట్టి రవాణా ఛార్జీని థర్డ్ పార్టీకి అమెజాన్ కంపెనీ చెల్లిస్తుంటుంది. ఒకవేళ వినియోగదారుడు సంబంధిత చిరునామాలో ఆ సమయంలో లేకున్నా రవాణా ఛార్జీని అమెజాన్ థర్డ్ పార్టీకి చెల్లించాల్సిందే.

ఇందులో వున్న చిన్నపాటి లొసుగును కనిపెట్టిన అమెజాన్ ఉద్యోగులతో పాటు మాజీ సిబ్బంది కొందరు మోసానికి తెరలేపారు. ప్రస్తుతం రిలే సెంటర్‌లో పనిచేస్తున్న వారితో పాటు అమెరికాలోని కొందరు సిబ్బందితో కలిసి నకిలీ ట్రిప్పులను నమోదు చేసి బిల్లులు దండుకున్నారు. నిబంధనల మేరకు వస్తువులను డెలివరీ చేయడానికి వెళ్లిన సమయంలో సంబంధిత చిరునామాలో వినియోగదారుడు లేకుంటే ఆ విషయాన్ని అమెజాన్ సిబ్బంది సంస్థ యాప్‌లో నమోదు చేయాలి. దీనిని మాదాపూర్‌లోని రిలే సెంటర్ సిబ్బంది నిర్ధారిస్తారు. డెలివరీ కోసం ఎంత దూరం ప్రచాణించారనేది లెక్కగట్టి, దీనికి అయిన ఖర్చును డెలివరీ చేసే థర్డ్ పార్టీ సంస్థలకు అమెజాన్ చెల్లిస్తుంది. అమెరికాలో వస్తువుల డెలివరీ కాకుండానే అయినట్లు రికార్డు చేసి ఆ చిరునామాలో విని యోగదారుడు లేదని చెబుతూ రవాణా ఖర్చులను వసూలు చేశారు. ఇలా అమెజాన్ సంస్థకు అక్షరాల 102 కోట్ల 88 లక్షల ఐదు వేల 418 రూపాయల నష్టం చేకూరింది. దీనిపై అమెజాన్ నిర్వాహకులు సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులకు ఫిర్యాదు చేయగా దీనిపై అమెజాన్‌కు చెందిన ఉద్యోగులు, మాజీ ఉద్యోగులు 22 మందిపై కేసు నమోదు చేసి విచారణ చేబట్టారు.

# సర్కార్ ఉత్తర్వులు జారీ

>> విడతల సస్పెన్షన్ కాలాన్ని విధులు నిర్వహించినట్టుగా పేర్కొంటూ, ఆ కాలాన్ని క్రమబద్ధీకరిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఆ కాలానికి ఏబీవీకి చెల్లించాల్సిన మొత్తం వేతనాన్ని, అలవెన్సులను చెల్లించాలంటూ ఆదేశాల్లో ప్రభుత్వం పేర్కొంది. సస్పెన్షన్ వేటు పడకపోతే ఎంత మొత్తం ఇవ్వాలో ఆ మేరకు చెల్లించాల్సిందిగా ఆదేశాలు జారీ చేసింది. విశ్రాంత సీనియర్ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావుని గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం కొన్నేళ్లపాటు సస్పెన్షన్‌లో ఉంచింది. ఈయన గత ఏడాది మే 31వ తేదీన పదవీ విరమణ చేశారు. అదే రోజు ఉదయమే సర్వీస్‌లోకి తీసుకోవాలని నిర్ణయం తీసుకోవడం గమనార్హం. దీంతో ఎబివి 2024 మే 31వ తేదీన విధుల్లో చేరడం, సాయంత్రానికి పదవీ విరమణ చేయడం జరిగింది. చివరిగా ప్రింటింగ్, స్టేషనరీ అండ్ స్టోర్స్ పర్చేజ్ కమిషనర్‌గా ఏబీ వెంకటేశ్వరరావుకి పోస్టింగ్ ఇచ్చింది. తన సస్పెన్షన్‌ను సవాల్ చేస్తూ, తనను సర్వీసులోకి తీసుకోవాలంటూ ఎబివి న్యాయపోరాటం చేశారు. దీంతో ఎబివిపై ప్రభుత్వం విధించిన సస్పెన్షన్‌ను కేంద్ర పరిపాలనా ట్రిబ్యునల్ (క్యాట్) మే 8వ తేదీన ఎత్తివేసింది. వెంటనే పోస్టింగ్ ఇవ్వాలని ఆదేశిందించి. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో క్యాట్ ఆదేశాలతో ఏబీవీపై సస్పెన్షన్ ఎత్తివేశారు. బాధ్యతలు స్వీకరించిన రోజే విరమణ చేయాల్సిన పరిస్థితి వచ్చిందని అప్పట్లో ఎబి వెంకటేశ్వరరావు వ్యాఖ్యానించారు.

# జూన్‌లోగా నామినేటెడ్ పదవులు

>> అభివృద్ధి పనులు చేపట్టాలన్న చంద్రబాబు. ఈ విషయాలను నిరంతరం ప్రజలకు వివరించాలని స్పష్టం చేశారు. ఎన్నికల హామీల్లో ఇచ్చిన పథకాలన్నీ అమలు చేస్తామని, విషయంలో వైఎస్సార్సీ తప్పుడు ప్రచారాన్ని ఎండగట్టాలని నేతలకు సూచించారు. టీడీపీ సభ్యత్వ నమోదులో బాగా చేసిన వారికి పదవుల్లో ప్రోత్సాహం ఇస్తామన్నారు. మంత్రులు.. జిల్లాల్లో ఎమ్మెల్యేలతో కూర్చుని పార్టీ అంశాలపై చర్చించాలని.. సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. నరేగా పెండింగ్ బిల్లులు చెల్లించేలా ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలు పని చేయాలన్నారు. ఇతర పార్టీల నుంచి నిన్న మొన్న వచ్చి చేరిన వారి కంటే... ఎప్పటి నుంచో పార్టీలో ఉండి పని చేసిన వారిని నేతలు ప్రోత్సహించాలని అన్నారు. మొదటి నుంచి పార్టీని నమ్ముకున్న వారికే పదవులు దక్కేలా చూడాల్సిన బాధ్యత ఎమ్మెల్యేలదే అని స్పష్టం చేశారు. ప్రజల్లో సంతృప్తి ఉండాలి. భవిష్యత్తు నమ్మకం, భరోసా కలగాలని ఇదే కూటమి ప్రభుత్వ విధానమన్నారు. ఇప్పుడు ప్రజలకు ఏం చేస్తాము... భవిష్యత్‌లో ఏం ఇస్తాం అనేది ప్రజలకు పార్టీ నేతలు వివరించాలన్నారు. పథకాలన్నీ ఇస్తాము..వైకాపా పార్టీ తప్పుడు ప్రచారాలను తిప్పి కొట్టాలని నేతలకు తెలియజేశారు. ఇప్పటికే వ్యవస్థలను గాడిలో పెట్టామన్నారు.రాబోయే రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు..పదవిపొందిన వాళ్ళ రెండేళ్ళ పనితీరుపై సమీక్ష చేస్తామని, దాని ఆధారంగా మళ్లీ నిర్ణయాలు, భవిష్యత్తే అవకాశాలు ఉంటాయన్నారు. మెంబర్ షిప్ బాగా చేసిన వారికి పదవుల్లో ప్రోత్సాహం ఇస్తామన్నారు. మంత్రులు జిల్లాల్లో ఎమ్మెల్యేలతో కూర్చుని పార్టీ అంశాలపై చర్చించాలని, సమస్యలు పరిష్కరించాలని చంద్రబాబు ఆదేశించారు. ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు చెల్లించేలా ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలు పని చేయాలన్నారు. ఇతర పార్టీల నుంచి నిన్న మొన్న వచ్చి చేరిన వారి కంటే, ఎప్పటి నుంచో పార్టీలో ఉండి పనిచేసిన వారిని నేతలు ప్రోత్సహించాలన్నారు.మొదటి నుంచి పార్టీని నమ్ముకున్న వారికే పదవులు దక్కేలా చూడాల్సిన బాధ్యత ఎమ్మెల్యేలదే అని స్పష్టం చేశారు. ప్రజల్లో సంతృప్తి ఉండాలి, భవిష్యత్తుపై నమ్మకం, భరోసా కలగాలని, ఇదే కూటమి ప్రభుత్వ విధానం అని తెలిపారు. ఇప్పుడు ప్రజలకు ఏం చేస్తాం...భవిష్యత్ లో ఏం ఇస్తాం అనేది ప్రజలకు పార్టీ నేతలు వివరించాలన్నారు. పథకాలన్నీ ఇస్తాం..జగన్ పార్టీ తప్పుడు ప్రచారాలను తిప్పి కొట్టాలని సూచించారు.

# ఎడమకాల్వ 6 నెలల్లో పూర్తి

>> జరిగిందన్నారు మంత్రి నిమ్మల రామానాయుడు. మొదటి ప్యాకేజి నుండి 8వ ప్యాకేజి వరకు, ఇరిగేషన్,రెవిన్యూ, నేషనల్ హైవే, విద్యుత్ శాఖ, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ,ఇలా అన్ని శాఖల నుండి ఎటువంటి అడ్డంకులూ లేకుండా సమగ్రంగా చర్చించుకుని, ప్రణాళికా ప్రకారం పనులు పూర్తి చేసి, గోదావరి జలాలను ముఖ్యమంత్రి లక్ష్యానికి అనుగుణంగా ఉత్తరాంధ్రకు తరలించే విధంగా పనులు పూర్తి చేయాలని ఏజెన్సీలకు,అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. భూసేకరణ, పునరావసం వంటి సమస్యలన్నింటినీ వెంటనే పరిష్కరించాలని సూచించడం జరిగిందని స్పష్టం చేశారు. పోలవరం లెఫ్ట్ కెనాల పనులకు సంబందించి గత అయిదు సంవత్సరాల పాలనలో ఒక్క తట్టమట్టి పని గానీ, అరబస్తా సిమెంట్ పని గానీ చేయాలేదు, పునరావాసానికి ఒక్క రూపాయి కూడా ఖర్చుపెట్టలేదు అని తెలిపారు. నాటి వైసిపి ప్రభుత్వం ఉత్తరాంధ్ర మీద ఎటువంటి చిత్తశుద్ది చూపలేదు అని దుయ్యబుట్టారు మంత్రి నిమ్మల. ఉత్తరాంధ్రప్రజల రుణం తీర్చుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టును పునర్నిర్మాణం చేసి,గోదావరి జలాలను పోలవరం లెఫ్ట్ కెనాల్ ద్వారా తరలించే లక్ష్యానికి అనుగుణంగా, ఈరోజు ఈ ప్రాజెక్టు పనులపై ప్రత్యేక సమీక్ష నిర్వహించడం జరిగిందని తెలిపారు మంత్రి నిమ్మల. పోలవరం ప్రాజెక్టు పనులు ఏరోజుకారోజు తెలుసుకునేలా ప్రత్యేక వెబ్సైట్ రూపొందించి, పనుల వివరాలను అందులో నమోదు చేస్తామని, ఎప్పటికప్పుడు పనులను సమీక్షించుకుంటూ, నిర్దేశించిన సమయానికి పనులు పూర్తి చేసేలా ప్రణాళికలు రూపొందించుకుంటామని అన్నారు. పోలవరం ప్రాజెక్టు గురించి, ఇరిగేషన్ శాఖ గురించి వైసిపి నేతలు మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి, సాగు నీటి వ్యవస్థకు, ఇప్పటి వరకూ పని చేసినటువంటి ఏ ముఖ్యమంత్రీ చేయనటువంటి ద్రోహం జగన్ మోహాన్ రెడ్డి చేశాడని,దానికి ఉదాహరణే పోలవరం డయా ఫ్రం వాల్ విధ్వంశం అని ఘాటుగా విమర్శించారు.నాడు చంద్రబాబు 18 నెలలు కష్టపడి 430 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి డయా ఫ్రం వాల్ నిర్మిస్తే, 17 నెలలు ఎటువంటి ఏజెన్సీ, పనులు చేయకుండా జగన్ చేసిన నిర్వాహాకం వల్ల, డయాఫ్రం వాల్ ధ్వంశం అయిందని,దీనిపై మాట్లాడే అర్హత మీకెక్కడదని వైసిపి నేతలను ప్రశ్నించారు. మీ నిర్వాహాకం వల్ల ఈరోజు కొత్తగా 990 కోట్లతో కొత్తగా డయా ఫ్రం వాల్ నిర్మించాల్సి వస్తోందంటే జగన్మోహాన్ రెడ్డి అసమర్ధతే కారణమని,అన్నారు.

# ప్రతి శనివారం 'నో బ్యాగ్'డే

>> సమావేశంలో చర్చించారు. ఈ చట్టంపై ఉపాధ్యాయులు, సంఘాల నుంచి అభిప్రాయాలను సేకరించాలని సూచించారు. అదేవిధంగా సాంకేతిక పరిజ్ఞానం సాయంతో ఉపాధ్యాయులకు ఉపయోగపడే విధంగా పిల్లల్లో అభ్యసన సామర్థ్యాలు మెరుగుపర్చేందుకు చర్యలు చేపట్టాలి. ప్రతి శనివారం నో బ్యాగ్ డేగా ప్రకటించి విద్యార్థులకు కో కరిక్యులమ్ యాక్టివిటీస్ రూపొందించాలని మంత్రి ఆదేశించారు. ఉపాధ్యాయులకు ఇప్పుడున్న అనేక యాప్‌ల స్థానంలో ఒకటే యాప్‌ను రూపొందించే కార్యక్రమాన్ని త్వరతగతిన పూర్తి చేయాలి. పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల వాస్తవ సంఖ్యను నిర్ధారించేందుకు అపార్ ఐడీని అనుసంధానించే కార్యక్రమాన్ని పూర్తిచేయాలి. ప్రజాభిప్రాయసేకరణ కోసం అతి త్వరలోనే ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ బ్లూ ప్రింట్ ను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఇంటర్మీడియట్ విద్యాశాఖలో చేపట్టబోయే సంస్కరణలపైనా సమావేశంలో విపులంగా చర్చించారు. ఈ భేటీలో పాఠశాల విద్య కార్యదర్శి కోన శశిధర్, డైరెక్టర్ వి.విజయ్ రామరాజు, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ శ్రీమతి కృతికా శుక్లా, సమగ్ర శిక్ష ఎస్పీడీ బి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఖేల్‌రత్న ప్రదానం చేయండి

>> నిరాకరించడం ఎంపిక విధానానికి విరుద్ధమన్నారని వాదనలు వినిపించారు. పిటిషనర్ సాధించిన అవార్డులు, పాయింట్లను కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ప్రపంచ ఛాంపియన్ షిప్‌లో 8 మెడల్స్ సాధించారని తెలిపారు. ఈ మెడల్స్ పొందిన వారిలో పిటిషనర్ దేశంలోనే రెండో క్రీడాకారిణి అని ధర్మాసనానికి తెలిపారు. ఏషియన్ గేమ్స్‌లో ఒకేసారి 3 బంగారు పతకాలు సాధించిన మొట్టమొదటి భారత క్రీడాకారిణికి అన్నారు. పిటిషనర్ కన్నా తక్కువ పాయింట్లు పొందిన వారిని ఖేల్ రత్న అవార్డు2023కి ఎంపిక చేశారని న్యాయవాదులు వాదనలు వినిపించారు. అవార్డుకు ఎంపిక చేసేందుకు క్రీడల్లో గెలుపొందిన పతకాలకు 80 శాతం వెయిటేజ్ పాయింట్లు ఇస్తారని అన్నారు. మిగిలిన 20 పాయింట్లు ఎంపిక కమిటీ విచక్షణ మేరకు ఇస్తుందని తెలిపారు.ఈ వాదనలను పరిగణనలోకి తీసుకున్న న్యాయమూర్తి సురేఖ అవేదనలో న్యాయం ఉందని భావించారు.

# అమెరికా పర్యటన!

>> తెలిపారు. ఇండియాతో తమకు మంచి రిలేషన్‌ఉందని ట్రంప్ పేర్కొన్నారు. మోడీతో ఫోన్‌లో అన్ని అంశాల గురించి చర్చించినట్లు తెలిపారు. తొలిసారి దేశాధ్యక్షుడిగా చేసిన సమయంలో ట్రంప్ తన చివరి పర్యటన ఇండియాకే వచ్చారు.




మంగళవారం భువనేశ్వర్‌లో 'ఉత్కర్ష్ ఒడిశా' మహాసదస్సు ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న ప్రధాని మోడీ

# రాష్ట్రాన్ని గంజాయి రహితం చేద్దాం

>> తర్వాత వాటిని చేధించడం కంటే అస్సలు నేరాలు జరగకుండా నియంత్రించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. రాష్ట్రంలో గంజాయి నియంత్రణకు చర్యలు చేపట్టి అక్రమ రవాణాను అరికట్టామని అన్నారు. నిందితులను అరెస్టు చేసి, గంజాయి పై ఉకు z పాదం మోపామని అన్నారు. మాదక ద్రవ్యాల నియంత్రణకు జిల్లా ఎస్‌పి వకుల జిందల్ చేపట్టిన 'సంకల్పం' కార్యక్రమం స్ఫూర్తిదాయకమని కితాబిచ్చారు. సైబర్ మోసాలు, రహదారి భద్రత, మాదకద్రవ్యాల పట్ల అవగాహన కల్పించేందుకు యువతను, ప్రజలను చైతన్యపరిచేందుకు ప్రత్యేకంగా సంకల్ప రథంతో జిల్లా వ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఇదే స్ఫూర్తితో పనిచేసి జిల్లా పోలీస్ శాఖకు రాష్ట్రానికి మంచి పేరును తీసుకురావాలని ద్వారకాతిరుమలరావు సూచించారు. నేరాల నియంత్రణలో సాంకేతికతను వినియోగించి నేరాల కట్టడికి చర్యలు చేపడుతున్నామని అవి నేడు సత్ఫలితాలిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన సేవలను పారదర్శకంగా అందించాలని అన్నారు. విజిబుల్‌పోలీసింగ్ కు ప్రాధాన్యత నివ్వాలని, నేరాలను నియ ంత్రిస్తూ గంజాయి రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రతి పోలీస్ అధికారి పనిచేయాలని అన్నారు. జిల్లా ఎస్‌పి వకుల్ జిందల్ ఈ కార్యక్రమంలో నేరాల నియంత్రణకు చేపడుతున్న చర్యలు గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. ఈ కార్యక్రమంలో విశాఖ రేంజ్‌డిఐజి గోపీనాద జెట్టి, జిల్లా ఎస్‌పి వకుల్ జిందల్,ఎపిఎస్‌పి కమాండెంట్ మాలికా గార్గ్, పార్వతీపురం మన్యం జిల్లా ఎస్‌పి ఎస్‌వి మాధవరెడ్డి,ఎఆర్ అదనపు ఎస్‌ఫి జి.నాగేశ్వరరావు, డిఎస్‌పిలు పి.శ్రీనివాసరావు, డి.భవ్యారెడ్డి, ఎస్.రాఘవులు, రాంబాబు, పలువురు సిఐలు ,ఎస్‌ఐలు

# బదలీ పిటిషన్ కొట్టివేత

>> జరిమానా విధిస్తామని సుప్రీం ధర్మాసనం హెచ్చరించింది. ఈ పిటిషన్‌పై వాదించడానికి ఎలా వచ్చారని లాయర్ మహేంద్రసింగ్‌ను జస్టిస్ త్రివేది ప్రశ్నించారు. ఇలాంటి పిటిషన్లను కూడా మీరు వాదిస్తారా అని ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇలాంటి కేసుల్లో కూడా మీలాంటి సీనియర్లు హాజరవుతారని అసలు ఊహించలేదని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. ఒక్క మాట కూడా మాట్లాడొద్దంటూ పిటిషన్‌ను సుప్రీంకోర్టు డిస్మిస్ చేసింది. సిఐడి నమోదు చేసిన ఏడు కేసులు సిబిఐకి బదలీ చేయాలని ఎపి హైకోర్టు న్యాయవాది బి. బాలయ్య పిటిషన్ దాఖలు చేశారు. బాలయ్య తరపున సీనియర్ లాయర్ మహేందర్ సింగ్ వాదనలు వినిపించేందుకు ముందుకు రాగా.. ఆయనపై కూడా జస్టిస్ త్రివేది తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. ఈ పిటిషన్‌కు సంబంధించి ఒక్క మాట మాట్లాడినా భారీ జరిమాన విధిస్తామని తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ పిటిషన్‌ను వాదించేందుకు మీలాంటి సీనియర్ న్యాయవాది ఎలా వచ్చారని కూడా ప్రశ్నించారు. వెంటనే ఆ పిటిషన్‌ను సుప్రీం ధర్మాసనం కొట్టివేసింది.

# పట్టాలు తప్పిన రైలింజన్

**గుంతకల్లు రైల్వే,జనవరి 28,ప్రభాతవార్త:** దక్షిణ మద్య రైల్వే గుంతకల్లు డివిజనల్ ప్రధాన కేంద్రంలో ఓ రైలింజన్ పట్టాలు తప్పింది. గుంతకల్లు రైల్వే జంక్షన్‌లో మంగళవారం సాయంత్రం విద్యుత్ ట్రిప్ షెడ్డు నుంచి స్టేషన్‌లోకి వెళ్తున్న సమయంలో పాయింట్ వద్ద ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో లాలాగూడ విద్యుత్ లోకో షెడ్డుకు చెందిన రైలింజన్ నెంబర్ 37638కి చెందిన 3 రెండు చక్రాలు పట్టాలు తప్పాయి. ప్రమాదం విషయం తెలుసుకున్న అధికారులు వెంటనే ఎఆర్‌టిని సంఘటన స్థలానికి తరలించి రైలు మార్గ పునరుద్దరణ చర్యలు చేపట్టారు.



మంగళవారం టిడిపి పార్లమెంటరీ పార్టీ సమావేశంలో సిఎం చంద్రబాబు

# ఎంపీలతో సిఎం చంద్రబాబు సమావేశం

## పార్లమెంటులో అనుసరించాల్సిన వ్యూహాంపై చర్చ

**విజయవాడ,జనవరి28,ప్రభాతవార్తప్రతినిధి:** చంద్రబాబు అధ్యక్షతన టిడిపి పార్లమెంటరీ పార్టీ సమావేశం జరిగింది. జనవరి 31 నుంచి పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు జరగనున్న నేపథ్యంలో, పార్టీ ఎంపీలకు చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. పార్లమెంటు ఉభయ సభల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, నిధుల సాధనకు సమన్వయం, తదితర అంశాలపై ఎంపీలతో చర్చించారు. ఎన్డీయే కూటమి ప్రవేశపెట్టే బిల్లుల అంశంపైనా చర్చించినట్టు తెలుస్తోంది. ఈ సమావేశానికి టిడిపి ఎంపీలతో పాటు పార్టీ నేతలు కూడా హాజరయ్యారు. కాగా, టిడిపి ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు మీడియాతో మాట్లాడుతూ... వైఎస్సార్సీ ఐదేళ్లలో సాధించలేనివి తాము 7నెలల్లోనే సాధించామని చెప్పారు. అమరావతి, పోలవరంకు నిధులు తెచ్చుకున్నామని, విశాఖ స్టీల్ ప్లాంట్‌కు ప్యాకేజి తీసుకువచ్చామని వెల్లడించారు. విజయసాయిరెడ్డి ఉత్తరాంధ్రను లూటీ చేశారని, ఉత్తరాంధ్ర ప్రజల మనోభావాలను దెబ్బతీశారని ధ్వజమెత్తారు.

# ముందస్తు బెయిలుపై తీర్పు రిజర్వు

>> పూర్తి అవడంతో తీర్పును హైకోర్టు రిజర్వ్ చేసింది. కృష్ణా జిల్లా మచిలీపట్నంలో రేషన్ బియ్యం మాయంకు సంబంధించి మాజీ మంత్రి వైసీపీ నేత పేర్నినాని చుట్టూ వ్యవహారం నడుస్తోంది. అతనికి సంబంధించిన రెండు గోడౌన్లలో బియ్యం మాయం అవడం, బియ్యాన్ని ఉద్దేశపూర్వకంగా అమ్ముకున్నట్లు పెద్దఎత్తున ఆరోపణలు రావడంతో విజిలెన్స్, సివిల్స్ సప్లై, పోలీస్ శాఖలు వివిధ కోణాల్లో విచారణ జరపాయి. అయితే ఉద్దేశపూర్వకంగానే బియ్యాన్ని పక్కదారి పట్టించినట్లు నిర్ధారించారు. గోడౌన్‌లు పేర్నినాని సతీమణి జయసుధ పేరు మీద ఉన్న నేపథ్యంలో ఆమెను ఏ1గా చేర్చారు. బియ్యం మాయం వెనక అప్పటి అధికారులు, లారీ డ్రైవర్, రైస్ మిల్లు ఓనర్లపై కేసులు నమోదు చేశారు. అయితే వారిచ్చిన సమాచారం మేరకు ఏ6గా పేర్నినాని చేర్చారు పోలీసులు. విషయం తెలుసుకున్న వెంటనే హైకోర్టులో పేర్నినాని ముందస్తు బెయిల్ కోసం పిటిషన్ దాఖలు చేశారు. ఏ1గా ఉన్న నాని సతీమణి జయసుధతో పాటు మిగిలిన వారికి మచిలీపట్నం జిల్లా కోసం ఇప్పటికే బెయిల్ మంజూరు చేసింది. జయసుధకు మాత్రం ముందస్తు బెయిల్ తీసుకోవడంతో పాటు విచారణకు సహకరించాలని జిల్లా కోర్టు ఆదేశించింది. ఈ కేసు విచారణ జరుగుతున్న సమయంలో అరెస్ట్ భయంతో హైకోర్టును ఆశ్రయించారు. దీనికి సంబంధించి ఇప్పటికే నాలుగు విడతలుగా వాయిదా పడింది. ఇరువర్గాల న్యాయవాదుల వాదనలు విన్న హైకోర్టు ఈరోజు తీర్పును రిజర్వ్ చేసింది.

## వారం - వర్జ్యం

తేది : 29-01-2025, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
పుష్యమాసం, ఉత్తరాయణం,
హేమంత ఋతువు, కృష్ణపక్షం,
అమావాస్య సా.6.06
ఉత్తరాషాఢ ఉ.8.20
వర్జ్యం మ.12.09-1.40
దు.ఉ.8.54-9.58
2) మ.12.05-12.50
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం:** మనస్సుకు తోచించి చేసుకుంటూ పోవటమే తప్ప క్రమశిక్షణ కరువవుతుంది.

**వృషభం :** ఏది ఏమైనప్పటికీ ఈ రోజు చెప్పుకోదగిన ఒడిదుడుకులేవీ ఏర్పడవు. స్వల్ప ధనలాభం.

**మిథునం:** కొద్దిపాటి ముఖపరిచయం కలిగిన వ్యక్తులతో జరిపే చర్చాగోష్ఠులు ఉపయుక్తంగా పరిణమిస్తాయి.

**కర్కాటకం :** ఆర్థిక లావాదేవీలు అంతంత మాత్రంగా ఉంటాయి. ఋణాలు చేయవలసి రావచ్చు.

**సింహం:** కొత్త వ్యాపారాల ప్రయత్నాలు ముమ్మరం చేస్తారు. పలుకుబడి నామ మాత్రం పెరుగుతుంది.

**కన్య :** స్థిరమైన నిర్ణయాలు సరిగ్గా తీసుకోలేరు. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు.

**తుల :** కుటుంబ కలహాలు మీ ప్రశాంతతకు భంగం కలిగించే సూచనలు ఉన్నాయి.

**వృశ్చికం:**సహోదరీ వర్గానికి సహాయ పడవలసి వస్తుంది. ఆరోగ్యం, వాహనాల విషయంలో మెలుకువ అవసరం.

**ధనుస్సు:** ప్రయత్నం మీద గానీ పనులు సానుకూల పడవు. ఆర్థికపరిస్థితి అనుకూలం.

**మకరం:** మిత్రులు, బంధువులతో కలిసి ఆనందంగా గడుపుతారు. దూరప్రాంతాల నుండి శుభవార్తలు.

**కుంభం:** జీవిత భాగస్వామి సలహాలు తీసుకుంటారు. నూతన ఒప్పందాలు కలిసి వస్తాయి.

**మీనం :** సోదరుల నుండి విలువైన సమాచారం అందుకొంటారు. క్రయవిక్రయాలలో లాభాలు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# విశాఖలో భారీగా 'డేటా సిటీ'

>> ఉండగా ప్రపంచం లోని అత్యుత్తమ ఐటీ కంపెనీలను రాష్ట్రాన్ని తీసుకువచ్చేందుకు చంద్రబాబు నాయుడు ప్రభుత్వం సర్వశక్తులు ఒడ్డుతోంది. తద్వారా ఐదు లక్షల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించనున్నాయని ప్రభుత్వం చెబుతోంది. రాష్ట్రంలో ఐటీ పరిశ్రమలను ఏర్పాటు చేసినందుకు వచ్చే మొదటి 500 సంస్థలకు ప్రభుత్వం వరకు భూములు ఇవ్వాలన్న ఆలోచన కూడా చేస్తోంది. వీటన్నిటిని పరిశీలిస్తే హైదరాబాద్ హైటెక్ సిటీకి తలదన్నేలా విశాఖలో ఐటీ రంగం అభివృద్ధి చెందుతుంది అనడంలో ఏమాత్రం సందేహం లేదు.మౌలిక వసతుల కల్పనలో నిమగ్నమైన ప్రభుత్వం. ఇది ఇలా ఉండగా సిఎం చంద్రబాబు, ఐటీ శాఖ మంత్రి లోకేశ్ దావోస్ పర్యటనలో భాగంగా డేటా సెంటర్, ఏఐ అభివృద్ధి కేంద్రం, గ్లోబల్ బిజినెస్ సెంటర్, చిప్ తయారీ కేంద్రం, గ్లోబల్ కేపబులిటీ సెంటర్(జిసిసి) వంటివి ఏర్పాటు చేయాలని సంబంధిత సంస్థలతో చర్చలు జరిపారు. అయితే తగిన మౌలిక వసతులను సంసిద్ధం చేయాల్సిన అవసరం ఏర్పడింది. ఇందుకోసం వి.ఎం.ఆర్.డి.ఏ ఐకానిక్ భవన సముదాయాన్ని సిద్ధం చేస్తున్నారు. దీన్ని ఫిబ్రవరి మొదటి వారంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించే అవకాశం ఉంది. నౌక ఆకారంలో ఐకానిక్ భవనంవిశాఖపట్నం నగరం నడిబొడ్డున 11 అంతస్తుల్లో బహుళ అంతస్తుల కార్ల పార్కింగ్ సదుపాయంతో నిర్మిస్తున్నారు. ఈ భవనంలోని ఐదు అంతస్తుల్లో 1.90 లక్షల చదరపు అడుగుల స్థలాన్ని పార్కింగ్‌కు, అలాగే ఆరు అంతస్తుల్లోని 1.65 లక్షల చదరపు అడుగులను కార్యాలయ అవసరాలకు ఉపయోగించనున్నారు. అన్ని సౌకర్యాలతో అత్యాధునికంగా ఈ భవనాన్ని నిర్మించారు. పార్కింగ్ వసతులతోపాటు ఈ భవనానంలో గాలి, వెలుతురు వచ్చేలా సుందరంగా అద్దాలతో నిర్మించారు. విశాఖకు ప్రత్యేక గుర్తింపు.. ఐకానిక్ భవనం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఐటీ శాఖ మంత్రి లోకేష్ దావోస్ పర్యటన తర్వాత రాష్ట్రంలో ఐటి అభివృద్ధికి అడుగులు ముందుకు పడ్డాయి. ఇందులో భాగంగా నగరం నడిబొడ్డున నిర్మితమవుతున్న ఐకానిక్‌భవనం విశాఖ రూపు రేఖలను మారుస్తుందని అనడంలో ఏమాత్రం సందేహం లేదు. ఈ భవనంలో డేటా ఇంక్యుబేషన్ సెంటర్లు, గ్లోబల్ కేపబులిటీ సెంటర్లకు వీలుగా సువిశాల ప్రాంగణాలు సిద్ధంగా ఉండటంతో ఈ భవనం మొత్తాన్నీ జిసిసిలకు, బహుళ జాతి సంస్థలకు కేటాయించాలనే ఆలోచన ఉంది. ఈ భవనంలో వెంటనే కార్యకలాపాలు ప్రారంభించి, రాష్ట్ర యువతకు ఉపాధి కల్పించే పేరున్న సంస్థ కోసం ప్రభుత్వం ఎదురుచూస్తోంది. విశాఖనగరమధ్యలో అన్ని సౌకర్యాలతో అత్యాధునిక భవనం ఉండటంతో ప్రముఖ సంస్థలువస్తే ఒక బ్రాండింగ్ ఏర్పడుతుందని భావిస్తున్నారు. దావోస్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన ముగియడంతో ఈ భవన నిర్మాణాన్ని త్వరితగతిని పూర్తి చేసి, ఆయా కంపెనీలకు అందుబాటులోకి తేవాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు భావిస్తున్నట్లు తెలిసింది.

29-01Pg3exHMNWJQE.qxd:29-01Pg3exHMNWJQE.qxd 1/1/02 7:16 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ


తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
29-1-2025 బుధవారం సంపుటి: 30 సంచిక: 361 పేజీలు: 14 వెల: 6.50

చరిత్ర సృష్టించే 100వ ఇస్రో ప్రయోగం
అమెరికా సైన్యం నుంచి ట్రాన్స్‌జెండర్లు ఔట్ 4లో

# జూన్‌లోగా నామినేటెడ్ పదవులు

- 214 మార్కెట్ కమిటీలు, 1100 ట్రస్ట్ బోర్డులకు నియామకాలు
- రెండేళ్ల పనితీరుపై సమీక్ష చేస్తాం
- సియుబిఎస్‌లో సభ్యులనే సిఫారసు చేయాలి: సిఎం చంద్రబాబు



**విజయవాడ, జనవరి28,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్న అన్ని నామినేటెడ్ పదవులు జూన్‌లోపు పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టంచేశారు. ఇతర పార్టీల నుంచి నిన్న మొన్న వచ్చి చేరిన వారి కంటే ఎప్పటి నుంచో పార్టీలో ఉండి పనిచేసిన వారిని నేతలు ప్రోత్సహించాలన్నారు. మొదటి నుంచి పార్టీని నమ్ముకున్న వారికే పదవులు దక్కేలా చూడాల్సిన బాధ్యత ఎమ్మెల్యేలదేనని తేల్చిచెప్పారు. పదవి పొందిన వాళ్ల రెండేళ్ల పనితీరుపై సమీక్ష చేస్తామన్న చంద్రబాబు, దాని ఆధారంగా మళ్లీ నిర్ణయాలు, భవిష్యత్ అవకాశాలు ఉంటాయని వివరించారు. టిడిపి ముఖ్య నాయకులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు, పార్టీ ఇంఛార్జ్‌లతో సిఎం చంద్రబాబు నాయుడు మంగళవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రభుత్వ కార్యక్రమాలు, పార్టీ వ్యవహారాలు, నేతల పనితీరు వంటి అంశాలపై ముఖ్యమంత్రి చర్చించారు. సియుబిఎస్‌లో సభ్యులుగా ఉంటేనే నామినేటెడ్ పదవులకు సిఫారసులు చేయాలని నేతలకు సూచించారు.

ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపిలు పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని... కార్యకర్తలకు, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని సూచించారు. చరిత్రలో తిరుగులేని విజయాన్ని అందించిన ప్రజలు, కార్యకర్తల ఆశలు తీర్చేందుకు, ఆకాంక్షల మేరకు ప్రతి ఒక్కరూ పనిచేయాలన్నారు. 2029లో మళ్లీ గెలిచేలా ప్రతి ఒక్కరి పనితీరు ఉండాలన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీలు, దేవాలయ కమిటీల నియామకంపై ఎమ్మెల్యేలు సరైన ప్రతిపాదనలు పంపాలని సూచించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీలు, దేవాలయ కమిటీల నియామకంపై ఎమ్మెల్యేలు సరైన ప్రతిపాదనలు పంపాలన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీలు, దేవాలయ కమిటీల్లో పదవి ఆశిస్తున్న వాళ్లు క్యాబ్స్ (క్లస్టర్, యూనిట్, బూత్, సెక్షన్) విభాగాల్లో సభ్యులుగా ఉండాలన్నారు. పదవులు పొందే ప్రతి ఒక్కళ్లు పార్టీ స్ట్రక్చర్ అయిన క్లస్టర్, యూనిట్, బూత్, సెక్షన్‌లో ఉండాలని... అలాంటి వారినే పదవుల కోసం నాయకులు సిఫారసు చేయాలని వెల్లడించారు.

ఏ స్థాయి వారు అయినా క్యాబ్స్‌లో మెంబర్‌గా ఉండాలన్నారు. 214 మార్కెట్ కమిటీలు ఉన్నాయని 1100 ట్రస్ట్ బోర్డులు ఉన్నాయని.. రానున్న రోజుల్లో ఈ నియామకాలు పూర్తి చేస్తామని చెప్పారు. జూన్‌లోపు ప్రభుత్వంలో ఉన్న అన్ని నామినేటెడ్ పదవులు పూర్తి చేస్తామని తెలిపారు. పదవి పొందిన వాళ్ల రెండేళ్ల పనితీరుపై సమీక్ష చేస్తామని. కష్టపడిన కార్యకర్తలు, నాయకులకు న్యాయం చేసేలా నామినేటెడ్ పదవులు ఇస్తామని వెల్లడించారు. తెలుగుదేశం ముఖ్య నాయకులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు, పార్టీ ఇంఛార్జ్‌లతో సీఎం చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రభుత్వ కార్యక్రమాలు, పార్టీ వ్యవహారాలు, నేతల పనితీరు వంటి అంశాలపై ఇందులో చర్చించారు. క్లస్టర్, యూనిట్, బూత్, సెక్షన్‌లో సభ్యులుగా ఉంటేనే నామినేటెడ్ పదవులకు సిఫారసులు చేయాలని నేతలకు సూచించారు. ప్రభుత్వ పని తీరును నిరంతరం పర్యవేక్షించుకుంటూ, మెరుగు పరుచుకుంటూ పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. 2029లో మళ్లీ గెలిచేలా ప్రతి ఒక్కరి పనితీరు ఉండాలని తేల్చి చెప్పారు. 7 నెల కాలంలో ఎన్నో పథకాలు, కార్యక్రమాలు, >>2



## ప్రధాని మోడీ వచ్చేనెల అమెరికా పర్యటన!

**వాషింగ్టన్, జనవరి 28:** ప్రధాని మోడీ అమెరికా పర్యటనకు వెళ్లే అవకాశాలు ఉన్నాయి. ఫిబ్రవరిలో మోడీ వైట్‌హౌస్‌ను విజిట్ చేయనున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలిపారు. దేశాధ్యక్షుడిగా రెండోసారి ఎన్నికైన ట్రంప్‌తో ప్రధాని మోడీ ఫోన్‌లో మాట్లాడారు. ఆ ఫోన్ సంభాషణ గురించి ట్రంప్ వెల్లడించారు. ఫ్లోరిడాలోని జాయింట్ బేస్ ఆండ్రూస్ నుంచి ఎయిర్ ఫోర్స్ వన్ విమానంలో వెళుతున్న సమయంలో ట్రంప్ రిపోర్టర్లతో మాట్లాడారు.

భారత్ ప్రధాని మోడీతో ఫోన్‌లో మాట్లాడానని, ఆయన వైట్‌హౌస్‌కు రానున్నారని, బహుశా ఫిబ్రవరిలో ఆయన శ్వేత సౌధాన్ని విజిట్ చేసే ఛాన్సు ఉన్నట్లు >>2

## సిఎం చంద్రబాబు సిఐడి కేసుల బదలీపై పిటిషన్ కొట్టివేత

**విజయవాడ,జనవరి28,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబుపై ఉన్న సిఐడి కేసులను సిబిఐకి బదిలీ చేయాలంటూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఏడు కేసులు సిబిఐకి బదిలీ చేయాలంటూ హైకోర్టు న్యాయవాది బి.బాలయ్య ఈ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై ఇవాళ న్యాయస్థానం విచారణ చేపట్టింది. ఈ క్రమంలో ఇది పూర్తిస్థాయిలో తప్పుడు పిటిషన్ అని జస్టిస్ బేలా త్రివేది నేతృత్వంలోని ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది. పిటిషన్‌కు సంబంధించి ఒక్క మాట మాట్లాడినా భారీగా జరిమానా విధిస్తామని జస్టిస్ బేలా త్రివేది హెచ్చరించారు. బాలయ్య తరఫున వాదనలు వినిపించడానికి సీనియర్ న్యాయవాది మణీందర్ సింగ్ సిద్ధమయ్యారు. ఈక్రమంలో ఇది పనికిమాలినపిటిషన్ అంటూ న్యాయ స్థానం వ్యాఖ్యానించింది.

దీనిపై ఒక్క మాట మాట్లాడినా భారీ >>2



## అదనపు సొలిసిటర్ జనరల్‌గా ధనంజయ

**విజయవాడ జనవరి 28 ప్రభాతవార్త ప్రతినిధి:** కేంద్ర ప్రభుత్వం తరపున హైకోర్టులో వాదనలు వినిపించేందుకు అదనపు సొలిసిటర్ జనరల్‌గా సీనియర్ న్యాయవాది చల్లా ధనంజయ నియమితులయ్యారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఈ నియామకానికి ఆమోదం తెలపడంతో కేంద్ర న్యాయశాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. ధనంజయ మూడేళ్ల పాటు ఈ పదవిలో కొనసాగుతారని పేర్కొంది. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో ధనంజయ జన్మించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం న్యాయ కళాశాలలో ఎల్ఎల్‌బి పూర్తి చేసి, 1983లో న్యాయవాదిగా పేరు నమోదు చేసుకున్నారు. 1983-87 వరకు రాజమహేంద్రవరంలో న్యాయవాదిగా ప్రాక్టీసు చేశారు. ఆ తర్వాత ప్రాక్టీసును హైకోర్టుకు మార్చారు. 2022 లో హైకోర్టు ఆయనకు సీనియర్ న్యాయవాది హోదాను ఇచ్చింది.



మంగళవారం పాఠశాల, ఇంటర్మీడియట్ విద్యపై అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న మంత్రి లోకేష్

## ప్రతి శనివారం 'నో బ్యాగ్'డే

### ఉపాధ్యాయులకు ఇక ఒకటే యాప్: మంత్రి లోకేష్ ఆదేశం

**విజయవాడ,జనవరి28,ప్రభాతవార్తప్రతినిధి:** పాఠశాల విద్యలో గత వైసీపీ ప్రభుత్వం అనాలోచితంగా తీసుకువచ్చిన జీవో 117 ఉపసంహరణపై క్షేత్రస్థాయిలో ఉపాధ్యాయులు, వివిధ సంఘాల నుంచి అభిప్రాయ సేకరణ చేసిన తర్వాత అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారాన్ని సూచించాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. పాఠశాల, ఇంటర్మీడియట్ విద్యపై అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. జీవో 117 ఉపసంహరణపై ఆయా జిల్లాల కలెక్టర్ల ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో పాఠశాల విద్య డైరెక్టర్ నిర్వహించిన సన్నాహక సమావేశాలలో వచ్చిన అభిప్రాయాలను, సూచనలను ఈ సందర్భంగా అధికారులు మంత్రికి వివరించారు. ఆయా సూచనలను పరిగణనలోకి తీసుకుని ఏ విద్యార్థి డ్రాప్ అవుట్ అవకుండా చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. అతిత్వరలోనే చేపట్టబోయే ఉపాధ్యాయ బదిలీ చట్టం పైనా >>2

## పోలవరం ఎడమకాల్వ 6 నెలల్లో పూర్తి

### జైకా, నాబార్డు ట్రిబుల్‌ఆర్ వంటి పథకాల నుండి నిధుల మంజూరుపై సమీక్ష జరిపిన మంత్రి నిమ్మల



**విజయవాడ,జనవరి28,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం ఎడమ కాల్వ పనులు ఈఏడాది జూలై నాటికి పూర్తిచేయాలని అధికారులు, ఏజెన్సీలకు మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు ఆదేశాలు ఇచ్చారు.ఇదొక రికార్డును సృష్టించేదిగా ఉండాలన్నారు. అధికారులు దృష్టి పెడితే నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా పోలవరం ప్రాజెక్టును సమగ్రంగా పూర్తి చేయడానికి వీలు చేకూరుతుందన్నారు. విజయవాడ ఇరిగేషన్ క్యాంపు కార్యాలయంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ సాయిప్రసాద్, ఇఎన్సీ వెంకటేశ్వరరావు,ఇతర ఇరిగేషన్ అధికారులతో మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు సమీక్షను మంగళవారం నిర్వహించారు. ఇరిగేషన్ శాఖాపరమైన అడ్డంకులను అధిగమించి, డిఇఇ, ఇఇ ప్రమోషన్స్ ఇవ్వడంపై చర్చ. జైకా, నాబార్డ్, ఆర్‌ఆర్‌ఆర్ వంటి పథకాల నుండి నిధులు మంజూరుపై నివేదికలు సిద్ధం చేసుకోవడంపై సమీక్ష నిర్వహించారు.ఎఇఇల డైరెక్ట్ రిక్రూట్మెంట్, లష్కర్ల స్థితిగతులు ఇతర ఇరిగేషన్ అంశాలపై సమాలోచన చేసారు.ఈ సమావేశంలో వరుసగా రెండవ రోజున నిమ్మల పోలవరం లెఫ్ట్ కెనాల్ పనులపై అధికారులుతో పలు అంశాలపై సమగ్రంగా చర్చించారు..గత 5సంవత్సరాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విధ్వంశకర పాలనకు ఇరిగేషన్ శాఖే ఒక నిదర్శనమని, పడకేసిన ప్రాజెక్టున్నింటినీ పునర్నిర్మాణం చేసే దశలో ఒక్కో ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టిపెట్టి, రాష్ట్రాన్ని కరువు రహితంగా మార్చే తలంపుతో పని చేస్తున్నారని తెలిపారు. నాడు తెలుగు దేశం ప్రభుత్వం అధికారంలో ఉండి ఉంటే, పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి, గోదావరి జలాలు అటు ఉత్తరాంధ్రకు, ఇటు రాయలసీమకు తరలించేవారమన్నారు.

దురదృష్టవశాత్తూ 2019లో అధికారం మారడంతో, 17 నెలలు పోలవరం ప్రాజెక్ట్‌లో ఏజెన్సీలను లేకుండా చేసి, అక్కడ పని చేసే అధికారులందరినీ బదిలీలు చేసారన్నారు. పోలవరం ప్రాజెక్టు ఆలనా పాలనా పట్టించుకోకపోవడంతో, 2020లో వచ్చిన వరదలకు డయాఫ్రమ్ వాల్ ధ్వంశమైంది అని అన్నారు. 2024 ఎన్నికల్లో ఎన్డీయే కూటమి గెలిచిన తరువాత, చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేసిన మొదటి వారంలోనే పోలవరం ప్రాజెక్టును సందర్శించారంటే, పోలవరం ప్రాజెక్టుకు ఈ ప్రభుత్వం ఇచ్చే ప్రాధాన్యత అర్థమౌతోందన్నారు. రెండో క్షేత్ర పర్యటన కూడా పోలవరం లెఫ్ట్ కెనాల్‌ను సందర్శించారంటే, గోదావరి జలాలను ఉత్తారాంధ్ర ప్రాంతానికి తీసుకెళ్లడానికి ఎంత ప్రాధాన్యత ఇస్తున్నారో తెలుస్తుందన్నారు. పోలవరం ప్రాజెక్టపైన గానీ, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టలపైనా ముఖ్యమంత్రి చంద్రబాబు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు.

క్లిష్టతరమైన ఆర్థిక పరిస్థితులున్నాకూడా పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యేలోపుగానే, పుష్కర, పురుషోత్తమపట్నం ఎత్తిపోతల పథకాల ద్వారా కొంత నీరైనాసరే ఉత్తరాంధ్రకు తరలించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యంతో ఉన్నారని వివరించారు. ఆయన లక్ష్యానికి అనుగుణంగా పోలవరం లెఫ్ట్ కెనాల్ పనులు 2025 జూలై నాటికి పూర్తి చేసి, ఉత్తరాంధ్రకు గోదావరి జలాలు తీసుకెళ్లాలనే తలంపుతో 1050 కోట్ల రూపాయలు నిధులు కేటాయించి, మొదటి దశలో టెండర్లు పిలిచి, ఏజెన్సీలకు పనులు అప్పగించడం జరిగిందని పేర్కొన్నారు. ఈరోజు సంబందిత అధికారులు, ఏజెన్సీలతో సమీక్ష నిర్వహించడం >>2

## రాష్ట్రానికి వచ్చే రెవెన్యూ సంక్షేమ చర్యలకే 2లో


సూపర్‌సిక్స్ పథకాలకు ప్రభుత్వం కట్టుబడి ఉంది: సిఎం చంద్రబాబు

## విశాఖలో భారీగా 'డేటా సిటీ'

- 90 రోజుల్లో నప్రారంభం కానున్న టిసిఎస్
- కొత్త క్యాంపస్‌కోసం ఇన్ఫోసిస్ పరిశీలన
- వచ్చే నెల ఐకానిక్ భవనం ప్రారంభించనున్న సిఎం చంద్రబాబు

**విశాఖపట్నం, జనవరి 28, ప్రభాతవార్త:** ఆర్థిక రాజధానిగా వెలుగొందుతున్న విశాఖలో హైదరాబాద్ తరహాలో డేటా సిటీని ఏర్పాటు చేయాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కల నెరవేరబోతోంది. 2014లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు విశాఖకు కొన్ని ఐటీ కంపెనీలు వచ్చాయి. విశాఖ ఐటీ సెజ్ నుంచి అంతంత మాత్రంగానే ఐటీ ఎగుమతులు జరిగాయి. ఆ తర్వాత వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, ఒకటి రెండు ప్రముఖ ఐటీ కంపెనీలు విశాఖ వైపు మొగ్గు చూపాయి. ఆ సమయంలో ఏపీలో ఐటీ రంగంలో వచ్చిన కొత్త ఉద్యోగాలు అంతంత మాత్రమే. చంద్రబాబు నాయుడు మళ్లీ అధికారంలోకి వచ్చాక, ఆంధ్రప్రదేశ్‌కు మరి ముఖ్యంగా విశాఖకు ఐటీ కంపెనీలు పెద్ద ఎత్తున తరలివస్తున్నాయి. హైదరాబాదులోని హైటెక్ సిటీ మాదిరి విశాఖలో డేటా సిటీ ఏర్పాటు చేసేందుకు మధురవాడలోని 500 ఎకరాలను కూడా సిద్ధం చేశారు. ఇందులో హౌసింగ్ డేటా సెంటర్స్, కృత్రిమ మేధా హబ్‌లు ఏర్పాటు కానున్నాయి. ఇదిలా ఉండగా డేటా సిటీ ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చిన గూగుల్ సంస్థకు 80 ఎకరాలు స్థలాన్ని మంజూరు చేయటానికి ప్రభుత్వం సంసిద్ధత వ్యక్తం చేసింది.

టిసిఎస్ సంస్థ విశాఖలో తన కార్యకలాపాలను 90 రోజుల్లో ప్రారంభించనుంది. ఈ సంస్థ రానున్న రెండేళ్లలో శాశ్వత భవనాన్ని నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందిస్తుంది. దీనికోసం 30 ఎకరాలను ప్రభుత్వం కేటాయించింది. విశాఖ ఐటీ సెజ్‌లో తాత్కాలిక భవనంలో కార్యకర్తలు కొనసాగిస్తున్న ఇన్ఫోసిస్, శాశ్వత భవన నిర్మాణానికి చర్యలు చేపట్టింది. ఇదిలా >>2



ప్రారంభానికి సిద్ధమవుతున్న విశాఖలోని ఐకానిక్ భవనం


## పేర్ని నాని ముందస్తు బెయిలుపై తీర్పు రిజర్వు

**విజయవాడ,జనవరి28,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ మంత్రి పేర్ని నాని ముందస్తు బెయిల్ పిటిషన్‌పై తీర్పును ఎపి హైకోర్టు రిజర్వ్ చేసింది. పేర్నినాని, ఆయన సతీమణి జయసుధపై ఉన్న గోడౌన్‌లో రేషన్ బియ్యం మాయం కేసులపై హైకోర్టులో ఈరోజు వాదనలు జరిగాయి. మచిలీపట్నంలో పేర్ని సతీమణి జయసుధ పేరుతో ఉన్న గోడౌన్‌లో పౌరసరఫరాల శాఖకు చెందిన బియ్యం మాయం కేసులో పేర్ని నానిని పోలీసులు నిందితులుగా చేర్చారు. ఈ కేసులో ప్రభుత్వం తరఫున అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్, పేర్ని తరపున సీనియర్ న్యాయవాది రవి వాదనలు వినిపించారు. ఇరుపక్షాల వాదనలు >>2

## ఎబివి సస్పెన్షన్‌ను క్రమబద్ధీకరిస్తూ సర్కార్ ఉత్తర్వులు జారీ

**విజయవాడ,జనవరి28,ప్రభాతవార్తప్రతినిధి:** విశ్రాంత ఐపిఎస్ అధికారి ఎబి వెంకటేశ్వరరావు సస్పెన్షన్ కాలాన్ని క్రమబద్ధీకరిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఆ కాలాన్ని విధులు నిర్వహించినట్టుగా క్రమబద్ధీకరిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ ఉత్తర్వులు ఇచ్చారు. వైఎస్సార్సీపీ హయాంలో ఎబివిపై రెండు దఫాలుగా జగన్ ప్రభుత్వం సస్పెన్షన్ వేటు వేసింది. 2020 ఫిబ్రవరి 2 నుంచి 2022 ఫిబ్రవరి 7 వరకూ మొదటి దఫా, రెండో విడతలో 2022 జూన్ 28 తేదీ నుంచి 2024 మే 30 తేదీ వరకూ మరో మారు సస్పెన్షన్ వేటు వేసింది.

ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం ఎబివిపై నమోదైన అభియోగాలను ఎత్తివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఆయనపై నమోదైన అభియోగాలకు సరైన ఆధారాలు లేవని పేర్కొంటూ విచారణను వెనక్కు తీసుకుంటున్నట్టు స్పష్టం చేసింది. ప్రస్తుతం ఎబివి ఉద్యోగ విరమణ చేయటంతో ఆయన రెండు >>2



సమావేశంలో మాట్లాడుతున్న డిజిపి ద్వారకా తిరుమలరావు

## రాష్ట్రాన్ని గంజాయి రహితం చేద్దాం

### - డిజిపి ద్వారకా తిరుమలరావు

**విజయనగరం, జనవరి 28 ప్రభాతవార్త ప్రతినిధి :** ఆంధ్రప్రదేశ్‌ను గంజాయి రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్క పోలీసు అధికారి కృషి చేయాలని రాష్ట్ర డిజిపి , ఎపిఎస్‌ఆర్‌టిసి ఎం.డి సిహెచ్. ద్వారకా తిరుమలరావు అన్నారు. విజయనగరం జిల్లా పోలీస్ కార్యాలయాన్ని ఆయన మంగళవారం సందర్శించారు. తొలుత ఆయనకు జిల్లా ఎస్‌పి వకుల్ జిందల్‌తో పాటు మన్యం జిల్లా ఎస్‌పి ఎస్‌వి మాధవరెడ్డి, ఎపిఎస్‌పి కమాండెంట్ మల్లికా గార్గ్ తదితరులు పూలమొక్కలు అందజేసి మర్యాద పూర వ్రకంగా స్వాగతం పలికారు. అనంతరం ద్వారకా తిరుమలరావు పోలీసుల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. జిల్లా పోలీస్ అధికారులతో సమావేశమయ్యారు. శాంతి భద్రతల పరిరక్షణకు నేరాల నియంత్రణకు జిల్లా పోలీస్ శాఖ చేపట్టిన చర్యలు సమీక్షించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ నేరాలు నమోదయిన >>2



## జ్యోతి సురేఖకు ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న ప్రదానం చేయండి




### కేంద్ర క్రీడల శాఖకు హైకోర్టు ఆదేశం

**విజయవాడ.జనవరి28,ప్రభాతవార్తప్రతినిధి:** ఆర్చరీ(విలు) క్రీడాకారిణి వెన్నం జ్యోతి సురేఖకు మేజర్ ధ్యాన్ చంద్ ఖేల్ రత్న అవార్డును ప్రదానం చేయాలని కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. జ్యోతి సురేఖకు భారతదేశ అత్యున్నత క్రీడా గౌరవం కల్పించాలని హైకోర్టు సూచించింది. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఆమె సాధించిన విజయాలు పరిగణలోకి తీసుకోవాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. అన్ని విషయాలు క్షుణ్ణంగా సమీక్షించిన తర్వాత న్యాయస్థానం తీర్పు వెలువరించింది.

తనకు ధ్యాన్ చంద్ ఖేల్ రత్న అవార్డు విషయంలో అన్యాయం జరిగిందంటూ 2023లో హైకోర్టులో జ్యోతి సురేఖ రిట్ పిటిషన్ వేశారు. పిటిషనర్ తరపున సీనియర్ న్యాయవాది ఉన్నం మురళీధర్ రావు, ఉన్నం అఖిల్ చౌదరిలు వాదనలు వినిపించారు. కేంద్ర క్రీడలశాఖ నిర్ణయించిన ప్రమాణాల ప్రకారం 148.74 పాయింట్లు పొందారని ఆమె తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. ఖేల్‌రత్నకు ఎంపికైన ఇండియన్ బ్యాడ్మింటన్ క్రీడాకారులు సాత్విక్ సాయిరాజ్ రంకిరెడ్డి, చిరాగ్ శెట్టి 58.5 పాయింట్లు పొందారని న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ఒకేసారి 3 బంగారు పతకాలు: పిటిషనర్ సాధించిన పాయింట్లను ఎంపిక కమిటీ (సెలక్షన్ కమిటీ) పరిగణనలోకి తీసుకోకపోవడం, సహేతుకమైన కారణం లేకుండా పిటిషనర్‌కు ఖేల్‌రత్న అవార్డును >>2

# చరిత్ర సృష్టించే 100వ ప్రయోగం


జిఎస్ఎల్వి-ఎఫ్15 మూడవ దశ ఇది.. ఇక్కడే నావిగేషన్ ఉపగ్రహం అమర్చారు

## ఉదయం గం. 6.23కు జిఎస్ఎల్వి ఎఫ్ 15 రోదశిలోకి

## శ్రీహరికోట పరిసర ప్రాంతాల్లో పటిష్ట బందోబస్తు

**శ్రీహరికోట (తడ), జనవరి 28 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ మరో చరిత్ర సృష్టించేందుకు సిద్ధమైంది. మరికొద్దిసేపట్లో శ్రీహరికోటలోని సతీష్ థవన్ అంతరిక్ష కేంద్రం నుంచి 100వ రాకెట్ ప్రయోగం జరగనుంది. రోదశిలోకి జిఎస్ఎల్వి-ఎఫ్15 ప్రవేశిస్తే మన దిక్సూచి సేవలు మరింత అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. ఇంతింతై వటుడింతై అన్నట్లుగా భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) అభివృద్ధిలో శ్రీహరికోట చరిత్ర సృష్టిస్తోంది. షార్‌గా, సతీష్‌థవన్ స్పేస్ సెంటర్‌గా పిలవబడుతున్న శ్రీహరికోట దీవి 100 సార్లు అంతరిక్షంలోకి రాకెట్లను పంపించిన మహత్తర క్షేత్రంగా మారనుంది. ఇప్పటికి జరిగిన 99 రాకెట్ ప్రయోగాలలో 89 విజయవంతం అయ్యాయి. 90వ సక్సెస్‌ను బుధవారం జిఎస్ఎల్వి-ఎఫ్15 రాకెట్ అందిస్తుందని ప్రతి ఒక్కరూ ధీమాగా ఉన్నారు. ఎస్ఎల్వీలు 4, ఎఎస్ఎల్వీలు మరో 4, పిఎస్ఎల్వీలు 62, జిఎస్ఎల్వీలు 16, మార్క్3-ఎల్వీఎం3లు 7, ఎస్ఎస్ఎల్వీలు 3తో పాటు ఆర్ఎల్వి టిడి స్క్రాంజెట్ క్రూ ఎస్కేప్ సిస్టం అనే మూడు ప్రయోగాలు ఇక్కడి నుంచి చేపట్టి ఉన్నారు. బుధవారం జరిగే జిఎస్ఎల్వి-ఎఫ్15 రాకెట్‌తో 100 మార్కు చేరుకుంటుంది.

**ఆనవాయితీని పాటించిన నూతన ఇస్రో ఛైర్మన్**

ఇటీవల ఇస్రో ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన వి.నారాయణన్ రాకెట్ ప్రయోగానికి ముందు సమీప ఆలయాలకు వెళ్లి పూజలు చేసే సాంప్రదాయాన్ని కొనసాగించారు. సోమవారం షార్‌ను చేరుకున్న నారాయణన్ మంగళవారం ఉదయం నుంచి తిరుమల శ్రీవారిని, శ్రీకాళహస్తి శివయ్యను దర్శించుకుని మధ్యాహ్నం సూళ్లూరుపేటలోని శ్రీచెంగాళమ్మ పరమేశ్వరిదేవి ఆలయంలో పూజలు చేశారు. ఈ సందర్భంగా ప్రతిష్టాత్మక 100వ రాకెట్ ప్రయోగం విజయం సాధించాలని ఆయన మొక్కుకున్నారు. ఇస్రో నూతన ఛైర్మన్ ఆధ్వర్యంలో ఈ 100వ ప్రయోగం జరగనుండగా, ఈ ఏడాది ఇది తొలి ప్రయోగం. ఇదిలావుంటే శ్రీహరికోటలో 100వ ప్రయోగం సందర్భంగా ఇటు పోలీసులు, అటు సిఐఎస్ఎఫ్ దళాలు షార్ పరిసర ప్రాంతాలను జల్లెడ పట్టాయి. అసలే పటిష్టమైన బందోబస్తుతో ఉన్న శ్రీహరికోట భద్రత మరింత పెంచారు. జిఎస్ఎల్వి ఎఫ్15 ప్రయోగానికి సంబంధించి 27 గంటల 30 నిమిషాలకు ముందు కౌంట్‌డౌన్ మొదలుపెట్టారు. శాస్త్రవేత్తలు ముందుగా నిర్దేశించినట్లుగానే ఈ సారి కౌంట్‌డౌన్ ప్రక్రియ సరయిన సమయంలో ప్రారంభించారు. ఈ కారణంగా ఖచ్చితమైన సమయం 6.23 గంటలకు రాకెట్ చీకట్లను చీల్చుకుంటూ రివ్వుమని నింగిలోకి దూసుకెళ్లనుంది. ఇప్పటికే షార్‌లో సందర్శకుల సందడి కూడా మొదలయింది. తెల్లవారుజాము ప్రయోగం కావడం వలన రాకెట్ బాగా కనిపిస్తుందని ఎక్కువమంది వీక్షకుల గ్యాలరీకి తరలి వచ్చేందుకు ఆన్‌లైన్‌లో పేర్లు నమోదు చేసుకున్నారు.



## సంపన్నులకు రుణమాఫీపై నిషేధం విధించాలి

### ప్రధాని మోడీకి కేజ్రీవాల్ లేఖ

**న్యూఢిల్లీ, జనవరి 28:** బిలియనీర్లు తీసుకున్న రుణాలను కేంద్రప్రభుత్వం మాఫీ చేస్తోందని ఆమ్ ఆద్మీ పార్టీ (ఎఎపి) జాతీయ కన్వీనర్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఆరోపించారు. వారి రుణమాఫీని నిషేధించేలా దేశవ్యాప్తంగా ఒక చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేస్తూ.. ప్రధాని మోడీకి ఆయన లేఖ రాశారు. ఆ రుణాల మాఫీవల్ల ప్రజలకు జరిగే నష్టాన్ని గురించి అందులో పేర్కొ న్నారు. 'కోటీశ్వరులు తీసుకున్న రూ.వేల కోట్లరుణాలను కేంద్రం మాఫీ చేస్తోంది. వారికి అనుకూలంగా వ్యవహరిస్తోంది. దీంతో సాధారణ ప్రజలు అధిక పన్నుభారాన్ని మోయలేక పోతున్నారు. బిలియనీర్లకు మాత్రం ప్రయోజనం చేకూరుతోంది. పౌరులు తమ జీతాల నుంచి సగాన్ని పన్నుల రూపంలో చెల్లిస్తుంటే.. మోడీ సర్కారు మాత్రం ధనవంతులకు రుణాలు మాఫీ చేస్తోంది' అని కేజ్రీవాల్ మీడియా సమావేశంలో పేర్కొన్నారు. 'సామాన్యులు తీసుకునే గృహ, వాహన ఇతర రుణాలను కేంద్రం ఎందుకు మాఫీ చేయడం లేదు..? ఒకవేళ బిలియనీర్ల రుణమాఫీని ఆపితే.. సామాన్యులపై ఆదాయపు పన్ను, జిఎస్టీ రేట్ల భారాన్ని సగానికి తగ్గించొచ్చు. అంతేకాకుండా, ఆదాయపు పన్ను పరిమితిని రెట్టింపు చేయొచ్చు. నిత్యావసర వస్తువులపై జిఎస్టీ తొలగించొచ్చు. ధనవంతులకు రుణమాఫీ అనేది భారీ కుంభకోణం. దీనికి ముగింపు పలికే సమయం ఆసన్నమైంది' అని అన్నారు. కాగా, త్వరలో ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఫిబ్రవరి 5న పోలింగ్ జరగనుండగా.. 8న ఫలితాలు వెలువడనున్నాయి. ఈ ఎన్నికల్లో మరోసారి విజయం సాధించేందుకు ఆప్ తీవ్రంగా శ్రమిస్తోంది. మరోవైపు, కాంగ్రెస్, బిజెపి అధికారం కోసం విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాయి. ప్రజలపై హామీలు కురుపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ధనికుల రుణమాఫీ అంశంపై కేజ్రీవాల్ గళమెత్తారు.



## ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడిపై ఎస్సీ, ఎస్టీ కేసు

**న్యూఢిల్లీ, జనవరి 28:** ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదైంది. సంస్థ సహ వ్యవస్థాపకుడు సేనాపతి క్రిస్ గోపాలకృష్ణన్, మాజీ ఐఐఎస్సీ డైరెక్టర్ బలరాంతో పాటు మరో 16 మందిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు. 2014లో వీరంతా తనను ఓ హనీ ట్రాప్ కేసులో ఇరికించి ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఫ్యాకల్టీ విధుల నుంచి తొలగించారని మాజీ ఐఐఎస్సీ ప్రొఫెసర్ దుర్గప్ప పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు 71వ సిటీ సివిల్ అండ్ సెషన్ కోర్టు ఆదేశాలతో బెంగళూరులోని సదాశివనగర్ పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలుస్తోంది. ఫిర్యాదులో ఆయన తాను కులపరమైన దూషణలు, బెదిరింపులను ఎదుర్కొన్నానని పేర్కొన్నారు. 2014లో గోపాలకృష్ణన్, బలరాం మొదలైనవారు హనీ ట్రాప్ చేసి తప్పుడు కేసులో ఇరికించారని వీరికి ఇతర ఫ్యాకల్టీ సభ్యులు సహకరించారన్నారు. కాగా గోపాలకృష్ణన్ ఈ విషయంపై స్పందించాల్సి ఉంది.

## నాడు చిన్నకారు.. నేడు అద్దాల మేడ..

### ఢిల్లీ మాజీ సిఎం కేజ్రీవాల్‌పై రాహుల్‌గాంధీ విమర్శలు

**న్యూఢిల్లీ, జనవరి 28:** అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తోన్న తరుణంలో ఢిల్లీలోని ప్రధాన పార్టీల మధ్య మాటలయుద్ధం జరుగుతోంది. అధికారంలోని ఆమ్ ఆద్మీ పార్టీపై ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయి. తాజాగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఆప్ జాతీయ కన్వీనర్, మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను లక్ష్యంగా చేసుకుని తీవ్ర విమర్శలు గుప్పించారు. కేజ్రీవాల్ తనకు తోచిన విషయాన్ని మాట్లాడుతూ ఉంటారు. మొదట్లో ఢిల్లీలో అవినీతి రహిత రాజకీయాలు చేస్తానని చెప్పారు. దేశ రాజధానిలో మార్పులు చూపిస్తానని అన్నారు. కానీ, పేదలు కష్టాల్లో ఉన్నప్పుడు మాత్రం కనిపించకుండా పోతారు. ఢిల్లీలో హింస జరిగే సమయంలో మాయం అయ్యారు. ఆయనకు కొత్తలో చిన్న కారు మాత్రమే ఉండేది. కానీ తర్వాత శీష్‌మహల్‌లో నివసించారు అంటూ ఢిల్లీలో ఏర్పాటు చేసిన ఎన్నికల బహిరంగ సభలో పాల్గొన్న రాహుల్‌గాంధీ విరుచుకుపడ్డారు.

అవినీతి రహిత రాజకీయాలు చేస్తానని చెప్పి ఢిల్లీలో భారీ కుంభకోణమే చేశారు. కుంభకోణానికి కేజ్రీవాల్ రూపకల్పన చేశారు. కాబట్టి వాస్తవం బయటకి వచ్చింది. ఆప్ నేత మనీష్ సిసోడియా జైలు జీవితం గడిపారు. ప్రస్తుతం తమ పదవుల నుంచి తప్పుకున్నారు. పదవిలో ఉన్నప్పుడు ఆయన నివసించిన శీష్ మహల్‌ను మీరూ చూశారు. కేజ్రీవాల్ అత్యంత విలాసవంతమైన అద్దాలమేడలో నివాసం ఉన్నారు. ఇప్పుడు నిజాలు బయటపడ్డాయి. వారి రాజకీయాలు అందరికీ అర్థమయ్యాయి అని అన్నారు. ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ అధికారంలోని ఆప్‌ను గద్దె దింపేందుకు ప్రతిపక్షాలు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే కొంతకాలంగా సిఎం బంగ్లా వివాదం రాజకీయ దుమారం రేపుతోంది. ఈ బంగ్లాను శీష్ మహల్ అంటూ బిజెపి విమర్శిస్తోంది.

## యమున నీటిని విషపూరితం చేస్తున్న హర్యానా ప్రభుత్వం

### ఢిల్లీ సిఎం అతిశీ ఆరోపణలు



**న్యూఢిల్లీ, జనవరి 28:** హర్యానా నుంచి ఢిల్లీకి ప్రవహిస్తున్న యమునా నదిలో అమోనియం స్థాయిలు ఆరు రెట్లు అధికంగా ఉన్నాయని ఢిల్లీ సిఎం అతిశీ పేర్కొన్నారు. హర్యానా ప్రభుత్వం యమునానదిలోకి పారిశ్రామికవ్యర్థాలను వదులుతోందని ఆప్ కన్వీనర్ కేజ్రీవాల్ ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ అంశంపై అతిశీ స్పందించారు. ఈ విషయాన్ని ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఓ లెటర్‌విడుదలచేశారు. హర్యానా నుంచి ఢిల్లీలోకి ప్రవేశిస్తున్న యమునా నదిలోని నీటిలో అమోనియా స్థాయిలు ఆరు రెట్లు అధికంగా ఉంటున్నాయి. ఇవి మానవ శరీరానికి చాలా ప్రమాదం. ఈ నీటిని శుద్ధిచేసి ఢిల్లీ ప్రజలకు పంపిణీ చేయడం సాధ్యం కాదు. ఢిల్లీ జల్ బోర్డుకు చెందిన నీటి శుద్ధి కర్మాగారాలు అమోనియా స్థాయిలు 1పిపిఎం వరకు శుద్ధి చేయగలవు. కానీ హర్యానా నుంచి వస్తున్న నీటిలో ఆ పరిమితులు అధికంగా ఉన్నాయి. దీని కారణంగా దేశ రాజధానిలో దాదాపు 34 లక్షల మంది ప్రజలకు నీటి సరఫరా 15.20 శాతం తగ్గిపోయింది. ఈ నీటి వల్ల మూత్రపిండాలు దెబ్బతినడంతో పాటు శ్వాసకోశ ఇబ్బందులు వస్తాయి. ఈ విషయాలన్నీ హర్యానా ప్రభుత్వానికి తెలుసు. అయినా ఉద్దేశపూర్వకంగా నీటిలో పారిశ్రామికవ్యర్థాలను డంప్ చేస్తున్నారు. ఇది నిర్లక్ష్యపు చర్య కాదు. జల ఉగ్రవాదం. స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగే ఎన్నికలపై ప్రభావం చూపాలనే ఉద్దేశంతోనే ఇలా చేస్తున్నారు అని అతిశీ పేర్కొన్నారు. ఇక ఈ విషపూరితమైన నీరు ఢిల్లీకి రాకుండా అడ్డుకునేందుకు ఎన్నికల కమిషన్ జోక్యం చేసుకోవాలని ఆమె అభ్యర్థించారు. మరోవైపు ఆప్ చేస్తున్న ఆరోపణలను హర్యానా సిఎం నయాబ్‌సింగ్ సైనీ ఖండించారు. ఆరోపణలు చేసి తప్పించుకోవడం కేజ్రీవాల్ స్వభావమంటూ విమర్శలు చేశారు. నీటిపంపిణీ చేయడం తెలియక ఇతరులపై నిందలు వేస్తున్నారన్నారు. ఆప్ తన చీఫ్ సెక్రటరీని పంపిస్తే సోనిపట్ వద్ద ఢిల్లీలోకి ప్రవేశిస్తున్న నీటి నాణ్యత తనిఖీ చేయమని అధికారులను ఆదేశిస్తామన్నారు.

## భారత్ మత్స్యకారులపై శ్రీలంక నేవీ కాల్పులు

### తీవ్రంగా స్పందించిన ఎంఇఎ



**న్యూఢిల్లీ, జనవరి 28:** భారత్‌కు చెందిన మత్స్యకారులపై శ్రీలంక నేవీ కాల్పులు జరపడంపై విదేశాంగ శాఖ తీవ్రంగా స్పందించింది. ఈ ఘటనలో ఇద్దరు మత్స్యకారులు తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా మరో ముగ్గురికిస్వల్ప గాయాలయ్యాయి. దీనిపై తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ శ్రీలంక రాయబారికి భారత్ సమన్లు జారీ చేసింది. అటు కొలంబోలోని భారత హైకమిషన్ కూడా ఈ విషయాన్ని శ్రీలంక విదేశాంగ శాఖ ముందు లేవనెత్తినట్లు తెలిపింది. శ్రీలంక తీరంలోని డెల్ఫ్‌దీవికి సమీపంలోకి వెళ్లిన 13 మంది భారత జాలర్లను అక్కడి నౌకాదళం అడ్డుకుంది. తమిళనాడు, పుదుచ్చేరికిచెందిన వీరిని అరెస్టుచేస్తున్న సమయంలో పలువురు తప్పించుకునే ప్రయత్నం చేసినట్లు సమాచారం. దీంతో వారిపై శ్రీలంక నావికాదళం కాల్పులు జరిపింది. ఆ ఘటనలో ఇద్దరు మత్స్యకారులు తీవ్రంగా గాయపడ్డారు. వీరిని జాఫ్నా ఆసుపత్రిలో చేర్పించగా గాయపడిన మరో ముగ్గురితోపాటు మిగతావారందరినీ శ్రీలంక పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు. ఈ విషయం తెలిసిన వెంటనే జాఫ్నాలోని భారత కాన్సులేట్ అధికారులు ఆసుపత్రికి వెళ్లి గాయపడిన జాలర్లను పరామర్శించారు. ఇదే అంశంపై ఢిల్లీలోని శ్రీలంక రాయబారికి భారత్ సమన్లు జారీ చేసింది. మత్స్యకారుల జీవనోపాధిని దృష్టిలో ఉంచుకుని వారి సమస్యలపై మానవతా దృక్పథంతో వ్యవహరించాలని భారత్ ఎల్లప్పుడూ కోరుకుంటోందని విదేశాంగ శాఖ వెల్లడించింది. ఎటువంటి పరిస్థితుల్లోనూ బలప్రయోగం చేయడం ఆమోదయోగ్యం కాదని మరోసారి తేల్చిచెప్పింది. ఈ విషయంలో ఇరు ప్రభుత్వాల మధ్య కొనసాగుతున్న అవగాహన ఒప్పందాలను ఖచ్చితంగా పాటించాలని సూచించింది.

## ఎలాన్ మస్క్ తీరు ప్రజాస్వామ్యానికి ముప్పు

### ఫ్రాన్స్ ప్రధాని ఫ్రాంకోయిస్ బేరో

**పారిస్, జనవరి 28:** ప్రపంచ నేతలతో అపర కుబేరుడు ఎలాన్‌మస్క్‌కు విభేదాలు పెరుగుతున్నాయి. తాజాగా ఫ్రాన్స్ ప్రధాని ఫ్రాంకోయిస్‌బేరో మస్క్‌పై తీవ్ర విమర్శలు చేశారు. మస్క్ తీరు ప్రజాస్వామ్యానికి ముప్పుగా ఆయన పేర్కొన్నారు. ఎలాన్ మస్క్ ప్రజాస్వామ్యానికి ముప్పు సృష్టిస్తున్నాడు. మనస్సాక్షిని పాలించే హక్కు డబ్బుకు ఇవ్వకూడదు అని బేరో ఓ ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. మస్క్ ఇటీవల ఫ్రాన్స్, యూరప్‌లను ఉద్దేశిస్తూ తీవ్ర హెచ్చరికలను జారీ చేశారు.

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ విధానాలకు ఆయా దేశాలు దాసోహం కావాల్సిందేనని ఆయన వ్యాఖ్యానించారు. కుదరనిపక్షంలో ఆధిపత్యం, అట్టడుగు స్థాయిని ఎదుర్కోవాల్సి వస్తోందంటూ హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ఫ్రాన్స్ ప్రధాని తాజాగా స్పందించారు. కొన్ని నెలల నుంచి మస్క్‌కు, ప్రపంచ నేతలకు మధ్య వివాదాలు ఏర్పడుతున్నాయి. జర్మనీ ఛాన్సలర్ ఓలాఫ్ షోల్జ్, కెనడా ప్రధాని ట్రూడో, అమెరికా ఉపాధ్యక్షురాలు కమలాహారిస్ వంటి వారితో మాటల యుద్ధాలకు దిగారు. ఇటీవల కాలంలో మస్క్ బ్రిటన్ రాజకీయాల గురించి ఎక్కువగా స్పందిస్తున్నారు. అక్కడి ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తూ విపక్షం రీఫామ్ యుకేకె మద్దతు తెలుపుతున్నారు. మరోవైపు తమ దేశ ఎన్నికల్లో టెస్లా అధినేత నేరుగా జోక్యం చేసుకొంటున్నాడని ఫ్రాన్స్ అధినేత మేక్రాన్, కెనడా ప్రధాని ట్రూడో, యుకె పిఎం స్టార్మర్, నార్వే ప్రధాని జోనాస్ ఆరోపించారు. అంతేకాక యుకెలోని గ్రూమింగ్ గ్యాంగ్స్ అరాచకాలపై సైతం వరుస ప్రకటనలు చేశారు. డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ హోదాలో ఉన్నవేళ స్టార్మర్ వాటిని అదుపు చేయడంలో విఫలమయ్యారని విమర్శించారు. ఈ ఆరోపణలను యుకె పిఎం స్టార్మర్ తిరస్కరించారు. మస్క్ పేరు ప్రస్తావించకుండా అబద్ధాలు, తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నారన్నారు. అత్యాచారాలకు గురైన చిన్నారులకు న్యాయం చేయడానికి తాము కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు.

## యుపిలోని ఆదినాథుడి ఆలయంలో విషాదం

### లడ్డూ వేడుకలో కూలిన చెక్క వేదిక

### ఏడుగురు మృతి, 50 మందికి గాయాలు



**లక్నో, జనవరి 28:** ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో విషాదం చోటుచేసుకుంది. బాగ్‌పత్‌లో ఆదినాథుడి ఆలయంలో లడ్డూ వేడుక నిర్వహిస్తుండగా చెక్కతో నిర్మించిన వేదిక ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. ఈ ఘటనలో ఏడుగురు ప్రాణాలు కోల్పోగా.. పదుల సంఖ్యలో గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బరౌత్‌లోని జైన్ కమ్యూనిటీ మంగళవారం 'లడ్డూ మహోత్సవ్'ను నిర్వహించింది. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఉత్తరప్రదేశ్‌తోపాటు మధ్యప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్ వంటి రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు ఆదినాథుడి ఆలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా భక్తుల కోసం నిర్వాహకులు చెక్కతో వేదికను నిర్మించారు. అధిక సంఖ్యలో ప్రజలు తరలిరావడంతో బరువు ఎక్కువై వేదిక ఒక్కసారిగా కుప్పకూలిపోయింది.

ఈ ఘటనలో ఇప్పటి వరకూ ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. సుమారు 50 మంది గాయపడ్డారు. ఘటన సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే అక్కడికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు. స్వల్ప గాయాలైన వారికి ప్రథమ చికిత్స చేశాక ఇంటికి పంపించారు. తీవ్రగాయాలతో పలువురు చికిత్స పొందుతున్నట్లు బాగ్‌పత్ పోలీస్ చీఫ్ అర్పిత్ విజయవర్గియా తెలిపారు. మరోవైపు ఈ ప్రమాదంపై సిఎం యోగి ఆదిత్యనాథ్ స్పందించారు. ప్రమాదం గురించి అధికారులను ఆరా తీశారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు.

## అమెరికా సైన్యం నుంచి ట్రాన్స్‌జెండర్లు ఔట్

### అధ్యక్షుడు ట్రంప్ కీలక నిర్ణయం



**వాషింగ్టన్, జనవరి 28:** 2020 ఎన్నికల్లో ఓటమి తర్వాత తనపై దర్యాప్తును ముందుకుతీసుకెళ్లిన అధికారులపై ట్రంప్ చర్యలు చేపట్టారు. ప్రస్తుత అటార్నీ జనరల్ జేమ్స్ మెక్ హెన్రీతో పాటు, మరో డజను మంది అధికారులను తొలగిస్తూ ఆదేశాలు జారీ చేశారు. అధ్యక్షుడి అజెండాను ముందుకు తీసుకెళ్లే క్రమంలో వీరిని విశ్వసించలేమని అందులో పేర్కొన్నారు. ఈ చర్యలకు గురైనవారిలో మాజీ స్పెషల్ కౌన్సిల్ జాక్ స్మిత్ కూడా ఉన్నారు. ఆయనే ట్రంప్ ఎన్నికల ఓటమి తర్వాత దర్యాప్తుకు నాయకత్వం వహించారు. ట్రంప్‌పై స్మిత్ రెండు దర్యాప్తులుచేశారు. వీటిలో భాగంగా మాజీ అధ్యక్షుడిపై స్మిత్ నేరారోపణలు చేశారు. 2020 ఎన్నికల ఫలితాలను ట్రంప్ ఉద్దేశపూర్వకంగా మార్చేందుకు యత్నించారన్నది దీనిలో ప్రధాన ఆరోపణ. దీంతోపాటు రహస్య పత్రాలను తనతో పాటు తీసుకెళ్లారన్నది మరో కేసు. అప్పట్లో ఈ దర్యాప్తులను ట్రంప్, ఆయన అనుచరవర్గం తీవ్రంగా వ్యతిరేకించింది. వాస్తవానికి అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే జారీ చేసిన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లలో తన రాజకీయ శత్రువుల పదవులకు ట్రంప్ ఎసరు పెట్టారు. అప్పుడే స్మిత్ బృందంపైనా వేటు ఖాయమనే సంకేతాలు వెళ్లాయి. వాస్తవానికి 2024 అధ్యక్ష ఎన్నికల ఫలితాలు వెలువడగానే స్మిత్ ఈ రెండు కేసులను ట్రంప్‌పై నుంచి తొలగించారు. సిట్టింగ్ అధ్యక్షుడిని విచారించే అధికారం జస్టిస్ డిపార్ట్‌మెంట్‌కు లేకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. అమెరికా మిలటరీని పునర్ వ్యవస్థీకరించాలని ట్రంప్ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ జారీ చేశారు. దీంతోపాటు ట్రాన్స్‌జెండర్లు అమెరికా సాయుధదళాల్లో పనిచేయకుండా నిషేధం విధించారు. కానీ, 2021లో జోబైడెన్ ఆ ఆదేశాలనునిలిపివేశారు. ట్రంప్ మళ్లీ అధికారం చేపట్టగానే ఈనిర్ణయాన్ని వెనక్కి తీసుకొన్నారు. అయితే జారీ చేసిన ఆదేశాల్లో ఆయన మరింత ముందడుగు వేసినట్లు తెలుస్తోంది.

## అఫ్ఘాన్‌కు నిలిచిపోయిన విదేశీ సాయం

### అర్ధాకలిలో ఆ దేశ ప్రజలు విలవిల

### తాలిబన్ల పాలన దుర్భరం : ఐరాస



**ఇస్లామాబాద్, జనవరి 28:** తాలిబన్ల పాలనలో అఫ్ఘానిస్థాన్ ఆర్థిక సంక్షోభం తారాస్థాయికి చేరింది. 2021లో తాలిబన్లు పాలన పగ్గాలు చేపట్టిన తర్వాత ఆ దేశ ప్రజానీకం రోజురోజుకూ దుర్భర పరిస్థితుల్లో మగ్గిపోవాల్సి వస్తున్నది. అంతర్జాతీయంగా అభివృద్ధి, భద్రతా పరమైన అవరసరాలకు సహకారం కరవైంది. అఫ్ఘానిస్థాన్ మానవీయ ప్రణాళిక అమలుకు కూడా నోచుకోవడం లేదని ఐక్యరాజ్య సమితి గణాంకాలు వెల్లడిస్తున్నాయి. 2024లో ప్రణాళిక ద్వారా కేవలం 50 శాతం నిధులు మాత్రమే అందాయని ఐరాస పేర్కొంది. విదేశాల నిధులు ప్రభుత్వాలకు సంబంధం లేకుండా ఎన్జీఒల ద్వారా నేరుగా లబ్ధిచేకూర్చేందుకు వీలు కలుగుతుంది. గతంలో సాయం చేసిన దాతలు కూడా ఈసారి సాయంలో కోతలు విధించుకున్నారు. ప్రపంచ ఆహార కార్యక్రమం (డబ్ల్యుఎఫ్‌పి)లో భాగమైన మానవీయ సాయం అందకపోవడంతో సుమారు 1.5 కోట్లమంది ఆకలితో అలమటిస్తున్నారని, ప్రజానీకం బ్రెడ్, టీతో కడుపు నింపుకోవాల్సి దుస్థితి ఏర్పడింది. దేశంలో 1, 2 పూటలు తింటున్న ప్రజల సంఖ్య 60 లక్షలకుపైగా ఉంటున్నదని పేర్కొంది.

## నేను భారత్, అమెరికా అనుబంధ ప్రొడక్ట్‌ను

### మైక్రోసాఫ్ట్ సిఇఒ సత్యనాదెళ్ల



**వాషింగ్టన్, జనవరి 28:** తాను భారత్, అమెరికా అనుబంధ ప్రొడక్టునని మైక్రోసాఫ్ట్ సిఇఒ సత్యనాదెళ్ల అన్నారు. వివిధ రంగాల్లో సాంకేతికతను ఎలా వినియోగించుకోవాలనే విషయంపై ఇరుదేశాల నాయకత్వాలు ఎక్కువ దృష్టి కేంద్రీకరించాయని కొనియాడారు. భారత రిపబ్లిక్ డే సందర్భంగా కాన్సులేట్ జనరల్ ఆఫ్ ఇండియా బెల్ హార్బర్ కాన్ఫరెన్స్ సెంటర్‌లో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ నేపథ్యంలో అమెరికా అభివృద్ధికి భారత సంతతి ప్రజలు ఇచ్చిన సహకారాన్ని ఆ దేశ చట్టసభ్యులు, ఉన్నతాధికారులు కొనియాడారు.

ఈ కార్యక్రమానికి వాషింగ్టన్ గవర్నర్ బాబ్ ఫెర్గూసన్, మైక్రోసాఫ్ట్ సిఇఒ సత్యనాదెళ్ల గౌరవ అతిథులుగా హాజరయ్యారు. ఇందులో భాగంగా నాదెళ్ల మాట్లాడుతూ తాను భారత్, యుఎస్‌ల అనుబంధ ఉత్పత్తినని పేర్కొన్నారు. విద్య, వైద్యం, ప్రజాసేవ, చిరువ్యాపారాల ఉత్పాదకత వంటి రంగాల్లో సాంకేతికతను ఎలా వినియోగించుకోవాలనే విషయంపై ఇరుదేశాలు తమ దృష్టిని కేంద్రీకరించాయని ప్రశంసించారు. కృత్రిమ మేధను విస్తరించడంలో భారత్‌తో కలిసి పనిచేస్తామని తెలిపారు. భారత్‌తో తనకున్న జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. వాషింగ్టన్ కొత్త గవర్నర్ ఫెర్గూసన్ మాట్లాడుతూ భారతీయులు కేవలం వారి దేశాభివృద్ధికే కాకుండా ప్రపంచ దేశాల అభివృద్ధికి అద్భుతమైన సహకారాన్ని అందిస్తున్నారని కొనియాడారు. భారత్‌తో బంధాలు మరింత పెంచుకోవడానికి తాము ఎదురుచూస్తున్నామని అన్నారు.

సత్యనాదెళ్ల ఇటీవల ప్రధాని నరేంద్రమోడీని కలిశారు. భారత్‌ను ఎఐ ఫస్ట్‌గా రూపొందించడం కోసం పనిచేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రతి భారతీయుడు వీటి ప్రయోజనాలను పొందేందుకు వీలుగా తమ సేవలను విస్తరిస్తా మన్నారు.

ఆయనతో భేటీ కావడంపై ప్రధాని మోడీ కూడా స్పందించారు. టెక్నాలజీ, ఇన్నో వేషన్, ఎఐ తదితర అంశాలపై తాము చర్చిం చామన్నారు. భారత్‌లో మైక్రోసాఫ్ట్ విస్తరణ, పెట్టుబడుల ప్రణాళిక గురించి తెలుసుకోవడం సంతోషంగా ఉందన్నారు.

29-01Pg5FVS.qxd OK OK:29-01Pg5FVS.qxd 1/1/02 6:39 AM Page 1



# నేటి రాకెట్ ప్రయోగం చరిత్రాత్మకం

## ఇస్రో ఛైర్మెన్ వి.నారాయణన్

**శ్రీకాళహస్తి,జనవరి 28 ప్రభాతవార్త:** శ్రీహరి కోట నుంచి నేటి ఉదయం జరగనున్న నూరవ రాకెట్ ప్రయోగం చరిత్రాత్మకంకానున్నదని ఇస్రో ఛైర్మెన్ వి.నారాయణన్ అన్నారు.నూతనంగా ఛైర్మెన్‌గా బాధ్యతలు చేపట్టిన వి.నారాయణన్ సారధ్యంలో నూరవ రాకెట్ ప్రయోగం జరగ నుంది.ఈ సందర్భంగా మంగళవారం ఛైర్మెన్ నారాయణన్ తన సిబ్బందితో పంచభూత లింగాల్లో వాయు లింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన శ్రీకాళ హస్తీశ్వరాలయంలో వాయులింగేశ్వరునికి పూజ లు జరిపించుకున్నారు. 'స్వామీ మా ప్రయో గాన్ని విజయవంతం చేయండి. సాంకేతిక రంగ చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయేటట్లు ఆశీర్వ దించాలని ప్రార్థించినట్లు తెలిపారు.

**ఆరుతరాల విజయోత్సవం:** శ్రీకాళహస్తీశ్వరాల యంలో స్వామి అమ్మవార్లకు జిఎస్ఎల్వి ఎఫ్ 15 ప్రయోగాన్ని బుధవారం ఉదయం 6.29 గంటలకు రోదసిలోకి పంపనున్నట్లు ఛైర్మెన్ వి.నారాయణన్ వివరించారు. ఈ సందర్భంగా వాయులింగేశ్వరుని దర్శించుకొని పూజలు జరిపించామన్నారు. ఎప్పుడూ కూడా ప్రయోగం సందర్భంగా వాయులింగేశ్వరుని సన్నిధిలో పూజలు చేసే ఆచారం ఉందన్నారు.ఈ నేపథ్యం లోనే తాను ఇక్కడి ఆలయంలో పూజలు జరి పించి స్వామి ఆశీర్వచనాలు కోరామన్నారు. 1979లో మొదటి సారి ఎస్ఎల్వి 3తో శ్రీహరి కోట కేంద్రం నుంచి రాకెట్ల ప్రయోగం చేపటా మన్నారు. ఆరు తరాల కృషితో నేడు 100వ ప్రయోగం చేయనున్నట్లు వివరించారు.ఈ ప్రయోజని రాకెట్ ద్వారా ఎన్వియస్-02 ఉప గ్రహాన్ని అంతరిక్షంలోకి పంపనున్నట్లు వివరించారు.దీనికి సంబంధించిన కౌంట్‌డౌన్ మంగళవారం తెల్లవారుజామున 2.53లకు ప్రారంభించినట్లు ఆయన వివరించారు. 27 గంటల పాటు కౌంట్ డౌన్ కొనసాగనున్నట్లు వివరించారు.2025లో మొదటి ప్రయోగాన్ని షార్ చేపట్టనుంది. ఇది ఆరు తరాల కృషి. ప్రతి ఒక్కరు పట్టుదలతో,జవాబుదారి తనంతో పని చేయటంతో విజయపరంపరలో కొనసాగామ న్నారు. మన సాంకేతిక శాస్త్రవేత్తలు ఎవరికి తీసిపోరని నారాయణన్ వివరించారు. తాను బాధ్యతలు చేపట్టిన స్వల్ప వ్యవధిలోనే ఓ మహత్తర ప్రయోగానికి అవకాశం రావటం ఇది ఆ వాయులింగేశ్వరుని ప్రసాదంగా భావిస్తు న్నానని నారాయణన్ వివరించారు. బుధవారం నాటి విజయం ప్రపంచ చరిత్రలో భారతదేశ పేరు ప్రతిష్టలను మిక్కిలి ఇనుమడింపజేస్తుందని భావిస్తున్నట్లు ఆయన అభిప్రాయపడ్డారు.



మంగళవారం శ్రీకాళహస్తీరాలయం వద్ద మీడియాతో మాట్లాడుతున్న ఇస్రో ఛైర్మెన్ నారాయణన్

## తిరుమల సమాచారం

# పద్మావతి అమ్మవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

**తిరుమల,జనవరి 28ప్రభాతవార్తప్రతినిధి:** ఫిబ్ర వరి 4వతేదీ అత్యంత వేడుకగా జరిగే రథ సప్తమి పర్వదినం పురస్కరించుకుని మంగళ వారం ఉదయం తిరుచానూరు పద్మావతి అమ్మ వారి ఆలయంలో కోయిల్‌ఆళ్వార్ తిరుమంజనం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు, అధికారులు మహాయజ్ఞంలా ఈ కార్యక్రమంలో పాల్గొని ఆలయం అంతటా సుగంధపరిమళ ద్రవ్యంతో శుద్ధిచేశారు. ఉదయం 6గంటల నుం డి 9గంటల వరకు సాగిన ఈ మహాయజ్ఞంలో అమ్మవారి ఆలయ డిప్యూటీ ఇఒ గోవిందరాజన్, ఎఇఒ దేవరాజులు, సూపరింటెండెంట్ రమేష్, ఆలయ ఇన్‌స్పెక్టర్లు చలపతి, సుబ్బరాయుడు, ఉద్యోగులు పాల్గొని ఆలయంలోపల గోడలు, పైకప్పు,పూజాసామాగ్రి నీటితో శుభ్రంగా కడి గారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డకర్పూరం,గంధంపొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంద ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర పరిమళ జలాన్ని ఆలయ మంతటా సంప్రోక్షణ చేశారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌కు చెందిన వెంకటరామ్‌ప్రసాద్‌శర్మ దంపతులు పద్మావతి అమ్మవారికి 8 పరదాలను బహుకరించారు. అమ్మవారి గర్భాలయంలో వీటిని అలంకరించనున్నారు.



# శ్రీవారి సేవలో విశ్వప్రసన్నతీర్థస్వామి



**తిరుమల,జనవరి28ప్రభాతవార్తప్రతినిధి:** కలియు గంలో భగవంతుని నామస్మరణతోనే అంతా మంచి జరుగుతుందని, దైవానుగ్రహంతోనే శుభాలు కలుగుతాయని ఉడిపి ఫెజావర్‌మఠం పీఠాధిపతి విశ్వప్రసన్న తీర్థస్వామి తెలిపారు. శిష్యులతో కలసి మంగళవారం ఉదయం ఆలయం వద్దకు విచ్చేసిన స్వామికి టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ స్వాగతం పలికారు. ఆల యంలోనికి చేరుకుని మహాద్వారంకు మొక్కారు. ఆనందనిలయంలోని శ్రీవారిని దర్శించుకు న్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.అనంతరం తిరుమల ఆస్థాన మం డపంలో జరిగిన పురందరదాసు ఆరాధన మహోత్సవాల్లో విశ్వప్రసన్న తీర్థస్వామి పాల్గొని అనుగ్రహ భాషణం చేశారు.

# జిఎస్ఎల్వీఎఫ్ 15 వాహకనౌక శ్రీహరికోటకు కొత్తమైలురాయి

### వందోప్రయోగంతో నావిగేషన్‌కు సులభం: ఇస్రో ఛైర్మన్ నారాయణన్

**తిరుమల,జనవరి 28ప్రభాతవార్తప్రతినిధి:** జీఎస్ ఎల్వి ఎఫ్-15 వాహననౌక (శాటిలైట్)ప్ర యోగం శ్రీహరికోటకు కొత్తమైలురాయి అని ఇస్రో ఛైర్మన్ డాక్టర్ నారాయణన్ తెలిపారు. నేడు(బుధవారం)ఈ ప్రయోగంతో నావిగేషన్‌ను సులభంగా వినియోగించుకునే అవకాశం లభి స్తుందని తెలిపారు. 1979నుండి శ్రీహరికోట అంతరిక్షకేంద్రం లో ప్రయోగాలు చేస్తున్నామని నారాయణన్ వెల్లడించారు. నేడు నిర్వహించే జీఎస్ఎల్వి ఎఫ్ 15 శాటిలైట్ ప్రయోగం వందో దిగా ఆయన తెలిపారు. ఇప్పటివరకు 433 విదేశీ ఉపగ్రహాలను శ్రీహరికోట నుండి ప్రయో గించినట్లు ఆయన చెప్పారు. ప్రయోగానికి ముం దు నమూనా రాకెట్‌తో మంగళవారం ఉదయం శాస్త్రవేత్తలతో కలసి తిరుమలకు వచ్చారు. ఉద యం విఐపి బ్రేక్‌లో శ్రీవారిని దర్శించుకున్నారు. నమూనా రాకెట్‌ను స్వామివారి పాదాలచెంత ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనం తరం ఆలయ వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.



# ఫిబ్రవరి 4న అవాంతరాలు లేకుండా చర్యలు

### భక్తులకు సాఫీగా నిష్క్రమణ, ప్రవేశమార్గాలు

### మాడవీధుల్లో భద్రతా పరంగా ఏర్పాట్లు: అధికారులతో అదనపు ఇఒ చౌదరి

**తిరుమల,జనవరి 28 ప్రభాతవార్తప్రతినిధి:** ఒక రోజు మినీబ్రహ్మోత్సవంగా జరుపుకునే రథ సప్తమి ఫిబ్రవరి 4న వేడుకలకు భక్తులు ఆలయ మాఢవీధుల్లోకి చేరుకునేందుకు వీలుగా ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు నిర్వహించాలని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి అధి కారులను ఆదేశించారు. అక్కడ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. ఫిబ్రవరి 3వతేదీనే భక్తులు చేరు కునే అవకాశం ఉన్నందున ఆలయమాఢవీధులు, గ్యాలరీలు, గేట్ల పరిస్థితిని మరోసారి పరిశీలిం చాలన్నారు. ఎక్కడా చిన్నతప్పిదం, ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. 4వతేదీ వేకువజామున నుండి భక్తులు గ్యాలరీ ల్లోకి చేరుకునేవిధంగా చూడాలన్నారు. భక్తులు గ్యాలరీల్లోకి చేరుకు నేందుకు,తిరిగి వెళ్ళేందుకు సాఫీగా వుండాల న్నారు. భద్రతాపరంగా ఇబ్బందులు తలెత్త కుండా అధికారులు జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. నిరంతరాయంగా అన్నప్రసాదాలు, ఇతర సౌక ర్యాలు కల్పించాలన్నారు. మంగళవారం సాయం త్రం టిటిడి జెఇఒ వీరబ్రహ్మం,తిరుపతి కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, టిటిడి ఇన్‌ఛార్జి సివిఎస్ఒ మణికంఠచందోలు, తిరుమల అదనపుఎస్పీ రామకృష్ణ, సిఇ సత్యనారాయణ, విఎస్ఒలు ఎస్టీవి రామ్ కుమార్, సురేంద్ర, ఇతర అధికా రులతో భద్రత, సౌకర్యాల కల్పనపై స్పష్టమైన ఆదేశాలిచ్చారు.

# మంత్రి లోకేష్ ప్రజాదర్బార్‌కు విన్నపాల వెల్లువ



**మంగళగిరి,జనవరి 28,ప్రభాతవార్త :** భూమిపై హక్కులు కల్పించాలని, వృద్ధాప్య, వితంతు, ఒంటరి పెన్షన్ అందించాలని,అర్హతకు తగ్గ ఉద్యోగ అవకాశం కలి ్పంచాలని వైద్యానికి ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని,ఉద్యోగుల సమ స్యలు పరిష్కరించాలంటూ రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు ఉండవల్లిలోని విద్య,ఐటి,శాఖల మంత్రి నారా లోకేష్ 58వ రోజు ప్రజాదర్భార్‌కు తరలి వచ్చి విన్నవించారు.ప్రతి ఒక్కరి విజ్ఞప్తిని పరి శీలించిన మంత్రి ఆయా సమస్యల పరిష్కారం కోసం కృషిచేస్తామని వారికి భరోసా ఇచ్చారు. పలు విజ్ఞప్తుల పరిష్కారానికి అప్పటికప్పుడే సిబ్బందికి ఆదేశాలు జారీచేశారు.

వైసీపీ హయాంలో నిర్లక్ష్యానికి గురైన సమ్మర్ స్టోరేజీ నిర్మాణాన్ని పూర్తిచేయండి

తన భార్య పేరుతో ఉన్న 4ఎకరాల పొలాన్ని తన పేరుతో ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని పల్నాడుజిల్లా సత్తెనపల్లి మండలం రెంటపాళ్ళకు చెందిన వై.రామ్ గోపాల్ మంత్రి నారా లోకేష్‌ను కలసి విజ్ఞప్తి చేశారు.

సత్రశాల డ్యామ్ నిర్మాణంలో తమ 3.10 ఎకరాల పొలం ముంపునకు గురైందని,హామీ ఇచ్చిన విధంగా ఐటిఐ చదివిన తనకు అర్హతకు తగిన ఉద్యోగ అవకాశం కల్పించాలని పల్నాడు జిల్లా మాచర్ల మండలం ఏకోనాంపేటకు చెందిన ఎస్.ఈదయ్య కోరారు.

వ్యవసాయం గిట్టుబాటు కాక విజయవాడ వలస వచ్చిన తనకు మున్సిపల్ కార్యాలయంలో ఉద్యోగ అవకాశం కల్పించాలని బి.మల్లన్న విజ్ఞప్తి చేశారు.

కర్నూలు జిల్లా ఆధోని నియోజకవర్గం సంత కూడ్లూరులో నెలకొని ఉన తాగునీటి సమస్యను పరిష్కరించాలని గ్రామస్థులు మంత్రి నారా లోకేష్‌ను కలసి విజ్ఞప్తి చేశారు.

గత వైసీపీ ప్రభుత్వంలో బహుజనులకు సంబంధించి రద్దుచేసి 26సంక్షేమ పథకాలను పునరుద్దరించడంతో పాటు ఉద్యమకారులపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేయాలని ఏలూరుకు చెందిన బహుజన సేన ప్రతినిధులు మంత్రి నారా లోకేష్‌ను కలసి విజ్ఞప్తిచేశారు.

చిత్తూరు జిల్లా,ఐరాల మండలం,పొలకల పంచా యతీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో 10వతరగతి పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని పాఠశాల యాజమాన్య కమిటి సభ్యులు మంత్రి నారా లోకేష్‌ను కలసి విజ్ఞప్తి చేశారు. 10తరగతి పరీక్షా కేంద్రం లేకపో వడంతో విద్యార్థులు 4కి.మీల దూరంలోని ఎర్ర చెరువుపల్లి వెళ్లేందుకు ఇబ్బందులు పడుతు న్నారని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు.పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.


# సర్వీసులో మరణించిన అంగన్‌వాడి వర్కర్ల, హెల్పర్ల అంత్యక్రియలకు రూ.15 వేలు

**విజయవాడ, జనవరి 28,ప్రభాతవార్తప్రతినిధి:** సర్వీసులో ఉంటూ మరణించిన అంగన్వాడీ వర్కర్ల, హెల్పర్ల అంత్యక్రియలకు రూ.15 వేలు మంజూరు చేయడం ద్వారా ఆ పథకాన్ని పొడి గిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులను జారీ చేసింది. ఈ మేరకు రాష్ట్ర స్త్రీలు, పిల్లలు, వికలాంగులు సీనియర్ సిటిజన్ల శాఖ కార్యదర్శి ఎ.సూర్యకు మారి జి.ఓ.ఆర్టీ.నెం.9, తేది.28.01.2025 ను మంగళవారం జారీ చేశారు. మరణించిన అంగన్వాడీ వర్కర్ల, హెల్పర్లకు చెందిన చట్టబ ద్ధమైన వారసులకు ఈ మొత్తం సొమ్మును చెల్లించాలని ఆ ఉత్తర్వులలో పేర్కొనడం జరి గింది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని అనుసరించి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

# డిప్యూటీ మేయర్ కుర్చీకోసం తిరుపతిలో వైఎస్సార్సీ కార్పొరేటర్ల రసవత్తర రాజకీయం

### స్వతంత్రంగానే కొందరు కార్పొరేటర్లు

**తిరుపతి,జనవరి 28ప్రభాతవార్తప్రతినిధి:** ఆధ్యాత్మి కనగరం తిరుపతిలో తొలిసారిగా నగరపాలక సంస్థకు జరిగిన కౌన్సిల్ ఎన్నికల్లో వైసిపి నుండి గెలిచి నాలుగుసంవత్సరాలు పెత్తనం చలాయిం న కొందరు కార్పొరేటర్లు అధికారం మారడంతో కొత్తవాణి వినిపిస్తున్నారు. ఉన్న వైసిపి పార్టీలో ఇమడలేక కూటమి అధికారపార్టీల సరసన చేరేం దుకు ఉవ్విళ్ళూరుతున్నారు. అదిగో ..ఇదిగో వచ్చేస్తాం.. చేర్చుకోండి స్వామీ అని ప్రాధేయ పడుతున్నా చేర్చుకునేందుకు కూటమి పార్టీలు ససేమిరా అంటుండటంతో తమ వింతగాథ వినండహో అంటూ నిట్టూర్చుతుండటం ఇప్పుడు హాట్‌టాఫిక్‌గా మారింది. ఈ సమయంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటైన ఎని మిదినెలలకు ఖాళీగాఉన్న కార్పొరేషన్‌ల మే యర్లు, ఉపమేయర్లు, మున్సిపల్ ఛైర్మన్లు/ ఛైర్‌పర్సన్ల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. నెలాఖరులోపు ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేయాలని కలెక్టర్‌లకు ఆదేశాలందాయి. ఫిబ్రవరి 3న పరోక్షపద్ధతిలో తిరుపతిలో భూమన అభినయరెడ్డి రాజీనామాతో ఖాళీ అయిన డిప్యూటీ మేయర్‌ను ఎన్నుకోవాల్సి ఉంది. ఈ సమయంలో ఇప్పటికే తిరుపతి నగర పాలక కౌన్సిల్‌లో 50మంది కార్పొరేటర్లకుగాను 47మంది వైసిపి మద్దతుదారులే. పైగా ఒక టిడిపి కార్పొరేటర్ ఉన్నారు. ఒక స్థానానికి ఇప్పటికీ ఎన్నికలు జరగలేదు. మరొక వైసిపి కార్పొరేటర్ హఠాణ్మరణంతో ఏడాదిన్నరకాలంగా ఖాళీగానే ఉంది. ఈ దరిమిలా ప్రభుత్వం ఆలో చనకు తిరుపతి నగరపాలక కౌన్సిల్ రాజకీ యాలు నాటకీయపరిణామాలతో ఏం జరగ నుందనేది హాట్‌టాఫిక్‌గా మారింది. ప్రస్తుతం తిరుపతిలో కూటమిలో జనసేన ఎంఎల్ఏ ఉన్నారు. ఇప్పటికే కౌన్సిల్‌లో మేయర్ డాక్టర్ శిరీష,డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ వైసిపి జెండాపై గెలిచిన వారే. ఇంకా 45మంది కార్పొరేటర్లు వైసిపి మద్దతుదారులే. అయితే గత కొం తకాలంగా 10మంది వరకు వైసిపి ఉపమేయర్ ముద్రనారాయణ ,కార్పొరేటర్లు నరసింహాచారి, పొన్నాలచంద్ర, అనిల్, దొడ్డారెడ్డి ప్రవళిక ,కుడితి సుబ్రమణ్యం, కుమారి , నరేంద్రనాథ్ కూటమి పార్టీల్లో చేరేందుకు సిద్ధమయ్యారు. అయితే గత మూడునెలలుగా తమ మాటను కూటమి పార్టీల నేతలు బేఖాతర్ చేయడంతో ఇప్పుడు చేసేదిలేక పక్కచూపులు చూడటం, ఎంతకూ అనుమతిరాకుంటే స్వతంత్రంగానే మిగిలిపోయేందుకు కూడా సిద్ధమవుతున్నారు. మరీ ఫిబ్రవరి3వతేదీ జరగనున్న డిప్యూటీ మేయర్ ఎన్నికల్లో ఎవరిది పై చేయి అనేది వేచిచూడాల్సిందే.



# గత ఐదేళ్ల ఆర్థిక అరాచకంపై దర్యాప్తు జరిపించండి

### పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల



**విజయవాడ.జనవరి28,ప్రభాతవార్తప్రతినిధి:** గత ప్రభుత్వహయాం ఐదేళ్లలో జరిగిన ఆర్థిక అరా చకంపై వెంటనే ఉన్నతస్థాయి దర్యాప్తు జరి పించాలని ఏపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. మాజీ సీఎం జగన్ పాలనలో ఏం జరిగిందనేది ప్రజల ముందుంచాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని షర్మిల డిమాండ్ చేశారు. నిన్న సీఎం చంద్ర బాబు నీతి అయోగ్ నివేదిక వివరిస్తూ చేసిన కామెంట్స్ పై షర్మిల 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు. ఆ ట్వీట్‌లో ప్రభుత్వంపై, వైసీపీని ఉద్దేశించి షర్మిళ ఘాటుగా వ్యాఖ్యానించారు. ఏపీలో సూపర్ సిక్స్.. సూపర్ ఫ్లాప్ అయ్యా యన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలకు ఇక శుభం కార్డు పడ్డట్లేనన్నారు. సీఎం చంద్రబాబు నిన్నటి ప్రజెంటేషన్ ఇందుకు నిదర్శనమన్న షర్మిళ, నీతి ఆయోగ్ రిపోర్ట్ ముందుపెట్టి, డబ్బులుంటేనే పథకాలని నీతి సూక్తులు చెప్పడం తగదన్నారు. పథకాలకు ఆర్థిక వెసులుబాటు లేదని, గత ప్రభుత్వ ఆర్థిక విధ్వంసమే కారణమని, జగన్ ఆర్థిక ఘోరమే నిదర్శనమని చెప్పే సీఎం.. ఎన్నికల్లో హామీలు ఇచ్చే ముందు తెలియదా అంటూ ఆమె ప్రశ్నిం చారు. రాష్ట్రం అప్పుల్లో ఉందని, అప్పులు పుట్ట డంలేదని సాకులు వెతకడం మాని పథకాల అమలుపై దృష్టి పెట్టాలని ఆమె సూచించారు. కేంద్రంలో పెద్దన్న పాత్ర పోషించే మీరు.. రాష్ట్ర దీనస్థితిపై ప్రధాని మోడీని పట్టుబట్టండి. పథకా లకు కావాల్సిన నిధులు ఇవ్వాలని అడగాల న్నారు. నీతి ఆయోగ్ చెప్పినట్లుగా గత 5 ఏళ్ల వైసీపీ పాలనలో జరిగిన ఆర్థిక అరాచకంపై వెంటనే ఉన్నతస్థాయి దర్యాప్తు జరి పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఆదాయం ఏ కోటకు మళ్లిందో తేల్చండి.పథకాలకు కేంద్రం డబ్బులివ్వ కపోతే వెంటనే బీజేపీకి ఇచ్చిన మద్దతు ఉప సంహరించుకోవాలని షర్మిళ అన్నారు.

# డిజిటల్ అరెస్టు ముసుగులో కోట్లు దోచుకున్న ముఠా కటకటాల్లోకి



**తిరుపతి,జనవరి 28ప్రభాతవార్తప్రతినిధి:** డిజిటల్ అరెస్టు ముసుగులో అమాయకుల్ని మోసం చేస్తూ కోట్లుదోచుకున్న ముఠాను తిరుపతి జిల్లా పోలీసులు కటకటాల్లోకి పంపారు. ఆరుగురు ముద్దాయిలను అరెస్టుచేసి వారినుండి 32.5 లక్షల నగదు,141గ్రాముల బంగారు,8సెల్ ఫోన్ లు, 2ల్యాప్‌టాప్‌లు, 1సిమ్‌మాడ్యూల్, 8 రూటర్లు స్వాధీనం చేసుకున్నారు. అకౌంట్లోని బాధితురాలి 10లక్షల నగదుఫ్రీజ్ చేశారు. మం గళవారం తిరుపతి జిల్లా ఎస్పీ వి.హర్ష వర్ధన్‌రాజు, ఏఎస్పీలు వెంకట్రావు, రవి మనో హరాచారి, డిఎస్పీ శ్రీలత, సైబర్‌క్రైమ్‌వింగ్ సిఐ వినోద్‌కుమార్ ముద్దాయిలనుఅరెస్టు చేశారు. విశాఖపట్నం త్రినాధపురంకు చెందిన సింగం పల్లిగణేశ్, చిన్నవాల్తేరుకు చెందిన పాలకొల్లు రవికుమార్, కంచరపాళెంకు చెందిన యుల్లి జగదీష్, రామ్‌నగర్ శ్రీహరిపురంకు చెందిన పెంకి ఆనంద్ సంతోష్‌కుమార్, విశాఖపట్నం రూరల్ పెందుర్తికి చెందిన ఊటా అమర్‌ఆనంద్, కర్రివాసుదేవ్‌లు అరెస్టయ్యారు. సైబర్‌నేరాలపై, నేరస్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ హర్షవర్ధన్‌రాజు ప్రజలకు సూచించారు.

# వినియోగదారుడి ఖాతాకు డబ్బు బదలీ అయ్యేలా చూడండి

### అమెజాన్‌కు డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ సూచన



**విజయవాడ, జనవరి 28 ప్రభాతవార్త ప్రతినిధి:** అమెజాన్ గిఫ్ట్ కార్డులో పెట్టిన డబ్బు గడువు మీరినా తిరిగి రాకపోవడంపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఎక్స్ వేదికగా మరోసారి స్పందించారు. గడువు తీరిన వెంటనే వినియోగదారుడి ఖాతాకు డబ్బులు బదిలీ అయ్యేలా చూడాలని అమెజాన్‌కు తెలిపారు. అమెజాన్ ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకోవా లన్నారు.పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఇలాంటి సమస్యకు సులభమైన పరిష్కారం ఇవ్వాలని అమెజాన్ ను ఆయన కోరారు. అమెజాన్ గిఫ్ట్ కార్డులో డబ్బులను ఉంచేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. మీ కార్డ్ లేదా యూపీఐ సమా చారాన్ని నమోదు, లావాదేవీలు సరి చూసు కోవాలని వెల్లడిం చారు. గడువు ముగిసిన గిఫ్ట్ కార్ట్ నుంచి బ్యాలెన్స్‌కు రికవరీ చేసేటప్పుడు వినియోగదారులు తప్పనిసరిగా కస్టమర్ కేర్ సేవలను సంప్రదించాలని పేర్కొ న్నారు. వారికి పరిస్థితిని వివ రించి, సరళమైన ప్రక్రియ ద్వారా ముందుకు వెళ్లాలని డిప్యూటీ సీఎం పవన్ అన్నారు. అయితే ఉపయో గించని గిఫ్ట్ వోచర్లలోని డబ్బులు సోర్స్ ఖాతాకు లేదా లింక్ చేయబడిన బ్యాంక్ అకౌంట్లలోకి ఎందుకు బదిలీ చేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాన్ ప్రశ్నించారు. ఇలా చేస్తే సమయాన్ని ఆదా చేయడంతో పాటు కస్టమర్లు వారి గిఫ్ట్ వోచర్ డబ్బులు కోల్పో కుండా నిరోధిస్తుం దన్నారు. ఈ కామర్ ప్లాట్ ఫారమ్‌లు తప్పని సరిగా సరళత, పారదర్శక తంగా ఈక్విటీని ప్రోత్సహించాలని ఆయన సూచించారు. మిలియన్ల మంది కస్టమర్లలో ఈ విదానం వల్ల నమ్మకం పెరుగుతుందన్నారు. వినియోగ దారులు ఎదుర్కొంటున్న ఈ సమస్య కు సులభమైన పరిష్కారాన్ని అమెజాన్ అన్వే షించాలని డిప్యూటీ సీఎం పవన్ కోరారు.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
NIT No.222 to 228/2024-25, ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన తేది: 24.01.2025
(R&B) డివిజన్‌లో రూ.11.19 లక్షల మొత్తానికి 7 పనుల కొరకు ఆన్‌లైన్ టెండర్లు కోరబడుతున్నవి. ఆన్‌లైన్ బిడ్స్ జారీ కొరకు తేది: 01.02.2025న మ.3.00 గం. ఆన్ బిడ్స్ దాఖలుకు చివరి తేది: 01.02.2025 నుండి 10.02.2025 మ.3.30 గం. వరకు. తదుపరి వివరాలు ఇ-మార్కెట్ ప్లేస్ http://www.apeprocurement.gov.in వద్ద చూడవచ్చును.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, (R&B) డివిజన్, అనకాపల్లి
DIPR.No.15251/CL/Advt/1/1/2022-23, తేది: 28.01.2025



భూసేకరణ చట్టం, 2013 లోని సెక్షన్ 93(1) ప్రకారం
(ఉపసంహరణం)

భూసేకరణ చట్టం,2013 లోని సెక్షన్ 93 లోని సబ్-సెక్షన్(1) ప్రకారం, తూర్పు గోదావరి జిల్లా, గోకవరం మండలం, గోకవరం గ్రామంలో దిగువ పేర్కొన్న షెడ్యూల్ లోని అసైన్డ్ భూమికి సంబంధించి భూసేకరణ ప్రకియలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇందుమూలంగా ఉపసంహరించుకుంటుంది. ఆర్.ఎస్. నెం.381/3ఎ, 2018, భూసేకరణ, పునరావాసం, పునః స్థాపనలో నిష్పాక్షిక నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత చట్టం (2018 లోని 22వ చట్టం) ద్వారా సవరించబడిన 2013, భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలో నిష్పాక్షిక నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత చట్టం (2013 లోని 30వ చట్టం) సెక్షన్ 11(1) క్రింద శ్రీయుత స్పెషల్ కలెక్టర్(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారి రిఫరెన్స్ నెం. బి1/25/2020, తేది.09.06.2020 ద్వారా ఫారం-సి ప్రకటన ద్వారా పబ్లిక్ నోటీసులో నోటిపై చేయబడిన విస్తీర్ణం య.1.00సెంట్లు, రెండు రోజువారీ వార్తా పత్రికలలో ప్రచురించబడింది మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసాధారణ గెజిట్ నెం. పి.ఐ.పి/14/2020, తేది.09.06.2020లో ప్రచురించబడింది ప్రజా ప్రయోజనం కొరకు అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణం వలన దేవీపట్నం మండలం,పూడిపల్లి గ్రామంలో ఇళ్ళుకట్టడములు కోల్పోయిన నిర్వాసితులకు పునరావాస / కాలనీ నిర్మాణం కొరకు భూమి స్థలసేకరణనిమిత్తం.

సదరు డి-పట్టా భూమిని అసలు అసైనీదారు తన జీవితకాలంలో శ్రీమతి గండి భ్రమరాంభకు విక్రయించాడు. శ్రీమతి కొట్టేటి మహాలక్ష్మి ఫిర్యాదు (అసలు అసైనీ భార్య)మేరకు, శ్రీయుత జాయింట్ కలెక్టర్, తూర్పుగోదావరి, రాజమహేంద్రవరం వారు అసలు అసైనీ/వారసురాలైన శ్రీమతి కొట్టేటి మహాలక్ష్మికి సదరు డి-పట్టా భూమిని చట్టపరమైన భూమినిగా పునరుద్ధరిస్తు ఉత్తర్వులు జారీ చేసినారు. అందువల్ల, గోకవరం గ్రామం మరియు మండలం లోని సర్వే నెం.1/381ఎ లో విస్తీర్ణం ఎ.1.00సెంట్లుకు శ్రీమతి గండి భ్రమరాంభ (భర్త) సత్యనారాయణలను వారి పేరున నోటిపై చేసిన భూసేకరణ ప్రకియలను ఉపసంహరించబడ్డాయి.

షెడ్యూలు

జిల్లా: తూర్పు గోదావరి మండలం : గోకవరం గ్రామం : గోకవరం

| క్రసం. | సర్వే నెం సబ్ డివిజన్ నెం | పూర్తి విస్తీర్ణం ఎకరాలు | భూ సేకరణకు సేకరించిన విస్తీర్ణం ఎకరాలు | భూ స్వభావం | యజమాని / పట్టాదారుని పేరు లేదా అనుభవదారుని పేరు | దిక్కులువివరములు | | | | భూమి పై వున్న భవనములు లేదా మొక్కలు లేదా ఇతరములు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | ఉత్తరం | తూర్పు | దక్షిణం | పడమర | |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | | | | 8 |
| 1 | 381-3ఎ | 4.99 | 1.00 | ప్రసంజ. | గండి భ్రమరాంబ సత్యనారాయణ(భర్త) .యు)1.00( | స .నెం. 382 | స .నెం. 384 | స .నెం. 381-3B | స .నెం. 380 | జీడిమామిడి 26- పామాయిల్2- ఉసిరి 1- వేప4- టేకు4- |
| | మొత్తం | 4.99 | 1.00 | | | | | | | |

భూసేకరణాధికారి మరియు
స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూసే) FAC,
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు,
ఎల్.ఎమ్.సి-1, రాజమహేంద్రవరం.

29-1Pg6exHMNWJQE.qxdO/P:29-1Pg6exHMNWJQE.qxd 1/1/02 6:47 AM Page 1





మంగళవారం వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

## యువత క్రీడల్లో రాణించాలి: మంత్రి రాంప్రసాద్ రెడ్డి

**లక్కిరెడ్డిపల్లె, జనవరి 28, ప్రభాతవార్త:** యువత క్రీడల్లో రాణించాలని రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం లక్కిరెడ్డిపల్లె మండలంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని ప్రతి ఒక్కరు క్రీడలలో పాల్గొని తమ శరీర దారుఢ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. మండల మైనారిటీ నాయకులు ఆర్తీఫుల్లా ఆధ్వర్యంలో ఈ నెల 28,29,30 తేదీలు మూడు రోజులపాటు జరిగే ఈ టోర్నమెంట్లో లక్కిరెడ్డిపల్లె, రామాపురం, గాలివీడు, చక్రాయపేట, మండలాలలోని క్రీడాకారులు పాల్గొంటున్నారని ఈ పోటీలలో ఓడిన వారు నిరుత్సాహం చెందకుండా రాబోయే క్రీడలలో గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్లాలన్నారు. బాస్ వాలీబాల్ టోర్నమెంట్‌లో మొదటి బహుమతిగా 25000, రెండవ బహుమతి 15000, మూడవ బహుమతి 7000 విజేతలకు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ టోర్నమెంట్లో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ప్రశాంత వాతావరణంలో టోర్నమెంట్ను విజయవంతంగా పూర్తి చేయాలని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల యువ నాయకులు మదన్ మోహన్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గాజుల ఖదర్ భాష, ఎర్రగుడి చంద్ర శేఖర్‌రెడ్డి, మాజీ జడ్పిటిసి రెడ్డేయ్య యాదవ్, కాంట్రాక్టర్ యాగంటి పాపయ్య, బీజేపీ మండల అధ్యక్షుడు కొండూరు వెంకట్రామ రాజు, రాజంపేట డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి షఫీ నాయక్, బాబుల్ రెడ్డి, మాజీ సర్పంచ్ దేవానంద రెడ్డి, సిద్దాక వెంకట్రామిరెడ్డి, జనార్దన్ రెడ్డి, నస్రుద్దీన్, మసూద్, మల్లి, అన్వర్, బషీర్, కావలి ఆంజనేయులు, జనార్దన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో గరిష్ట డిమాండ్ 260 మిలియన్ యూనిట్లు

### ఇంధనశాఖ అంచనా

**విజయవాడ జనవరి 28 ప్రభాతవార్త ప్రతినిధి:** వేసవిలో గరిష్ఠ విద్యుత్ డిమాండ్ 260 మిలియన్ యూనిట్లకు చేరే అవకాశం ఉందని ఇంధన శాఖ అంచనా వేసింది. ఇందుకు అవసరమైన విద్యుత్‌లో అధికశాతాన్ని ఏపీ జెన్‌కో నుంచి తీసుకునేలా ప్రణాళిక రూపొందించింది. ముందస్తు ప్రణాళికతో ఆలోచించి విద్యుత్‌ను సమకూర్చుకోవడానికి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అధికారులను ఆదేశించారు. సోమవారం క్యాంపు కార్యాలయంలో ఇంధన శాఖ అధికారులతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా విజయానంద్ మాట్లాడుతూ వేసవిలో విద్యుత్ పీక్ డిమాండ్ 13700 మెగావాట్లుగా ఉండే అవకాశం ఉంది. అందుకు అనుగుణంగా జెన్‌కో థర్మల్ విద్యుదుత్పత్తి కోసం అవసరమైన బొగ్గు కొనుగోలు రవాణా అంశాల్లో సహకరిస్తాం. ప్రజలపై విద్యుత్ కొనుగోలు భారం పడకుండా స్వల్పకాలిక ఒప్పందాలు కుదుర్చుకునేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలి. ఈ నెల 25న ఏపీ జెన్‌కో రికార్డు స్థాయిలో 5250 మెగావాట్ల విద్యుదుత్పత్తి చేసింది అని పేర్కొన్నారు.

## కర్పూరి ఠాకూర్ స్ఫూర్తితో బిసిలు రాజ్యాధికారం చేజిక్కించుకోవాలి

### మాజీ డిజిపి, బిఎస్పీ ఎపి కోఆర్డినేటర్ పూర్ణచందర్ రావు



మంగళవారం హైదరాబాద్‌లో కర్పూరి ఠాకూర్ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న పూర్ణచందర్‌రావు, సంగెం సూర్యారావు, పల్లె సత్యం, బ్రహ్మయ్య తదితరులు

**హైదరాబాద్, జనవరి 28,ప్రభాతవార్త:** స్వతంత్ర భారత దేశ చరిత్రలో భారతరత్న బిరుదాంకితులు కర్పూరి ఠాకూర్ లాంటి మహోన్నత వ్యక్తులు చాలా అరుదని, అసలు అంతటి ఉన్నతభావాలు, పోరాటపటిమ ఉన్న వ్యక్తి ఉండడం కులాధిపత్య రాజకీయాల్లో పైకి రావడం ఆశ్చర్యమని ఆయన స్ఫూర్తితో తెలుగు రాష్ట్రాల్లో బహుజన రాజ్యాధికారం సాధించుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ ఏపీ కోఆర్డినేటర్, రిటైర్డ్ డీజీపీ డా జుజ్జవరపు పూర్ణచందర్‌రావు అభిప్రాయపడ్డారు. ఈమేరకు మంగళవారం హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో బీసీ టైమ్స్ – బీసీ సమాజ్ సంయుక్తంగా నిర్వహించిన కర్పూరి ఠాకూర్ జయంతి, పుస్తకావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పూర్ణచందర్‌రావు మాట్లాడుతూ బీసీలకు రాజ్యాధికారం, రాజకీయ ప్రాతినిధ్యం కోసం కర్పూరి ఠాకూర్‌ను స్ఫూర్తిగా తీసుకుని పోరాడాలన్నారు. కేవలం కొన్ని కులాల చేతిలో చిక్కిన అధికారాన్ని బీసీలకు ఇవ్వకుండా జరుగుతున్న కుట్రలపై బీసీ సమాజం మేలుకోవాలన్నారు. కేవలం కొన్ని కొన్ని అవార్డులు మనకు ఇచ్చేసి అధికారం అగ్రకులాల చేతులో ఉంచుకునే పద్ధతి మారాలన్నారు. ఈసందర్భంగా అగ్రకులాల పాలకులకు ఇదే హెచ్చరిక, అణగారిన కులాలకు అధికారం పంచండి, లేకపోతే వారి తిరుగుబాటు తట్టుకోలేరు అని పేర్కొన్నారు. 50 శాతం ఉన్న బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వాలంటే సవాలక్ష షరతులు పెట్టె సర్కారు అగ్రకులాలకు మాత్రం పది శాతం ఎంతో సులువుగా ఇచ్చేసారని మండిపడ్డారు. ఇటువంటి విధానాలు మారాలంటే బీసీలు అధికారం చేజిక్కించుకోవాలని రాజ్యాంగాన్ని కుళ్ళబొడిచే శక్తులను అడ్డుకోవాలంటే బీసీల సంఖ్య అసెంబ్లీల్లో పెరగాన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లో రెడ్డి, కమ్మ, వెలమలు వెనకుండి కుల రాజ్యాంగాలను నడుపుతున్నారని మండిడప్డారు. ఈ కార్యక్రమంలో బిసి సమాజ్ అధ్యక్షులు సంగెం సూర్యారావు, పల్లె సత్యం వంశరాజ్, అన్నవరపు బ్రహ్మయ్య, సత్యనారాయణ, సుబ్బయ్య, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్సీ గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన 'యువగళం'

### తాడేపల్లిలో కూర్చుంటే పరిశ్రమలు రావు: ఎమ్మెల్యే పరిటాల సునీత



**అనంతపురం, జనవరి 28, ప్రభాతవార్త బ్యూరో:** సరిగ్గా రెండేళ్ల క్రితం నారాలోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర వైసీపీ గుండెల్లో రైళ్లు పరిగెత్తించిందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఆయన పాదయాత్ర చేపట్టిన రోజే వైసీపీ ఓటమి ఖాయమైందన్నారు. యువగళంకి రెండేళ్లు పూర్తైన సందర్భంగా ఆమె అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అరాచకాలతో.. అంతటా భయం, ఆందోళన కమ్ముకున్న సమయంలో యువగళం పాదయాత్ర అందరిలో ధైర్యం నింపిందన్నారు. 2023 జనవరి27న ప్రారంభమైన యువగళం పాదయాత్ర రాష్ట్ర రాజకీయాల్లో విప్లవాత్మక మార్పుకు నాంది పలికిందన్నారు. 226 రోజుల్లో 3,132 కిలోమీటర్లు, 2,097 గ్రామాల్లో ప్రజలను నేరుగా కలిశారన్నారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా, అప్పటి ప్రభుత్వం ఇబ్బందులు సృష్టించినా.. జనమే బలమై, తన పాదయాత్రను జైత్ర యాత్రగా సాగించారు. మొత్తం 97 నియోజ కవర్గాల్లో పాదయాత్ర కొనసాగగా, 90చోట్ల టీడీపీ విజయం సాధించిందని గుర్తు చేశారు. రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గంలో సుమారు 9రోజుల పాటు పాదయాత్ర సాగిందన్నారు. అప్పుడు ఈ రెండు ప్రాంతాల్లో జరుగుతున్న అరాచకాల్ని, ప్రకాష్ రెడ్డి సోదరుల అక్రమాలపై గళమెత్తారన్నారు. జాకీ పరిశ్రమ వెనక్కు వెళ్లిపోవడం, మట్టి మాఫియా గురించి ఆయన చేసిన ప్రసంగాలు ప్రజల్ని ఎంతో ఆలోచింప జేశాయన్నారు. ఒక్క జూమ్ కాల్‌తోనే ఆర్సెలార్ మిట్టల్ అండ్ నిస్సాన స్టీలు కంపెనీతో మాట్లాడి రాష్ట్రానికి రూ.1.46 లక్షల కోట్ల పెట్టుబడులను తీసుకొచ్చిన ఘనత నారా లోకేష్‌కు దక్కిందన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ పడుతున్న తపన చూస్తుంటే.. రాష్ట్రానికి బంగారు భవిషత్ కళ్ల ముందే కనిపిస్తోందని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు.

## టెన్త్‌లో నూరుశాతం ఫలితాలు సాధించాలి: మంత్రి సవిత



మంగళవారం మంత్రి సవితను సత్కరిస్తున్నన ఎంజేపీ గురుకుల పాఠశాల ఉద్యోగుల అసోసియేషన్ ప్రతినిధులు

**విజయవాడ.జనవరి 28,ప్రభాతవార్తప్రతినిధి:** వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలల విద్యార్థులు ఈ ఏడాది పదవ తరగతి ఫలితాల్లో అద్భుతాలు సాధించాలని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ఆదేశించారు. కార్పొరేట్‌కు ధీటుగా రాబోయే పదో తరగతి పరీక్షల్లో వంద శాతం ఫలితాలు సాధించాలన్నారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో మంత్రి సవితను ఎంజేపీ గురుకుల పాఠశాల ఉద్యోగుల అసోసియేషన్ ప్రతినిధులు కలిశారు. పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొచ్చి, వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సవిత స్పందిస్తూ, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాబోయే పదో తరగతి పరీక్షలను దృష్టిలో పెట్టుకుని విద్యార్థుల సన్నద్ధతతోపాటు అన్ని సబ్జెక్టుల్లోనూ పాఠాలు రివిజన్ ప్రారంభమైందా? అని అడిగి తెలుసుకున్నారు. రాబోయే నెల రోజుల ఎంతో కీలకమని, విద్యార్థుల విద్యా ప్రగతిపై అధ్యాపకులకు ఇప్పటికే ఒక అవగాహన కలిగి ఉంటాలని, సబ్జెక్టుల వారీగా వెనుకబడిన విద్యార్థులను గుర్తించి, ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. పరీక్షల పేరుతో మానసిక ఒత్తిడికి గురి చేయొద్దన్నారు. సీఎం చంద్రబాబునాయుడు ఎంజేపీ స్కూళ్లు, హాస్టళ్ల విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారన్నారు. గత ప్రభుత్వం పెట్టిన అన్ని రకాల బకాయిలు చెల్లించిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంజేపీ గురుకుల పాఠశాల ఉద్యోగుల అసోసియేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశ ఆరోగ్యాన్ని దెబ్బతీసిన హరిత విప్లవం

### ప్రస్తుత విధానాలతో రూ.14లక్షల కోట్లు విదేశాలకు

### ప్రకృతి వ్యవసాయం ఇక సుభాష్ పాలేకర్ క్రిషిగా నామకరణం

### రైతు సదస్సులో పద్మశ్రీ సుభాష్ పాలేకర్

**తిరుపతి విద్య, జనవరి 28 ప్రభాత వార్త:** దిగుబడి పెంచడమే లక్ష్యంగా ఏర్పడిన హరిత విప్లవం భారత దేశ ఆరోగ్యాన్ని దెబ్బతీసిందని వ్యవసాయ శాస్త్ర వేత్త, పద్మశ్రీ సుభాష్ పాలేకర్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఎస్వీయూ శ్రీనివాస ఆడిటోరియంలో సుభాష్ పాలేకర్ క్రిషి వ్యవసాయ విధానంపై జరిగిన రైతు జాతీయ అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ హరిత విప్లవంతో రసాయన, క్రిమిసంహార మందులు వ్యవసాయ ఉత్పత్తుల ద్వారా మానవాళిని చేరి శరీరాన్ని దహించి వేస్తోందన్నారు. వ్యవసాయ విధానాలకు ఉపయోగించే పనిముట్ల నుంచి ట్రాక్టర్లు,ఇతర వ్యవసాయ యంత్రాల లావాదేవీలతో ఒక గ్రామం నుంచి సరాసరి రెండు కోట్లు చొప్పున ఏడాదికి భారతదేశం నుంచి 14 లక్షలు కోట్లు విదేశాలకు వెళుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. జన్యుపరమైన వంగడాల వలన వాతావరణంలో నైట్రోజన్ పెరిగి, ఆక్సిజన్‌తో సమ్మిళితమై గ్రీన్ హౌస్ ఎఫెక్ట్ ఏర్పడతుండటం బాధాకరమన్నారు. దీంతో వాతావరణంలో పెను మార్పులు సంభవించి వరదలకు,కరువు కాటకాలకు కారణమ వుతుందన్నారు. కలుషితవాయువులు ఓజోన్ పొరను దెబ్బతీసి, ఓజోన్ రంధ్రాల ద్వారా అల్ట్రా వైలెట్ కిరణాలు వ్యవసాయ ఉత్పత్తిలలో సత్తువని నాశనం చేస్తున్నాయని చెప్పారు. దీనికి పరిష్కారం మూడు లేయర్లు,అయిదు లేయర్ల పంట విధానం,గో ఆధారిత పాంచగవ్య సహజ ఎరువుల వాడకమే శరణ్యమన్నారు. క్రిమి సంహారక ఎరువుల వాడకాన్ని తగ్గించి, వాతావరణం కలుషితాన్ని కట్టడి చేస్తూ,విదేశీ వ్యవసాయ పనిముట్ల వాడకాన్ని తగ్గిస్తూ,ఉపాధి అవకాశాలను కల్పిస్తూ, విదేశీ మారక ద్రవ్య విలువలు పెంచేందుకు ఎస్పీకే పద్ధతులు ఉత్తమమైందన్నారు. అనంతరం సదస్సుకు హాజరైన రైతులు ప్రకృతి వ్యవసాయాన్ని ఇక నుంచి సుభాష్ పాలేకర్ కృషి వ్యవసాయంగా నామకరణం చేస్తూ పెద్ద ఎత్తున నినదించారు. ఈ కార్యక్రమంలో వీసీ అప్పారావు, ఎమ్మెల్యే మురళీ మోహన్, శ్యాప్ చైర్మన్ రవినాయుడు, రిజిస్ట్రార్ భూపతినాయుడు, ఆర్గనైజర్ డాక్టర్ పత్తిపాటి హరికృష్ణ, సేవ్ సంస్థ ప్రతినిధి విజయ రామ్, ప్రిన్సిపాల్స్ సుధారాణి, శ్రీనివాస్, నరసయ్య, వోర్డ్ ప్రతినిధి గంగాధరం, సుమారు వెయ్యి మంది రైతులు పాల్గొన్నారు.



మంగళవారం జరిగిన రైతు సదస్సులో మాట్లాడుతున్న పద్మశ్రీ సుభాష్ పాలేకర్

## ప్రధాని మోడీతోనే ఒబిసిలకు న్యాయం

### ఎపి బిసి సంఘం రాష్ట్రాధ్యక్షుడు డా.ఎన్.మారేష్

**విజయవాడ, జనవరి 28, ప్రభాతవార్త :** స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలైనా రిజర్వేషన్లు లేకపోవడంతో రాజ్యాధికారానికి దూరంగా వున్న బిసిలకు ప్రపంచ దేశాల్లోనే బలమైన నేతగా నిలిచిన ప్రధాని నరేంద్ర మోదీ తోనే ఓబిసిలకు న్యాయం సాధ్యపడుతుందని బిజెపి రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య అన్నారు. మంగళవారం ఆంధ్రప్రదేశ్ బిసి సంఘం ఆధ్వర్యంలో ఏపి బిసి సంఘం రాష్ట్రాధ్యక్షుడు, ఏపి స్టేట్ బిసి కమీషన్ మెంబర్ డా ఎన్ మారేష్ సభాధ్యక్షతన విజయవాడలో జరిగిన బిసి కుల సంఘాల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన ప్రసంగిస్తూ బిసి బిల్లు సాధించడానికి ఇదే సరైన సమయమని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటి సిఎం పవన్‌కళ్యాణ్ లు ఓబిసిల డిమాండ్లపై కేంద్రాన్ని ఒప్పించి పార్లమెంటులో బిసి బిల్లు పెట్టాలని కోరారు. ప్రధాని నరేంద్ర మోదీ పదవీకాలంలోనే బిసిలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ ప్రతి ఒక్కరు గల్లి నుండి ఢిల్లీ స్థాయి వరకు ఉద్యమించాలన్నారు. టిడిపి ఎంపి బీద మస్తాన్‌రావ్ మాట్లాడుతూ కేంద్రంలో నిర్ణయాత్మక శక్తిగా వున్న సిఎం చంద్రబాబు నాయుడు తో, డిప్యూటి సిఎం పవన్‌కళ్యాణ్‌తోనూ ఓబిసి సంఘాల సమావేశం ఏర్పాటు చేసి బిసిల డిమాండ్లను చర్చించి పార్లమెంట్లో బిసి బిల్లు సాధనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎన్‌టిఆర్‌జిల్లా జనసేన అధ్యక్షుడు సామినేని ఉదయభాను మాట్లాడుతూ ఓబిసిల డిమాండ్లకు జనసేన సంపూర్ణమద్దతుందన్నారు. సభాధ్యక్షుడు డా ఎన్ మారేష్ ప్రసంగిస్తూ రాష్ట్రం ప్రస్తుతమున్న ఆర్థికలోటున్న పరిస్థితుల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రానికిఆక్సిజన్ లాంటి వారని ఆయన చొరవ తీసుకుని బిసి బిల్లు పార్లమెంట్లో పెట్టేల కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా కుల సంఘాల నేతలు తమ కులాల్లో ఎదురవుతున్న పలు సమస్యలను ప్రస్తావించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ చిత్రపటానికి కుల సంఘాల నేతలు పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో సంఘ నేతలు టి అర్జునరావు, జక్కా శ్రీనివాస యాదవ్, కోసూరి ప్రహ్లాద్, దేరంగుల నాని, బెజవాడ గణేష్, దాసరి శ్యాంసుందర్ శేషు, పీతాని ప్రసాద్, నూకాలమ్మ, రత్నప్రసాద్, అబ్దుల్ కలాం, మద్దులూరు సుభాష్ యాదవ్ తదితర కుల సంఘాల నేతలు పాల్గొన్నారు.



మంగళవారం విజయవాడలో ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బిసి సంఘాల నేతలు

## ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.10లక్షల విరాళం



ముఖ్యమంత్రి చంద్రబాబుకు రూ.10 లక్షల విరాళం అందిస్తున్న ఆల్ ఇండియా బీఎస్ఎన్ఎల్ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు

**విజయవాడ.జనవరి28,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి సహాయ నిధికి ఆల్ ఇండియా బీఎస్ఎన్ఎల్ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు రూ.10లక్షల విరాళం ఇచ్చారు. విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ నేతృత్వంలో సీఎం చంద్రబాబును ఉండవల్లి నివాసంలో కలిసి రూ.10,46,169చెక్కును అందించారు. సీఎంకు చెక్కును అందజేసిన వారిలో అసోసి యేషన్ ప్రతినిధులు డి.గోపాలకృష్ణ, వరప్రసాద్, తదితరులు ఉన్నారు. గతేడాది విజయవాడలో వచ్చిన వరదల కారణంగా సర్వం కోల్పోయిన బాధితులను ఆదుకునేందుకు తమవంతుగా విరాళంగా ఇచ్చినట్లు వారు తెలిపారు. ఆల్ ఇండియా బీఎస్ఎన్ఎల్ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రకృతి వైపరీత్యాల సమయంలో బాధ్యతాయుతంగా సహాయక కార్యక్రమాలను అందిస్తుందని వివరించారు.

## మన జీవితం ఇతరుల కోసమే: ఎఎఫ్ ఎకాలజీ సెంటర్ డైరెక్టర్ మల్లారెడ్డి

**వై.వి.మల్లారెడ్డిని ఘనంగా సన్మానించిన ఆర్‌డిటి ముఖ్యులు అన్నే ఫెర్రర్, మాంఛో ఫెర్రర్, విశాలా ఫెర్రర్**

**అనంతపురం, జనవరి 28 ప్రభాతవార్త బ్యూరో :** మన జీవితం ఇతరుల కోసం జీవించడానికే అని ఆర్‌డిటి వ్యవస్థాపకులు మాంఛో ఫెర్రర్ ఎప్పుడూ చెబుతుండేవారని వారి ఆశయాలు ఆలోచనల మేరకు పనిచేస్తూ సమాజాభివృద్ధికి కృషి చేశానని ఎఎఫ్ ఎకాలజీ సెంటర్ డైరెక్టర్ వై.వి.మల్లారెడ్డి వెల్లడించారు. ఫాదర్ ఫెర్రర్ కుటుంబం తనకు ఎంతగానో అండగా నిలబడ్డారని జీవించాలనే తపన ఫెర్రర్ వల్లే లభ్యమైందని ఆయన వెల్లడించారు. స్వచ్ఛంద సంస్థల్లో పనిచేసి 50 ఏళ్ళు పూర్తయిన సందర్భంగా ఆర్‌డిటి, ఎఎఫ్ ఎకాలజీ సంస్థలు సంయుక్తంగా మంగళవారం రాత్రి స్థానిక పంగల్‌రోడ్డు లోని ఆర్‌డిటి స్కూల్‌లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. వై.వి.మల్లారెడ్డి గత 50 ఏళ్ళలో స్వచ్ఛంద సంస్థల తరపున చేసిన సేవలు, అభివృద్ధి కార్యక్రమాలను గుర్తు చేస్తూ ప్రముఖ వ్యక్తులు రాసిన ఒక పుస్తకాన్ని ఈ సందర్భంగా ఆర్‌డిటి వ్యవస్థాపకుల్లో ఒకరైన అన్నే ఫెర్రర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఓ ప్రధాన దినపత్రిక ప్రధాన సంపాదకులు నాగేశ్వరరావు, ఆర్‌డిటి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు మాంఛో ఫెర్రర్, విశాలా ఫెర్రర్, ఎపి మహిళాభివృద్ధి సొసైటీ వ్యవస్థాపకులు జి.ఎస్.రెడ్డి, స్వచ్ఛంద సంస్థల్లో పనిచేస్తున్న విదేశీ ప్రతినిధులు పాండ్స్, పీటర్, కదలిక ఎడిటర్ ఇమాం తదితరులు పాల్గొన్నారు. ఆర్‌డిటి స్కూల్ ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున వివిధ ఎన్‌జీఓ ప్రతినిధులు, అభిమానులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎ ఎఫ్ ఎకాలజీ సెంటర్ డైరెక్టర్ వై.వి.మల్లారెడ్డి మాట్లాడుతూ చాలా మంది జీవించడం అన్నది సంపాదించడానికి, పిల్లలకు ఆస్తులను కూడబెట్టడం లాంటిదని అనుకుంటుంటారు. అయితే మన జీవితం ఇతరుల కోసజం జీవించడానికే అని ఫాదర్ ఫెర్రర్ చెప్పడంతో పాటు ఆచరణలో చేసి చూపిపంచారన్నారు. ఫాదర్ ఫెర్రర్ వల్లే నాలో మానవత్వం మొగ్గ తొడిగిందన్నారు. ఫాదర్ ఫెర్రర్‌తో కలసి వై.వి.మల్లారెడ్డి, డోరిన్‌రెడ్డి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారని సంస్థ ప్రగతికి కృషి చేశారని ఒక కుటుంబంలా మెలిగామని జిల్లాలో మల్లారెడ్డి సేవలు అభినందనీయమని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మానవతా రక్తదాతల బృందం కన్వీనర్ అమర్‌నాథరెడ్డి, ఎస్.ఎం.భాషా, డాక్టర్ గేయానంద్, డాక్టర్ ప్రసూన, డాక్టర్ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## అరకు పండుగ నిర్వహణ కోసం రూ.కోటి విడుదల

**విజయవాడ.జనవరి28,ప్రభాతవార్తప్రతినిధి:** అరకు వెళ్లే పర్యాటకులకు ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అరకులో గిరిజన పండుగ చలి నిర్వహణ కోసం రూ.కోటి మంజూరు చేస్తూ పర్యాటక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. జనవరి 31 నుంచి ఫిబ్రవరి 2 తేదీ వరకూ అరకు గిరిజన పండుగ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించింది. శీతా కాలంలో మంచు మెలి ముసుగు అరకుకు కొత్త సొగసులు పంచుతుంది. ప్రకృతి అందాలను చూడటానికి పర్యాటకులు ఎక్కడెక్కడి నుంచో వస్తుంటారు. శీతాకాలంలో అరకు లోయ అందాలు కనువిందు చూస్తుంటాయి. అయితే వీటిని చూసి సందర్శకులు మైమరిచిపోతుంటారు. అలాంటి వారి కోసం ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఐదేళ్ల తర్వాత మళ్లీ అరకు ఉత్సవ్ నిర్వహించడానికి ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. అరకు ఉత్సవ్ 2025 పేరిట ఇప్పటికే ప్రభుత్వం ఏర్పాట్లు చేపట్టింది. అరకులో చలి పండుగతో పాటు ఫిబ్రవరి 23 తేదీ నుంచి 25 తేదీ వరకూ మారేడుమిల్లిలో పర్యాటక కార్యక్రమాలు నిర్వహించేందుకు అల్లూరి జిల్లా కలెక్టర్ అనుమతి కోరారు. ఈ మేరకు అరకు గిరిజన పండుగ నిర్వహించేందుకు అనుమతి ఇస్తూ ప్రభుత్వం కోటి రూపాయలు మంజూరు చేసింది. పులికాట్ సరస్సుకు వచ్చే ఫ్లెమింగో పక్షుల సందర్శన కోసం ప్రతి ఏడాది నిర్వహించే ఫ్లెమింగో ఫెస్టివల్ కోసం కూడా రూ.కోటి మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

## వరదల కారణంగా దెబ్బతిన్న ఆటోలకు రూ.20వేలకు పరిహారం పెంపు

**విజయవాడ.జనవరి28,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలో 2024 ఆగస్టు సెప్టెంబర్ నెలల్లో వచ్చిన వరదల కారణంగా దెబ్బతిన్న ఆటోలకు పరిహారాన్ని ప్రభుత్వం పెంచింది. వరదనీటిలో మునిగి పాడైన ఆటోలకు రూ.10 వేల నుంచి 20 వేలకు పరిహారం పెంచింది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు పరిహారం పెంచుతూ రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోదియా ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో దెబ్బతిన్న ఆటో రిక్షాలకు 10 వేలు చెల్లించాలని నిర్ణయించారు. ఉదారంగా వ్యవహరించాలని సీఎం చంద్రబాబు సూచనల మేరకు పరిహారం 20 వేల చొప్పున పెంచుతూ ఆదేశాలు జారీ చేశారు. ఎన్డీఆర్ఎఫ్ నిబంధనల మేరకు 5000 రూపాయలు మాత్రమే పరిహారం ఇవ్వాల్సి ఉంది. నిబంధనలు పక్కన పెట్టి బాధితుల పట్ల ఉదారంగా వ్యవహరించాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు ఇచ్చారు. దీంతో ఒక్కో ఆటో రిక్షాకు పరిహారాన్ని 20 వేలకు పెంపుదల చేస్తూ రెవెన్యూ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

## తులసి బాబును ప్రశ్నిస్తున్న పోలీసులు

### మిగిలిన ఐదుగురు ఎవరు..? పోలీసులతో గొడవపడే ధైర్యం ఎక్కడిదంటూ విచారణ

**ఒంగోలు, ప్రభాతవార్త:** డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణమరాజుపై కస్టోడియల్ టార్చర్ కేసులో నిందితుడు కామేపల్లి తులసి బాబును ఒంగోలు ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం నుంచి పోలీసులు విచారిస్తున్నారు. ఒక సామాన్యుడు అయిన తులసిబాబు సీబీడీజీని ఎలా కలిసేవారని, ఆయన హోదా ఏమిటని పోలీసులు తెలుసుకుంటున్నారు. అదే సమయంలో పోలీసులు విచారణకు రమ్మంటే ఎస్పీ కార్యాలయం ముందు గొడవ పడేంత ధైర్యం ఎక్కడి నుంచి వచ్చిందని ప్రశ్నించినట్లు తెలుస్తోంది. రఘురామ కృష్ణమరాజు కస్టోడియల్ టార్చర్ కేసులో కీలక విషయాలు తెలుసుకునేందుకు పోలీసులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. కేసులో కీలక నిందితుడికి అనుమానిస్తున్న గుడివాడ టీడీపీ నేత కామేపల్లి తులసిబాబును కస్టడిలోకి తీసుకున్న పోలీసులు పలు ప్రశ్నలు వేస్తూ సమాధానాలు రాబడుతున్నట్లు తెలుస్తోంది. రఘురామకృష్ణమరాజు గుండెలపై కూర్చొని ఎందుకు కొట్టావ్ ఎలా కొట్టే సమయంలో వీడియో ఎందుకు తీయించావ్, ఆ వీడియోను ఎవరికి చూపించావ్ వంటి విషయాలను పోలీసులు అడిగినట్లు సమాచారం. అదే విధంగా రఘురామకృష్ణమరాజును కొట్టాల్సిన అవసరం ఏమిటి, రఘురామ కేసులో ఇన్వాల్ అవ్వాల్సిన అవసరం ఎందుకు వచ్చిందనే విషయాలపై పోలీసులు ప్రశ్నిస్తున్నట్లు సమాచారం. అప్పటి సీఐడీ చీఫ్ సునీల్ కుమార్‌తో ఎటువంటి సబంధాలు ఉన్నాయి. ఆయనను కలవాలంటే ఎలాంటి అపాయింట్‌మెంట్ లేకుండా నేరుగా ఎలా కలిసేవాడివి, దాడి చేసే సమయంలో రఘురామ గదిలో ఉన్న ఐదుగురు ఎవ్వరు, ముసుగులు వేసుకుని దాడి చేసిన వారి పేర్లు ఏమిటి, ఎవ్వరెవ్వరూ ఆ గదిలోకి వచ్చి వెళ్లారు. ఎన్ని సార్లు తలుపులు మూసి తెరిశారు. వంటి విషయాలను కూపి లాగినట్లు తెలుస్తోంది. అయితే పోలీసులు అడిగిన అన్ని ప్రశ్నలకు నాకు తెలియదు, సంబంధం లేదన్న మాటే తులసిబాబు నోట చెప్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. వైసీపీ ప్రభుత్వంలో సీఐడీ చీఫ్ గా పనిచేసిన డీవీ సునీల్‌కుమార్‌కు కామేపల్లి తులసిబాబు ప్రధాన అనుచరుడిగా పోలీసులు చెప్తున్నారు. ఆయన ప్రోద్భలంతోనే 2021 మే 14 సీఐడీ కస్టడిలో ఉన్న తనపై తులసిబాబు దాడి చేశాడని, గుండెలపై కూర్చొన్నాడని, పిడిగుద్దోఓ అంతమొందించేందుకు ప్రయత్నించాడని డిప్యూటీస్పీకర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
బుధవారం 29 జనవరి 2025




నేడు విశాఖ విమానాశ్రయంలో ఎన్‌డీఆర్‌ఎఫ్ మాక్ ఎక్సర్‌సైజ్ డ్రిల్

- వార్త 8లో..



# ఏపీలో ఐటీ బూమ్

- విశాఖకు తరలివస్తున్న ఐటీ దిగ్గజ కంపెనీలు
- హైటెక్ సిటీ తరహాలో విశాఖలో డేటా సిటీ
- 90 రోజుల్లో ప్రారంభం కానున్న టీసిఎస్ కార్యకలాపాలు
- విశాఖలో కొత్త క్యాంపస్ కోసం ఇన్ఫోసిస్ పరిశీలన
- మరో నెల రోజుల్లో అందుబాటులోకి రానున్న ఐకానిక్ భవనం
- వచ్చే నెలలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభోత్సవం
- రాష్ట్రంలో ఐదు లక్షల ఐటీ ఉద్యోగాలకు ప్రణాళికలు





**విశాఖపట్నం, జనవరి 28, ప్రభాతవార్త:** ఆర్థిక రాజధానిగా వెలుగొందుతున్న విశాఖలో హైదరాబాద్ తరహాలో డేటా సిటీని ఏర్పాటు చేయాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కల నెరవేరబోతోంది. 2014లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు విశాఖకు కొన్ని ఐటీ కంపెనీలు వచ్చాయి. విశాఖ ఐటీ సెజ్ నుంచి అంతంత మాత్ర%శీ%గానే ఐటీ ఎగుమతులు జరిగాయి. ఆ తర్వాత వైసిపి ప్రభుత్వం

తరువాయి 8లో..



ఇచ్చిన మాట నిలబెట్టుకున్న చింతకాయల విజయ్ సొంత నిధుల నుంచి ఆర్థిక సహాయం

వివరాలు 8లో..





విశాఖ పోర్ట్‌లో ఆల్ ఇండియా మేజర్ పోర్ట్స్ క్యారం ఛాంపియన్ షిప్ 2024-25

- వార్త 8లో..

శిథిలమైన అంగన్వాడి కేంద్రానికి పునర్జీవం పోసిన ఐటిడిఏ పిఓ



- వార్త 8లో..



డీజీపీ ఆధ్వర్యంలో 459 కేజీల

## గంజాయి ధ్వంసం

వీటి విలువ రూ .17 కోట్లు



- మిగతా 8లో..




జనసేన కేంద్ర కార్యాలయంలో రెండో రోజు అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్..

- వార్త 8లో..



అవంతిలో ఫిబ్రవరి 2న 'ప్రగ్యాన్ 2కె25' పోలీ ఫెస్ట్

- వార్త 8లో..



## విజయసాయిరెడ్డి సెకండ్ ఇన్నింగ్

వ్యవసాయాన్ని ప్రారంభించిన సాయిరెడ్డి

ఇటీవల రాజకీయాలకు గుడ్ బై చెప్పిన మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి తాజాగా వ్యవసాయంలో కార్యకలాపాలు ప్రారంభించారు. "నా ఉద్యాన పంటల కార్యకలాపాలను తాజాగా ప్రారంభించానని చెప్పడానికి ఎంతో సంతోషిస్తున్నాను" అంటూ విజయసాయిరెడ్డి ట్వీట్ చేశారు. అలాగే కొన్ని ఆసక్తికర ఫోటోలను షేర్ చేశారు.







పర్యావరణ పరిరక్షణపై జీవీఎంసీలో వర్క్ షాప్

- వార్త 8లో..

వేసవిలో నీటి ఎద్దడి లేకుండా

## ప్రణాళికలు సిద్ధం చేయాలి

జడ్పీ సీఈఓ నారాయణమూర్తి



వివరాలు 8లో..



క్రికెట్ బుకీల కోసం..



## వేట కొనసాగుతోంది!

- పెద్ద చాపల కోసం గాలిస్తున్నాం
- దేశంలో ఎక్కడున్నా పట్టుకుంటాం
- ఐపీఎల్ నేపథ్యంలో క్రికెట్ బెట్టింగ్లపై నిఘా ముమ్మరం చేశాం
- నగర పోలీస్ కమిషనర్ శంఖ బ్రత బాగ్చి వెల్లడి

**విశాఖపట్నం, జనవరి 24, ప్రభాతవార్త:** విశాఖలో క్రికెట్ బుకీల కోసం పోలీస్ వేట కొనసాగుతోంది. బెట్టింగుల్లో పాల్గొన్న పెద్ద తలకాయలు ఇప్పటికే రాష్ట్రం విడిచి పారిపోయారు. ఈ బెట్టింగుల్లో దాదాపు 800 కోట్ల రూపాయల వరకు చేతులు మారాయని పోలీసు ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లిన విషయం తెలిసిందే. విశాఖలో సాగిన ఈ బెట్టింగుల రాకెట్ ను చేదించేందుకు నగర

- మిగతా 8లో..

కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్..

వివరాలు 8లో..



# డీజీపీ ఆధ్వర్యంలో 459 కేజీల గంజాయి ధ్వంసం

### వీటి విలువ రూ .17 కోట్లు

**అనకాపల్లి / అగనంపూడి, జనవరి 28, ప్రభాతవార్త:**

రాష్ట్రంలో గంజాయి నిర్మూలనకు ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర డిజిపి ద్వారకాతిరుమల రావు అన్నారు. అనకాపల్లి జిల్లా పరవాడ మండలంలో ఉన్న కోస్టల్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్రాజెక్ట్ వద్ద 459 గంజాయి కేసులలో సుమారు 17 కోట్ల 60 లక్షల విలువగల 35,000 వేల కేజీల గంజాయిని, 39 కేజీల హాషిష్ ఆయిల్ డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో డీజీపీ ద్వారకా తిరుమలరావు ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ యువత చెడు మార్గాన్ని కాకుండా భవిష్యత్తుపై దృష్టి పెడితే ఉన్నత శిఖరానికి ఎదుగుతారని ఆయన తెలిపారు. రాష్ట్రంలో గంజాయి లేకుండా చూడాలని , క్రైమ్ రేట్ తగ్గాలని కలంచుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాలో గంజాయి అరికట్టడానికి అన్ని శాఖల అధికారులతో సమన్వయంతో పని చేయాలని సూచించారు. గంజాయి లేని జిల్లాగా కృషి చేస్తామన్నారు. గత ఏడాది అనకాపల్లి జిల్లాలో 162 గంజాయి కేసులు నమోదు చేశారు. వీటిలో 423 మంది నిందితులు అరెస్టయ్యారు. 7,442.43 కిలోల గంజాయి, 112 వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. అలాగే 4 కిలోల హాషిష్ ఆయిల్ కూడా స్వాధీనం చేసుకోబడింది, దీని విలువ సుమారు 3.72 కోట్లు, అంతేకాకుండా నమోదు చేసిన కేసులలో 145 మంది పరారీలో ఉన్న వారిని కూడా అరెస్ట్ చేసామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# క్రికెట్ బుకీల కోసం వేట కొనసాగుతోంది!

(మొదటి పేజీ నుంచి)

పోలీస్ కమిషనర్ ఇప్పటికే అనేక చర్యలు తీసుకున్నారు. ఈ విషయమై శంఖ బ్రత బాగ్చి 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ బెట్టింగుల్లో పాల్గొన్న వారి వివరాలన్నీ సేకరించామని తెలిపారు, మొబైల్ చాట్ లు, సీసీటీవీ ఫుటేజ్ మొబైల్ టవర్స్ ద్వారా ఎవరు ఎక్కడ ఉన్నారు అన్నది తెలుసుకుంటున్నామని సిపి వెల్లడించారు. కొంతమంది కుంభమేళాకు పారిపోయారని తెలిసింది. వారిని కూడా పట్టుకునేందుకు పోలీస్ బలగాలను అక్కడికి పంపించామని పోలీస్ కమిషనర్ తెలియజేశారు. ఈ ముఠా సభ్యులు దేశంలో ఎక్కడ దాగున్నా, పట్టుకుంటామని సిపి ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికే మూడు బృందాలు ఈ పనిలో నిమగ్నమై ఉన్నాయని చెప్పారు. 'ఈ వ్యవహారంలో చాలా పెద్ద చేపలు ఉన్నాయి . దొరికిన చిన్న చేపల కన్నా, దొరకాల్సిన పెద్ద చేపల పైనే నిఘా పెట్టామని సిపి వెల్లడించారు. ఈ వ్యవహారంలో ఇప్పటికే అరెస్టు అయిన వారి నుంచి వివరాలను సేకరిస్తున్నామని, వారు జరిపిన ఆర్థిక లావాదేవీలపై ఆడిట్ నిర్వహిస్తున్నామని, బ్యాంకు ఖాతాలను పూర్తిస్థాయిలో పరిశీలిస్తున్నామని సిపి పేర్కొన్నారు. అంతే కాకుండా బెట్టింగుల ద్వారా వారు ఎంత మొత్తాన్ని సంపాదించారు అన్న విషయంపై కూడా ఆరా తీస్తున్నామని చెప్పారు. అరెస్ట్ అయిన వారిని కూడా పోలీస్ కస్టడీకి తీసుకొని విచారిస్తామని సిపి శంఖ బ్రత బాగ్చి స్పష్టం చేశారు. త్వరలో ఐపీఎల్ సీజన్ ఆరంభం కానున్న నేపథ్యంలో విశాఖ నగరంలో క్రికెట్ బెట్టింగులపై నిఘాను ముమ్మరం చేశామని తెలిపారు. ఈ బెట్టింగుల వెనక కొంతమంది పోలీసుల హస్తం ఉన్న అంశాన్ని సిపి వద్ద ప్రస్తావించగా, ఇప్పటికే ఒక హెడ్ కానిస్టేబుల్ పై చర్యలు తీసుకున్నామని చెప్పారు. పలుకుబడి ఉన్న పలువురు ఈ క్రికెట్ బెట్టింగ్ లో ఉన్నారని మీరు భావిస్తున్నారా! వారిపై చర్యలు తీసు కోవ డంలో మీపై రాజకీయ ఒత్తిడి ఏమైనా వస్తున్నాయా? అని ప్రశ్నించగా 'రాజకీయ నాయకులకు నా గురించి తెలుసు. నేను ఇక్కడికి రాకముందే వారు నా గురించి తెలుసుకున్నారు. వారు ఈ వ్యవహారంలో జోక్యం చేసుకోరని భావిస్తున్నాను.' అని నగర పోలీస్ కమిషనర్ శంఖ బ్రత బాగ్చి తేల్చి చెప్పారు.

# వేసవిలో నీటి ఎద్దడి లేకుండా ప్రణాళికలు సిద్ధం చేయాలి

### జడ్పీ సీఈఓ నారాయణమూర్తి

**నక్కపల్లి, జనవరి 28, ప్రభాతవార్త:**

ఈ వేసవిలో నీటియెద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని జడ్పీ సీఈఓ నారాయణమూర్తి అధికారుల ఆదేశించారు. మండలంలోని ఉద్దండపురం వద్ద నిర్మించిన పైలెట్ ప్రాజెక్టు పనులను భవిష్యత్తులో జరగాల్సిన పనులను ఉమ్మడి విశాఖ జిల్లా జడ్పీ సీఈఓ పి నారాయణమూర్తి మంగళవారం పరిశీలించారు. ప్రాజెక్టు పూర్తి వివరాలను డి.ఇ ఆనంద్ వివరించారు. జరుగుతున్న పనులే కాకుండా భవిష్యత్తులో చేపట్టాల్సిన పనులు విషయమై ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో సీఈఓ చర్చించారు. సిసిడబ్ల్యు పథకం ద్వారా ఈ పైలెట్ ప్రాజెక్టు ఏర్పాటు చేశామని, దీనిద్వారా ప్రజలకు నీటిని అందించాల్సిన బాధ్యత అందరి పైన ఉందని అన్నారు. ఈ విషయంలో నీటిపారుదల శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అనంతరం నీటి పంపింగ్, శుద్ధి యంత్రం నీటిలో క్లోరినేషన్ చేసే ల్యాబ్ లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ తో పాటు జడ్పీటిసి గోసల కాసులమ్మ, అదనపు ఉపాధ్యక్షులు వెలగ ఈశ్వరరావు, ఆర్డబ్ల్యూఎస్ జేఈ నాగభూషణం తదితరులు పాల్గొన్నారు

# నేడు విశాఖ విమానాశ్రయంలో ఎన్డీఆర్ఎఫ్ మాక్ ఎక్సర్‌సైజ్ డ్రిల్

**విశాఖపట్నం, జనవరి 28, ప్రభాతవార్త:**

ఎయిర్ పోర్ట్ లో తుపాను, వరదలు వంటి విపత్తుల నిర్వహణకు సంబంధించి మాక్ ఎక్సర్‌సైజ్ ను బుధవారం ఉదయం విశాఖ విమానాశ్రయంలో నిర్వహించనున్నట్టు విపత్తు నిర్వహణ సంస్థ ఎండి రోణంకి కూర్మనాథ్ తెలిపారు. ఈ ఎక్సర్ సైజ్ నిర్వహణ సంసిద్ధతలో భాగంగా ఈరోజు టేబుల్ టాప్ ఎక్సర్ సైజ్ ను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించడం జరిగిందన్నారు. ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా, రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఎన్డీఎంఏ మెంబర్, లెఫ్టినెంట్ జనరల్ సయ్యద్ అటా హస్నైన్ , మేజర్ జనరల్ ఏకే వర్మ, విశాఖ ఎయిర్ పోర్టు అథారిటీ డైరెక్టర్, జిల్లా అధికారులు పాల్గొన్నారు. విశాఖ ఎక్కువగా తుఫానులకు ప్రభావితమవుతుందని, 2014లో హుదూద్ తుఫాను విశాఖ నగరాన్ని నాశనం చేసిందని హుదూద్ తుఫాను వల్ల విశాఖ విమానాశ్రయం తీవ్రంగా ప్రభావితమైందన్నారు. తుఫాను ప్రమాదాలపై మాక్ ఎక్సర్‌సైజ్ యొక్క అవశ్యకత,ప్రాముఖ్యతను గుర్తించి బుధవారం విశాఖ విమానాశ్రయంలో మాక్ ఎక్సర్‌సైజ్ నిర్వహిస్తున్నామని అన్నారు. దీనివల్ల ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదన్నారు. ఇందులో తుఫాను సమయంలో ఎలా నడుచుకోవాలనే విషయాలపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఈ మాక్ ఎక్సర్‌సైజ్ వలన అన్ని ప్రభుత్వశాఖలు తుఫాను, వరదలు వంటి విపత్తుల సంభవించినప్పుడు మరింత సమర్థవంతంగా ఎదుర్కొని ప్రాణ, ఆస్తి నష్టాన్ని తగ్గించగలమన్నారు. భవిష్యత్ లో విపత్తుల పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కోవడంలో ముఖ్యపాత్ర పోషించే ఎన్డీఎంఏ, ఎస్డీఎంఏ, ఎయిర్ పోర్ట్ అథారిటీ, ఎన్డీఆర్ఎఫ్ , ఎస్డీఆర్ఎఫ్ , సివిల్ డిఫెన్స్, నేవీ, ఫైర్ సర్వీసెస్, పోలీసు, మెడికల్&హెల్త్ , పిఆర్&ఆర్డీ, ఆర్ అండ్ బి శాఖల అధికారులు,ఆపదమిత్ర వాలంటీర్లు, మాక్ ఎక్సర్‌సైజ్ లో పాల్గొనున్నారు. అనంతరం ఎన్డీఆర్ఎఫ్ చేత ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్లో వివిధ రకాల పనిముట్లు, సామాగ్రిని అధికారులు, భాగస్వామ్య సిబ్బంది పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎన్ డి ఆర్ ఎఫ్, ఆర్మీ , ఇండియన్ నేవీ, వివిధ రాష్ట్ర ప్రభుత్వ శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

# విశాఖ పోర్ట్ లో ఆల్ ఇండియా మేజర్ పోర్ట్స్

### క్యారం ఛాంపియన్ షిప్ 2024-25

**విశాఖపట్నం, జనవరి 28, ప్రభాతవార్త:**

ప్రతిష్టాత్మకమైన ఆల్ ఇండియా మేజర్ పోర్ట్స్ క్యారం ఛాంపియన్‌షిప్ 2024-25 విశాఖపట్నం పోర్ట్ అథారిటీ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమైంది. నేటి నుంచిమూడు రోజులపాటు జరగనున్న ఈ చాంపియన్ షిప్ ను పోర్ట్ డిప్యూటీ చైర్ పర్సన్ దుర్గేష్ కుమార్ దూబే, ఐఆర్‌టీఎస్, ఎఐఎంపీ జెండాను ఆవిష్కరించి, బెలూన్లను విడుదల చేయడం ద్వారా చాంపియన్ షిప్ ను మంగళవారం పోర్ట్ ఇండోర్ స్టేడియంలో ఘనంగా ప్రారంభించారు. క్యారమ్స్ ఛాంపియన్‌షిప్ 28 నుంచి మూడు రోజుల పాటు జరగనుంది. ఇందులో ముంబై, దీందయాల్, కోలకతా, చెన్నై, పారాదీప్, జవహర్లాల్ నెహ్రూ, న్యూ మంగళూరు, కామరాజార్, హోస్ట్ పోర్ట్ విశాఖపట్నం పోర్ట్ అథారిటీ సహా తొమ్మిది ప్రధాన పోర్టుల నుండి ఆటగాళ్లు పాల్గొంటున్నాయి. ఈ సందర్భంలో డిప్యూటీ చైర్మన్ దుర్గేష్ కుమార్ దూబే ఆటగాళ్లను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడానికి దోహదపడతాయని అన్నారు. క్యారమ్స్ ఆడటానికి అవసరమైన నైపుణ్యం, సాధన మానసిక ఆనందాన్ని పెంపొందిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా విశాఖకు చెందిన అంతర్జాతీయ స్థాయి కేరం ఆటగాడు జనార్ధన్ రెడ్డిని డిప్యూటీ చైర్ పర్సన్ సత్కరించి రాబోయే టోర్నమెంట్లలో విజయాలు సాధించాలని అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోర్ట్ విభాగాధిపతులు, అధికారులు మేజర్ పోర్టుల ఆటగాళ్లు పాల్గొన్నారు.

# అవంతిలో ఫిబ్రవరి 2న 'ప్రగ్యాన్ 2కె25' పోలీ ఫెస్ట్

**విశాఖపట్నం, జనవరి 28, ప్రభాతవార్త:**

అవంతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ( అటానమస్ ), తగరపువలస క్యాంపస్‌లో 'ప్రగ్యాన్ 2కె25' పోలీ ఫెస్ట్ కార్యక్రమమును ఫిబ్రవరి 2వ తేదీన నిర్వహించడం జరుగుతుందని అవంతి కళాశాలల చైర్మన్, మాజీ మంత్రివర్యులు గౌరవనీయులైన శ్రీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు గారు పాలిటెక్నిక్ ఫెస్ట్ పోస్టర్ ను విడుదల చేసినారు. ఈ ఉత్సవానికి వివిధ కళాశాలలు నుండి విద్యార్థులు తయారు చేసిన వివిధ ప్రయోగాలపైన నైపుణ్యం, భవిష్యత్తుపై దిశా నిర్దేశం చేయనున్నారు, అలాగే మారుతున్న పరిస్థితులనుగుణంగా ఆధునిక సాంకేతిక నైపుణ్యాలు పై దృష్టి పెట్టి మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని విద్యార్థులకు ఈ సాంకేతిక ఉత్సవములో ఉపదేశిస్తారు. ఈ సాంకేతిక ఉత్సవంలో ఓపెన్ హౌస్, ప్రాజెక్ట్ ఎక్స్పో మరియు మోడల్ పోలిసెట్ ఎగ్జామ్ వంటి కార్యక్రమాలను నిర్వహించి అత్యున్నత ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు నగదు బహుమతులతో పాటు ప్రశంసా పత్రములను అవంతి కళాశాలల చైర్మన్ శ్రీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు గారు అందచేస్తారు. గ్రామీణ ప్రాంతములో వున్న పేద విద్యార్థులు ఈ అవకాశమును సద్వినియోగం చేసుకోవాలని హితావు పలికారు.

# కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్..

**ఎలమంచిలి జనవరి 28 ప్రభాతవార్త:**

విజయవాడలోని కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ను ఆలయ కమిటీ అర్చకులు వేద పండితులు ప్రత్యేక పూజలు హోమం నిర్వహించారు. అనంతరం అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు. కూటమి ప్రభుత్వంలోని ఆంధ్రప్రదేశ్ మరింత అభివృద్ధి దిశగా ముందుకు వెళ్లాలని రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, పార్టీ సీనియర్ నాయకులు బైలపూడి రాందాసు, తదితరులు ఉన్నారు

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న చింతకాయల విజయ్ సొంత నిధుల నుంచి ఆర్థిక సహాయం

**నర్సీపట్నం, జనవరి 28, ప్రభాతవార్త:**

అనకాపల్లి జిల్లా నాతవరం మండలం, ఏపీ పురం పంచాయతీ ఉప్పరిగూడెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త నక్క అచ్చయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో, ఆ కుటుంబానికి టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ తన వ్యక్తిగత నిధుల నుండి 1,50,000 సహాయం అందిస్తామని ఇచ్చిన మాటను నెరవేర్చారు. మృతుడి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చిన ఆయన, మంగళవారం స్పీకర్ అయ్యన్నపాత్రుడు నివాసం వద్ద చింతకాయల పద్మావతి గారి చేతుల ద్వారా నక్క అచ్చయ్య కుమారులు నక్క పద్మరాజు, నక్క గోవింద్ రాజులకు 1,50,000 చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో తాండవ చైర్మన్ కారక సత్యనారాయణ, మండల టిడిపి అధ్యక్షుడు నందిపల్లి వెంకటరమణ, అనకాపల్లి జిల్లా సెక్రటరీ నక్క రమణ, సర్పంచ్ పైల రమేష్ నాయుడు, మాజీ సర్పంచ్ పారుపల్లి రామచంద్ర, ఎంపీటీసీ లోక లావరాజు, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా నర్సీపట్నం పెద్ద బొడ్డేపల్లి కి చెందిన బోలెం రాజబాబు సతీమణి లక్ష్మి కి చింతకాయల విజయ్ తన సొంత నిధుల నుంచి 1,54,215 చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా చింతకాయల విజయ్ మాట్లాడుతూ ఆరు నెలల కూటమి ప్రభుత్వం కాలంలో నియోజకవర్గంలోని 16 మందికి సీఎం సహాయనిధి ద్వారా చెక్కులు అందించడంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు కృషి చేశారని అన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ఎంతగానో ఉపయోగపడుతుందని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో 10వ వార్డ్ కౌన్సలర్ రాజుల నాయుడు, సబ్బవరపు అప్పలనాయుడు, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో ఐటీ బూమ్

అధికారంలోకి వచ్చాక, ఒకటి రెండు ప్రముఖ ఐటీ కంపెనీలు విశాఖ వైపు మొగ్గు చూపాయి. ఆ సమయంలో ఏపీలో ఐటీ రంగంలో వచ్చిన కొత్త ఉద్యోగాలు అంతంత మాత్రమే. చంద్రబాబు నాయుడు మళ్ళీ అధికారంలోకి వచ్చాక, ఆంధ్రప్రదేశ్ కు మరి ముఖ్యంగా విశాఖకు ఐటీ కంపెనీలు పెద్ద ఎత్తున తరలివస్తున్నాయి. హైదరాబాదులోని హైటెక్ సిటీ మాదిరి విశాఖలో డేటా సిటీ ఏర్పాటు చేసేందుకు మధురవాడలోని 500 ఎకరాలను కూడా సిద్ధం చేశారు. ఇందులో హౌసింగ్ డేటా సెంటర్స్, కృత్రిమ మేధా హబ్ లు ఏర్పాటు కానున్నాయి. ఇదిలా ఉండగా డేటా సిటీ ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చిన గూగుల్ సంస్థకు 80 ఎకరాలు స్థలాన్ని మంజూరు చేయటానికి ప్రభుత్వం సంసిద్ధత వ్యక్తం చేసింది. టిసిఎస్ సంస్థ విశాఖలో తన కార్యకలాపాలను 90 రోజుల్లో ప్రారంభించనుంది. ఈ సంస్థ రానున్న రెండేళ్లలో శాశ్వత భవనాన్ని నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందిస్తుంది. దీనికోసం 30 ఎకరాలను ప్రభుత్వం కేటాయించింది. విశాఖ ఐటీ సెజ్ లో తాత్కాలిక భవనంలో కార్యకర్తలు కొనసాగిస్తున్న ఇన్ఫోసిస్, శాశ్వత భవన నిర్మాణానికి చర్యలు చేపట్టింది. ఇదిలా ఉండగా ప్రపంచంలోని అత్యుత్తమ ఐటీ కంపెనీలను రాష్ట్రాన్ని తీసుకువచ్చేందుకు చంద్రబాబు నాయుడు ప్రభుత్వం సర్వశక్తులు ఒడ్డుతోంది. తద్వారా ఐదు లక్షల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించనున్నాయని ప్రభుత్వం చెబుతోంది. రాష్ట్రంలో ఐటీ పరిశ్రమలను ఏర్పాటు చేసినందుకు వచ్చే మొదటి 500 సంస్థలకు ప్రభుత్వం వరకు భూములు ఇవ్వాలన్న ఆలోచన కూడా చేస్తోంది. వీటన్నిటిని పరిశీలిస్తే హైదరాబాద్ హైటెక్ సిటీకి తలదన్నేలా విశాఖలో ఐటీ రంగం అభివృద్ధి చెందుతుంది అనడంలో ఏమాత్రం సందేహం లేదు.

**మౌలిక వసతుల కల్పనలో నిమగ్నమైన ప్రభుత్వం**

ఇది ఇలా ఉండగా సీఎం చంద్రబాబు, ఐటీ శాఖ మంత్రి లోకేశ్ దావోస్ పర్యటనలో భాగంగా డేటా సెంటర్, ఏఐ అభివృద్ధి కేంద్రం, గ్లోబల్ బిజినెస్ సెంటర్, చిప్ తయారీ కేంద్రం, గ్లోబల్ కేపబులిటీ సెంటర్(జీసీసీ) వంటివి ఏర్పాటు చేయాలని సంబంధిత సంస్థలతో చర్చలు జరిపారు. అయితే తగిన మౌలిక వసతులను సంసిద్ధం చేయాల్సిన అవసరం ఏర్పడింది. ఇందుకోసం వి.ఎం.ఆర్.డి.ఏ ఐకానిక్ భవన సముదాయాన్ని సిద్ధం చేస్తున్నారు. దీన్ని ఫిబ్రవరి మొదటి వారంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించే అవకాశం ఉంది.

**నౌక ఆకారంలో ఐకానిక్ భవనం**

విశాఖపట్నం నగరం నడిబొడ్డున నౌక ఆకారంలో 11 అంతస్తుల్లో బహుళ అంతస్తుల కార్ల పార్కింగ్ సదుపాయంతో నిర్మిస్తున్నారు. ఈ భవనంలోని ఐదు అంతస్తుల్లో 1.90 లక్షల చదరపు అడుగుల స్థలాన్ని పార్కింగ్‌కు, అలాగే ఆరు అంతస్తుల్లోని 1.65 లక్షల చదరపు అడుగులను కార్యాలయ అవసరాలకు ఉపయోగించనున్నారు. అన్ని సౌకర్యాలతో అత్యాధునికంగా ఈ భవనాన్ని నిర్మించారు. పార్కింగ్ వసతులతోపాటు ఈ భవనానంలో గాలి, వెలుతురు వచ్చేలా సుందరంగా అద్దాలతో నిర్మించారు.

**విశాఖకు ప్రత్యేక గుర్తింపు.. ఐకానిక్ భవనం**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఐటీ శాఖ మంత్రి లోకేష్ దావోస్ పర్యటన తర్వాత రాష్ట్రంలో ఐటి అభివృద్ధికి అడుగులు ముందుకు పడ్డాయి. ఇందులో భాగంగా నగరం నడిబొడ్డున నిర్మితమవుతున్న ఐకానిక్ భవనం విశాఖ రూపు రేఖలను మారుస్తుందని అనడంలో ఏమాత్రం సందేహం లేదు. ఈ భవనంలో డేటా ఇంక్యుబేషన్ సెంటర్లు, గ్లోబల్ కేపబులిటీ సెంటర్లకు వీలుగా సువిశాల ప్రాంగణాలు సిద్ధంగా ఉండటంతో ఈ భవనం మొత్తాన్నీ జీసీసీలకు, బహుళ జాతి సంస్థలకు కేటాయించాలనే ఆలోచన ఉంది. ఈ భవనంలో వెంటనే కార్యకలాపాలు ప్రారంభించి, రాష్ట్ర యువతకు ఉపాధి కల్పించే పేరున్న సంస్థ కోసం ప్రభుత్వం ఎదురుచూస్తోంది. విశాఖ నగర మధ్యలో అన్ని సౌకర్యాలతో అత్యాధునిక భవనం ఉండటంతో ప్రముఖ సంస్థలు వస్తే ఒక బ్రాండింగ్ ఏర్పడుతుందని భావిస్తున్నారు. దావోస్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన ముగియడంతో ఈ భవన నిర్మాణాన్ని త్వరితగతిని పూర్తి చేసి, ఆయా కంపెనీలకు అందుబాటులోకి తేవాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు భావిస్తున్నట్లు తెలిసింది.

# శిథిలమైన అంగన్వాడి కేంద్రానికి పునర్జీవం పోసిన ఐటిడిఏ పిఓ

**చింతూరు జనవరి 28 ప్రభాతవార్త.**

చింతూరు మండలంలోని సింగనగూడెం అనే గ్రామంలో ఉన్న అంగన్వాడీ కేంద్రం శిథిలమైంది. అంగన్వాడీ కేంద్రం యొక్క దుస్థితిని పత్రికా సోదరుల ద్వారా తెలుసుకున్న ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి అపూర్వ భారత్, ఆ అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి దానికి పూర్తిస్థాయిలో మరమ్మతులు చేయించి దానికి పునర్జీవం పోశారు. ఐటీడీ ద్వారా నిధులను కేటాయించి అంగన్వాడి సెంటర్ కు అవసరమైన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసి, పనులు పూర్తి చేసుకున్న అంగన్వాడీ కేంద్రాన్ని ఆయన చేతుల మీదుగా మంగళవారం నారు ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఐసిడిఎస్ శాఖ అట్టహాసంగా ప్రారంభించింది. ఫ్రీ స్కూల్ విద్యార్థులతో పాటు ఐటీడీ ప్రాజెక్టు గారితో పాటు వివిధ శాఖల అధికారులు అంగన్వాడీ కేంద్రంలోని అల్పాహారాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి అపూర్వ భారత్ తో పాటు తాసిల్దార్ చిరంజీవి, ఈ ఈ మురళి,జైఈ తరుణ్ ,ఐసిడిఎస్ సిడిపిఓ విజయ గౌరీ, ఐసిడిఎస్ సూపర్వైజర్లు వారి సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు

# జనసేన కేంద్ర కార్యాలయంలో రెండో రోజు అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్..

**ఎలమంచిలి జనవరి 28 ప్రభాతవార్త:**

గుంటూరు జిల్లా మంగళగిరి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో రెండో రోజు జనవాని కార్యక్రమంలో ఎలమంచిలి ఎమ్మెల్యే సుందర విజయకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో వివిధ ప్రాంతాల నుండి సమస్యలపై వచ్చిన వారి వద్ద నుండి అర్జీలు స్వీకరించారు. వాటిని పరిశీలించి ఎమ్మెల్యే పలు సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. మిగిలిన సమస్యలను అధికారులు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పాల్గొన్నారు

# పర్యావరణ పరిరక్షణపై జీవీఎంసీలో వర్క్ షాప్

**విశాఖపట్నం ,జనవరి 28, ప్రభాతవార్త:**

విశాఖ నగర పర్యావరణ పరిరక్షణకు నగర ప్రజలు సహకరించాలని విశాఖపట్నం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సివిల్ జడ్జి ఎం. వెంకట శేషమ్మ పేర్కొన్నారు. మంగళవారం ఆమె జీవీఎంసీ ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సంయుక్తంగా జీవీఎంసీతో కలిసి సుస్థిర నీటి నిర్వహణ, ప్లాస్టిక్, ఘన వ్యర్థ పదార్థాలను నిర్వహించడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించడం అనే అంశంపై వర్క్ షాప్ మరియు అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ సంస్థలను ఉద్దేశించి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులకు స్వస్తి చెప్పి ప్లాస్టిక్ ప్రత్యామ్నాయాలను వినియోగించాలని సూచించారు. ప్లాస్టిక్ వ్యర్థాలను బహిరంగ ప్రదేశాలలో పడవేయకుండా జీవీఎంసీ పారిశుద్ధ్య కార్మికులకు ఆ వ్యర్థాలను అందించేలా ప్రజలు క్రమశిక్షణతో మెలగాలని కోరారు. వేడి వేడి ఆహార పదార్థాలను సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లలో తీసుకువెళ్లడం ద్వారా క్యాన్సర్ వంటి వ్యాధులు ,సమస్యలు తలెత్తుతున్నాయని వైద్యుల పరిశోధనలో తేలిందని తెలిపారు. నీటి నిర్వహణ పై మాట్లాడుతూ ఇంకుడు గుంతలను తవ్వి వర్షపు నీటిని ఒడిసి పట్టి భూగర్భ జలాలను సంరక్షించాలని , మురుగునీటిని నేరుగా సహజ నీటి ప్రవాహాలలోకి విడుదల చేయకుండా వాటిని శుద్ధి కర్మాగారాలలోకి తరలించి మురుగు నీటిని శుద్ధికరణ చేసి పరీక్షలు నిర్వహించి అవి పూర్తిగా శుద్ధి చేయబడ్డాయని నిర్ధారించుకున్నాకే ఆ నీటిని సముద్రంలోకి వదిలేలా పర్యవేక్షించాలని ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ప్రతినిధులకు సూచించారు.

# అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునే సినిమా తండెల్

### దేశ భక్తితో కూడిన ప్రేమ కథ : హీరో నాగ చైతన్య

### ఫిబ్రవరి 7 న విడుదల



**విశాఖపట్నం ,జనవరి 28, ప్రభాతవార్త:**

గీత ఆర్ట్స్ బ్యానర్ పై అక్కినేని నాగ చైతన్య హీరోగా, సాయి పల్లవి హీరోయిన్ గా, చందు మొండేటి దర్శకత్వంలో బన్నీ వాసు నిర్మించిన తండెల్ చిత్రం ట్రైలర్ లాంచ్.కార్యక్రమం మంగళ వారం సాయంత్రం రామటాకిస్ హాల్లో జరిగిం ది. ఈ కార్యక్రమంలో హీరో నాగచైతన్య తో పాటుగా టీం పాల్గొంది. ఈ సందర్భంగా హీరో నాగ చైతన్య మాట్లాడుతూ, శ్రీకాకుళం జిల్లా లో యధార్థంగా జరిగిన సంఘటనలు ఆధారంగా ఈ సినిమా తీశామన్నారు. ఈ సినిమా ఫిబ్రవరి 7 న విడుదల కానుంది అన్నారు. ఈ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుఎం దున్నారు. హీరోయిన్ సాయి పల్లవి నటన ఈ సినిమాకి హైలెట్ అవుతుంది అన్నారు. దేవి శ్రీ ప్రసాద్ వీనుల విందుగా సంగీతం అందించారు అని ప్రశంసించారు. ఇది దేశ భక్తితో కూడిన ప్రేమ కథ అని గుర్తు చేశారు. విశాఖ జిల్లా కోర్టు పరిసరాల్లో చిత్ర షుటింగ్ జరిగింది అన్నారు. విశాఖలో ట్రైలర్ లాంచ్ ఆనందంగా ఉంది. మత్స్యకారుల జీవన విధానం అధ్యయనం చేశాను. విశాఖ జాలరిపేటలో కూడా తిరిగాను. తన లైఫ్ లో నిజమైన తండెల్ అరవింద్ అన్నారు. ఏ సినిమా అయినా విశాఖలో హిట్ అయితే సినిమా హిట్ అయినట్టే. విశాఖ అమ్మాయిని ప్రేమ వివాహం చేసుకున్నాను. నా ఇంట్లో రూలింగ్ పార్టీ విశాఖ అని చమత్కరించారు. విశాఖలో కలెక్షన్ లు అదిరిపోవాలి, బద్దయిపోవాలి అన్నారు. చిత్ర సమర్పకుడు అల్లు అరవింద్ మాట్లాడుతూ, సంవత్సరంన్నర గా తాను కూడా చైతూ జపం చేస్తున్నాను అన్నారు. చాలా కష్టపడి సినిమా తీశాం. ప్రేక్షకాదరణతోనే ఆనందం ఉంటుంది. హీరోయిన్ సాయి పల్లి వి అద్భుత నటన చూస్తారు. నాగ చైతన్య ముందెన్నడూ చూడని విధంగా హృదయాలను హత్తుకునేలా నటించారు. సాయి పల్లవి అనారోగ్యం కారణంగా విశాఖ రాలేకపోయారు అన్నారు. దేవి శ్రీ ప్రసాద్ సంగీతం, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అద్భుతంగా వచ్చింది. సినిమాకు మంచి హైప్ తీసుకు వచ్చింది. శ్రీకాకుళంలో జరిగిన యదార్ధ కథ చూసి అందరూ ఆనందపడతారు అని పేర్కొన్నారు. చిత్ర రచయిత కార్తీక్ మాట్లాడుతూ, దర్శకుడు చందు అద్భుతంగా తెర కెక్కించారు అన్నారు. అంతకుముందు బుజ్జి తల్లి, ఎంతెంత దూరం, పాటలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో Exicutive ప్రొడ్యూసర్ సత్య, డిజిటల్ పార్టనర్ మార్నింగ్ షో బృందం అక్కినేని అభిమానులు, రామా థియేటర్ మేనేజర్ ఉమా మహేశ్వర రావు పాల్గొన్నారు.

# శివాలయం హుండీ చోరీ

### నిందితున్ని అదుపులోకి తీసుకున్న ఎంవిపి క్రైమ్ పోలీసులు




**విశాఖపట్నం ,జనవరి 28, ప్రభాతవార్త:**

పెదవాల్తేరు శివాలయంలో ఈ నెల 25వ తేదీ శనివారం అర్థరాత్రి జరిగిన హుండీ చోరీ నిందితున్ని తాము పట్టుకుని చోరీ అయిన నగదును స్వాధీనం చేసుకున్నామని ద్వారక క్రైమ్ ఏసిపి ఎ.వెంకట రావు తెలిపారు. మంగళవారం ఎంవిపి క్రైమ్ పోలీసు స్టేషన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ శివాలయం పూజారి విశ్వనాథ కాళీ ప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు తమ సిబ్బంది క్షుణ్ణంగా దర్యాప్తు జరిపా రన్నారు. ఈ శివాలయం వెనుక నివాసం ఉంటున్న తూముల హరికృష్ణ అనే వ్యక్తి అల్లరి చిల్లరగా తిరుగుతూ పలు చెడు అలవాట్లకు బానిస అయ్యాడన్నారు. దేవస్థానంలో అమర్చిన కెమెరాల నుంచి అతను చాలా తెలివిగా తప్పించుకుని ఈ నేరం చేయడానికి ప్రయత్నించా డన్నారు. కానీ అతని చెయ్యికి వేయించుకున్న టాటూ కెమెరాలో స్పష్టంగా నమోదవ్వడంతో తమ సిబ్బంది క్రైమ్ హెడ్ కానిస్టేబుల్ రామకృష్ణ, కానిస్టేబుల్ జగత్ కిరణ్ చాకచక్యంగా వ్యవహరించి నిందితున్ని పట్టు కున్నారన్నారు. హుండీలో అతను దొంగలించిన 1000 రూపాయల నగదులో 860 రూపాయలు స్వాధీనం చేసుకుని నిందితున్ని కటకటాల వెనక్కి నెట్టామన్నారు. ఈ మీడియా సమావేశంలో క్రైమ్ సిఐ చక్రధర రావు, క్రైమ్ ఎస్ఐ ఎం.ఎ.రాజు పాల్గొన్నారు.

# నౌకా విహారానికి ఏర్పాట్లు - ట్రైల్ రన్ నిర్వహించిన అధికారులు

**సింహాచలం జనవరి 27, ప్రభాతవార్త**



శ్రీ వరాహ లక్ష్మి నరసింహ స్వామి నౌక విహారానికి భారీ ఏర్పాట్లు ఏర్పాట్లు చేశారు. వీరరాఘవ అమావాస్య కూడా వ్యవహరించే ఈ అమావాస్యనాడు దీపారాధన చేయడం సాంప్రదాయంగా వస్తుంది. ఈ నేపథ్యంలోనే ఫిషింగ్ హార్బర్ ఫిషర్స్ డెవలప్మెంట్ ఆఫీసర్ ఆశ జ్యోతి ఆధ్వర్యంలో మంగళవారం నాడు ట్రైల్ రన్ నిర్వహించారు. ప్రతి ఏడాదిలాగే ఈ ఆడేది కూడా సుమారు 1500 కేజీలు వరకు ఫిట్నెస్ సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మధ్యాహ్నం 3:30 గంటల సమయంలో దేవాలయంలో పూజలు, విశేషాలంకరణలు పూర్తిచేసుకుని స్వామివారు కొండ దిగివకొస్తారు. సాయంత్రం ఐదు గంటలకు పుష్కరిణి చేరుకుని హంస వాహనంలో విహరించునున్నారు. స్వామివారి విహారోత్సవము పూర్తిచేసుకుని సర్వజన మనోరంజని వాహనంలో గ్రామ తిరువీధి వేడుక జరిపించుకోనున్నారు. ఈ వేడి కోసం సింహాచలం దేవస్థానం ఈవో త్రినాధ రావు ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. పుష్కరిణి ప్రాంగణం , ఉత్సవ మండపం, రహదారిలో విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ఈ ఈ. రాంబాబు, ఏ .ఈ. తాతాజీ దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

# 23న 'ఇండియన్ మ్యాజిక్' అవార్డ్స్ దశమ వార్షికోత్సవం

### -పోస్టర్ ఆవిష్కరించిన సాంస్కృతిక మంత్రి దుర్గేష్



**జగదాంబ జనవరి 28 ప్రభాతవార్త**

ఇండియన్ మ్యాజిక్ అకాడెమీ దశమ వార్షికోత్సవ సందర్భంగా అంతర్జాతీయ ఇంద్రజాలికుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఫిబ్రవరి 23న మద్దిలపాలెం కళాభారతి ఆడిటోరియంలో ఇండియన్ మ్యాజిక్ అవార్డ్స్ నైట్ అంగరంగవైభవంగా నిర్వహించనున్ననట్టు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రపంచ ప్రఖ్యాత మహేంద్రజాలికుడు డాక్టర్ బీఎస్ రెడ్డి సారథ్యంలో జరిగే ఐఎంఏ అవార్డ్స్ నైట్ గోడపత్రికను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖామంత్రి కందుల దుర్గేష్ చేతుల మీదుగా హోటల్ నొవోటెల్‌లో ఆవిష్కరించారు. తమ సంస్థ దశమ వార్షికోత్సవ సందర్భంగా జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతిగడించిన దేశ, విదేశీ మహేంద్రజాలికులకు అవార్డుల ప్రదానం చేయనున్నట్టు బీఎస్ రెడ్డి మంత్రికి వివరించారు. ప్రపంచ ప్రఖ్యాత భారతీయ మహేంద్రజాలికుడు పీసీ సర్కార్ జయంతి అంతర్జాతీయ ఇంద్రజాలికుల దినోత్సవం(ఇంటర్నేషనల్ మెజీషియన్స్ డే) గా గుర్తింపు తెచ్చుకుంది. ఈ ఏడాది ఉత్సవానికి పీసీ సర్కార్ తనయుడు జూనియర్ పీసీ సర్కార్ కు జీవన సాఫల్య పురస్కారం, మరో 10 మంది దేశ, విదేశీ మెజీషియన్లకు ఐఎంఏ అవార్డుల ప్రదానం జరుగుతుందని తెలిపారు. దేశం నలు చెరగుల నుంచి, ప్రపంచం నలుమూలలనుంచి ఏర్చికూర్చిన ఇంద్రజాల నిపుణుల అబ్బురపరిచే అబ్రకదబ్రా ప్రదర్శనల నడుమ ఈ అవార్డుల దినోత్సవం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి తాను తప్పకుండా హాజరవుతానని మంత్రి దుర్గేష్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఎస్ రెడ్డితోపాటు ఐఎంఏ కార్యవర్గం, ఉత్సవ నిర్వహణా కమిటీ సభ్యులు, మెజీషియన్లు విజయ్ కుమార్, ఎంఏ రెడ్డి, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉక్కు శాఖామంత్రుల పర్యటనను విజయవంతం చేద్దాం

### బీజేపీ విశాఖ పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు పరశురామ రాజు

**విశాఖపట్నం, జనవరి 28, ప్రభాతవార్త:**

ఈనెల 30వ తేదీన విశాఖ స్టీల్ ప్లాంట్ సందర్శనకు వస్తున్న కేంద్ర ఉక్కు శాఖామంత్రి కుమార స్వామి, కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ విశాఖ పర్యటనను విజయవంతం చేయాలని బీజేపీ విశాఖ పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు పరశురామరాజు విజ్ఞప్తి చేశారు.మంగళవారం సాయంత్రం భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బీజేపీ విశాఖ పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు పరశురామ రాజు అధ్యక్షతన బీజేపీ జిల్లా ముఖ్య నాయకుల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పరశురామ రాజు మాట్లాడుతూ విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అన్న నినాదాన్ని గౌరవిస్తూ ప్రధాని నరేంద్ర మోడీ విశాఖ స్టీల్ ప్లాంట్ కు 10,440 కోట్ల రూపాయలను అని చెప్పారు. వాజపేయి ప్రధానిగా ఉన్నప్పుడు కష్ట కాలంలో ఉన్న విశాఖ ఉక్కుకు 2500 కోట్ల రూపాయలను మంజూరు చేశారని తెలియజేశారు. విశాఖకు వస్తున్న కేంద్ర ఉక్కు శాఖామంత్రులకు ఘన స్వాగతం పలకాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కేతినేని సురేంద్ర మోహన్, బీజేపీ రాష్ట్ర కోశాధికారి నాగేంద్ర, బీజేపీ రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ కేశవకాంత్, బీజేపీ పార్వతీపురం జిల్లా ఇంచార్జి ప్రకాష్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర సభ్యత్వ ప్రముఖ్ నాయుడు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా. సుహాసిని ఆనంద్, బుద్ధ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు

# అభివృద్ధి పనులు పరిశీలించిన కార్పొరేటర్ ముమ్మన

**పెందుర్తి, జనవరి 28, ప్రభాతవార్త:**



జీవీఎంసీ 95వ వార్డు లక్ష్మీపురం మారుతినగర్లో సుమారు 15 లక్షల జీవీఎంసీ నిధులుతో జరుగుతున్న సిసి రోడ్డు పనులను కార్పొరేటర్ ముమ్మన దేముడు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనకాపల్లి ఎంపీ సి.ఎం రమేష్ ,పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు సహకారాలతో వార్డుని మరింతగా అభివృద్ధి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఏఈ పార్వతి,వర్క్ ఇన్స్పెక్టర్ భద్ర,నాయకులు మద్దాల శ్రీనివాసరావు,కర్రి శివ,కంచిబోయిన వెంకట సంతోష్, లక్ష్మీపురం, మారుతి నగర్ కాలనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# 18వ అయిష్ట టెన్నిస్ టోర్నమెంట్ లో ముగిసిన క్వాలిఫైయింగ్ రౌండ్స్

**విశాఖపట్నం, జనవరి 28, ప్రభాతవార్త:**



18వ సీఎం ఆర్ అయిష్ట టెన్నిస్ టోర్నమెంట్లో ఈరోజు 35 ప్లస్ 45 ప్లస్ 55 ప్లస్ 65 ప్లస్ 75 ప్లస్ లో సింగిల్స్ డబల్ క్యాటగిరిలో క్వాలిఫైయింగ్ రౌండ్స్ హోరాహోరీగా జరిగాయి. ఈ మ్యాచ్ లని ఆఫీసర్ క్లబ్, సెంచరీ క్లబ్, మరియు వాల్తేర్ క్లబ్ లో జరిగాయి. క్వాలిఫైయింగ్ రౌండ్ల 55 ప్లస్ లో రాజకుమార్ ఒడిశా క్రీడాకారుడు గంగాధర్ లంక పై 9-4 తో గెలిచారు అలాగే 45 ప్లస్ లో సి. హెచ్. ధనుంజయ నాయుడు శంకర్ పై 9-2 తో గెలిచి మెయిన్ డ్రా కు వచ్చారు రేపటి నుంచి మెయిన్ డ్రా మ్యాచులు అని క్యాటాగిరిలో జరుగుతాయి . కార్యక్రమంలో టోర్నమెంట్ సెక్రెటరీ డి ఎస్ఎన్ రాజు, టోర్నమెంట డైరక్టర్ కె సతీష్ అయిస్ట వైస్ ప్రెసిడెంట్ ప్రేమ్ చంద్, చిల్డ్రన్ టోర్నమెంట్ ఆర్గనైజర్ నడింపల్లి కృష్ణంరాజు , డాక్టర్ రాజారావు తదితరులు పాల్గొన్నారు



ఉండవల్లి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును నివాసంలో బిజెపి ఎమ్మెల్యే, ఫ్లోర్ లీడర్ పి.విష్ణుకుమార్ రాజు మంగళవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఇందులో భాగంగా విశాఖపట్నంలో పలు సమస్యలను సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లారు.

## గీత కులాలకు కేటాయించిన మద్యం షాపులకు దరఖాస్తులు ఆహ్వానం

### జిల్లా ప్రోహిబిషన్ ఎక్సైజు అధికారి వి.సుధీర్



అనకాపల్లి, జనవరి 28, ప్రభాతవార్త

జిల్లాలో కల్లు గీత కులాల వారికి కేటాయించిన 15 మద్యం షాపులకు సోమవారం నోటిఫికేషన్ జారీ చేసినట్లు జిల్లా ప్రోహిబిషన్ ఎక్సైజు అధికారి వి.సుధీర్ తెలిపారు. ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రములోని వివిధ జిల్లాలో ఉన్నటువంటి కల్లు గీత కులాల వారికీ 10% షాపులను రిజర్వు చేస్తూ మొత్తం 335 షాప్‌లకు ప్రత్యేకమైన నోటిఫికేషన్ జారీ చేసిందన్నారు. అనకాపల్లి జిల్లాకు సంబంధించి గౌడ్, గౌడ, శెట్టిబలిజ. యాత అనే 04 కల్లు గీత ఉప కులాలను గుర్తించి వారిలో గౌడ్ వారికి ఒకటి, గౌడ వారికి ఒకటి, శెట్టిబలిజ వారికి 09, యాత వారికి 04 మొత్తంగా 15 షాప్ లను కేటాయించి స్థానిక జిల్లా కల్లు గీత ఉప కులాల సమక్షంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో లాటరి ప్రక్రియ ద్వారా ఆయా కులాలకు ఆయా షాప్‌లను లాటరి ప్రక్రియ ద్వారా కేటాయించడం జరిగిందన్నారు. 27న జిల్లా కలెక్టర్ వారి ఆమోదంతో గెజిట్ నెంబర్: 01/2025 ద్వారా జిల్లాలో కల్లు గీత కులాలకు సంబందిచిన 15 మద్యం షాప్‌లకు నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా గీత కులాల వారు వారికి కేటాయించిన షాప్ కొరకు దరఖాస్తు చేసుకొనుటకు వారి కుల ధృవీకరణ పత్రం విధిగా జతపరచవలేయునని అలాగే వారి కుల ధృవీకరణ పత్రంలో ఉప కులం తప్పనిసరిగా ఉండాలని, లేని పక్షంలో సంబదిత తహసిల్దార్ వారి నుండి క్రింది విధంగా ఉప కుల ధృవీకరణ పత్రం తీసుకోని జతపరచవలెయనని తెలిపారు. ధరఖాస్తులు ఫిబ్రవరి 05 సాయంత్రం 5.00గంటల వరకు సంబందిత ఎక్సైజు స్టేషన్ అనగా ప్రోహిబిషన్, ఎకైజు స్టేషన్, అనకాపల్లి, చోడవరం, యలమంచిలి, పాయకరావుపేట, నర్సీపట్నం, గొలుగొండ, వి.మాడుగులలలో స్వీకరించబడునని తెలిపారు. అలాగే ఫిబ్రవరి 07 తేదిన ఉదయం 10.00 గంటల నుండి అనకాపల్లి, గుండాల జంక్షన్ దగ్గర ఉన్న శంకరం మీటింగ్ కాంప్లెక్స్ నందు లాటరీ తీయబడునని అని జిల్లా ప్రోహిబిషన్ ఎక్సైజు అధికారి వి.సుధీర్ తెలిపారు.

## ఉత్తరాంధ్ర సమగ్ర అభివృద్ధికై 50వేల కోట్లు ప్యాకేజీ ప్రకటించాలి

అనకాపల్లి, జనవరి 28, ప్రభాతవార్త




ఉత్తరాంధ్ర సమగ్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం 50 వేల కోట్ల రూపాయల ప్యాకేజీ ప్రకటించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు లోకనాథం డిమాండ్ చేశారు. సిపిఎం కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయనతో పాటు సిపిఎం జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు మాట్లాడారు. ఫిబ్రవరి 1,2,3 తేదీల్లో నెల్లూరులో సిపిఎం 27వ రాష్ట్ర మహాసభలు జరగనున్నాయని ఈ మహాసభల్లో ఉత్తరాంధ్ర సమగ్ర అభివృద్ధిపై చర్చించనున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం విభజన హామీల్లో ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఇవ్వాల్సిన నిధులు కేటాయింపు చేయలేదని, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పనులు ప్రారంభం చేయకపోవడం వలన ఉత్తరాంధ్రలో ఎనిమిదిన్నర లక్షల ఎకరాల భూములకు సాగునీరు లేకుండా పోయాయని, ఉత్తరాంధ్రలో సహజ వనరులను కార్పొరేట్ కంపెనీలు కట్టబెట్టడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకుంటుందని అన్నారు. 2047 విజన్ పేరుతో రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని స్వర్ణాంధ్ర చేస్తామని చెబుతున్నారని, ప్రస్తుతం ఉత్తరాంధ్రలో సముద్ర తీర ప్రాంతం అంతా కాలుష్యకారక పరిశ్రమలతో నిండిపోతుందని, రానున్న కాలంలో ఉత్తరాంధ్రను స్మశాన దిబ్బగా మార్చే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. గిరిజన ప్రాంతంలో పంపుడ్ స్టోరేజ్ పేరుతో ఆదానీ విద్యుత్ సంస్థలకి కట్టబెడుతున్నారని, మైదాన ప్రాంతంలో సముద్ర తీరం ప్రాంతం మొత్తాన్ని కార్పొరేట్ కంపెనీలకు కట్టబెడుతున్నారని అన్నారు. జిల్లా సమగ్రభివృద్ధికి భవిష్యత్తు పోరాటాలకు సిపిఎం రాష్ట్ర మహాసభలులో చర్చిస్తామని అన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి.వెంకన్న, గంటా శ్రీరామ్, ఎం.అప్పలరాజు, అర్.శంకర్రావు, జి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## శెట్టి బలిజ కులస్తుల కేటాయించిన మద్యం షాప్‌కు దరఖాస్తుల ఆహ్వానం..



గొలుగొండ, జనవరి 28, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన శెట్టిబలిజి కులస్తులకు మద్యం షాపులు కేటాయింపులో గొలుగొండ ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సర్కిల్ పరిధిలో ఒక దుకాణం కేటాయించారని సిఐ రామకృష్ణ తెలిపారు. గొలుగొండ, నాతవరం ఈ రెండు మండలాల పరిధిలో ఒక్క దుకాణముకు శెట్టిబలిజ కులస్తుల నుండి దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. ఫిబ్రవరి 5వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు దరఖాస్తులను ఆన్లైన్లో గాని, నేరుగా కార్యాలయంలో గాని నమోదు చేసుకోవచ్చని తెలియజేశారు. దరఖాస్తు రుసుము 2 లక్షలగా నిర్ధారించారని కావున దరఖాస్తుదారులు అనకాపల్లి జిల్లా పరిధిలో వారే ఉండాలని కోరారు. శెట్టి బలిజ కులస్తులు కుల ధృవీకరణ పత్రం నివాస పత్రం దరఖాస్తుతో జత పరచాలని ఈ సందర్భంగా తెలియపరిచారు. దరఖాస్తుదారులు గమనించి ప్రభుత్వం నిర్ణయించిన పరిధిలో పూర్తి వివరాలతో రాష్ట్రం నమోదు చేసుకోవాలని సీఐ తెలిపారు.

## 13 ఏళ్ల బాలికపై అత్యాచారం చేసిన రూపేష్‌ని ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ నిర్వహించి శిక్షించాలి..

### పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించిన ఎస్ఎఫ్ఐ, సిఐటియు, ఐద్వ సంఘాలు..

ఎలమంచిలి, జనవరి 28, ప్రభాతవార్త




13 ఏళ్ల బాలికపై అత్యాచారం చేసిన రూపేష్‌ని ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ నిర్వహించి శిక్షించాలని మద్యం మత్తు పదార్థాలు అరికట్టాలని పూర్తిస్థాయిలో ప్రభుత్వం నిషేధించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ జిఐటియు అద్వ సంఘాలు ఆధ్వర్యంలో పట్టణంలోని కాంప్లెక్స్ వద్ద నుండి పాత ప్రభుత్వ ఆసుపత్రి వరకు ర్యాలీ నిర్వహించి కాంప్లెక్స్ జంక్షన్ వద్ద మానవహారం నిర్వహించి తాసిల్దార్‌కి వినతిపత్రం సమర్పించిన సంఘాలు. సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్ శివాజీ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రమణ, ఐద్వ జిల్లా అధ్యక్షులు పి.మాణిక్యంలో మాట్లాడుతూ మైనర్ బాలికను అత్యాచారం చేసిన నిందితుడు రూపేష్ నీ పాస్టర్ కోర్టు ద్వారా విచారణ నిర్వహించి చట్ట ప్రకారం శిక్ష విధించాలని బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని బాధ్యత బాలికకు పూర్తి చదువు బాధ్యత ప్రభుత్వమే తీసుకుని కుటుంబంలో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం ఇవ్వాలని ఎలమంచిలి మండలంలో విచ్చలవిడిగా బెల్టు షాపులు పెరిగాయని వీటి నియంత్రించడంలో పోలీసులు ప్రభుత్వం వైఫల్యం చెందాయని కూటమి ప్రభుత్వ హయాంలో మహిళలకు పాఠశాలలు ఆట ప్రదేశాల నుండి ఇంటిలో కూడా ఎక్కడా రక్షణ లేకుండా పోతుందని విమర్శించారు. ప్రభుత్వం అరికట్టకపోతే ప్రజా సంఘాలు భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కర్రీ అప్పారావు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎం బాలాజీ, హరిద్వార్ జిల్లా ఉపాధ్యక్షులు రాలు ఆర్ లక్ష్మి, ఎలమంచిలి డివిజన్ కార్యదర్శి సిహెచ్ మంగ, ఎస్ఎఫ్ఐ నాయకులు అభి, రాము, సునీల్, కృప, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠశాలను సందర్శించిన బిగ్ హెల్ప్ ప్రతినిధి

నక్కపల్లి, జనవరి 28, ప్రభాతవార్త



మండలంలోని వేంపాడు ఉన్నత పాఠశాలను బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ మేనేజింగ్ ట్రస్టీ ప్రతినిధి సరోజినీ సందర్శించారు. ఆమె చేతుల మీదుగా విద్యార్థులకు జనవరి నెల స్టేషనరీ అందజేశారు. పూర్వ విద్యార్థులు ప్రతి ఒక్కరితో పాఠశాల అభివృద్ధిపై చర్చించారు. పిల్లలని బాగా చదువుకోవాలని చాంద్ భాషా లాగా స్ఫూర్తిదాయకంగా ఉండాలని ప్రేరణ ఇవ్వడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కమిటీ సభ్యులు,ఉపాధ్యాయ బృందం అందరూ అంతేకాకుండా విద్యార్థులు కూడా బిగ్ హెల్ప్ సంస్థకి ప్రతినిధి సరోజినీకి ధన్యవాదాలు తెలిపారు.



## ఘనంగా తాడిపెద్దు సంబరం..!

నక్కపల్లి, జనవరి 28, ప్రభాతవార్త

మండలంలోని గునుపూడి గ్రామంలో తాడిపెద్దు ఈనెల 17వ తేదీన న శివైక్యం ఆ సందర్భంగా మంగళవారం ఘనంగా సంబరం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్న సమారాధన కార్యక్రమంలో నిర్వహించారు భక్తులు అన్నప్రసాదాలను స్వీకరించారు. సోమవారం రాత్రి గ్రామంలో తప్పుడు గుళ్ళు, సువారాటలు కోలాటాలుతో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో గుడిపూడి సర్పంచ్ చిన్న పేర్రాజు, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు అయినంపూడి బంగారు రాజు, నారాయణ రాజు సురేష్ రాజు, బాబ్జి, నాగేషు, రమణ శ్రీను, కే.శీను, సాయి రాజు, గునుపూడి యాదవ సంఘం నాయకులు, యూత్ సభ్యులు గునుపూడి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వీడియో కాన్ఫరెన్స్ హాజరైన జడ్పీ సీఈవో

నక్కపల్లి, జనవరి 28, ప్రభాతవార్త



రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ మంగళవారం సాయంత్రం ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ కు అప్పటికి తను ఉన్న ప్రదేశం అయిన నక్కపల్లి మండల పరిషత్ కార్యాలయం వద్ద హాజరయ్యారు. కమిషనర్ కృష్ణ తేజ పంచాయతీల అభివృద్ధి విషయాలపై పలు సూచనలు చేశారు. ఆయనతో పాటు మండల స్థాయి అధికారులు, ఎండిఓ దెందుకూరు సీతారామరాజులు హాజరయ్యారు.

## సహకరించండి సంతృప్తికరంగా పని చేద్దాం: ప్రజాప్రతినిధులకు సీఈవో సూచన..!



నక్కపల్లి, జనవరి 28, ప్రభాతవార్త

మండల పరిషత్ అభివృద్ధి విషయంలో అందరూ కలిసికట్టుగా పనిచేస్తే మంచి అభివృద్ధిని చూసేందుకు సంతృప్తి చెంచేందుకు అవకాశం ఉంటుందని ఉమ్మడి జిల్లా పరిషత్ సీఈఓ కె. నారాయణ మూర్తి, మండల స్థాయి ప్రజా ప్రతినిధులకు సూచించారు. మంగళవారం నక్కపల్లి వచ్చిన సందర్భంగా ఆయన మండల పరిషత్ కార్యాలయం సంబంధించిన పలు అభివృద్ధి పనులు వివరాలు అడిగి తెలుసుకుని రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మండల స్థాయి అధికారులు పనితీరును అభినందించారు. అనంతరం రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ మండలానికి సంబంధించిన ప్రజాప్రతినిధుల పరిస్థితులపై ఆయనకు వివరించారు. ఆయనతోపాటు ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం జడ్పిటిసి గోశల కాసులమ్మ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, అదనపు ఉపాధ్యక్షులు వెలగ ఈశ్వరరావు లతోపాటు పలువురు ప్రజా ప్రతినిధులు నిధులు పంచాయతీలకు సంబంధించిన నిధులు విషయమై ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఎండిఓ దెందుకూరి సీతారామరాజు మండలానికి సంబంధించిన కొన్ని విషయాలు ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా సీఈఓ మాట్లాడుతూ ఎవరికీ ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకుంటామని ఏ సమస్యను దృష్టికి తీసుకురామని కోరారు. ఆయనతోపాటు తాసిల్దార్ ఆర్ .నరసింహమూర్తి, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు అయినంపూడి బంగారు రాజు (మణి రాజు) ,గొర్ల గోవిందు, పొడగట్ల పాపారావు, మన బాల తాతారావు తదితరులు ఉన్నారు.

## జడ్పీ సీఈఓ, ఎండిఓ, తాసిల్దారులకు ఘన సత్కారం..!

నక్కపల్లి, జనవరి 28, ప్రభాతవార్త



గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉమ్మడి విశాఖ జిల్లా స్థాయిలోని మండల స్థాయిలోని విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసిన అధికారులకు అరుదైన గౌరవం దక్కింది ఈ మేరకు వైఎస్ఆర్సిపి నాయకులు జెడ్పీ సీఈఓ పి నారాయణమూర్తి నక్కపల్లి వచ్చిన సందర్భంగా ఆయనను ఎండిఓ దెందుకూరు సీతారామరాజు తాసిల్దార్ ఆర్ నరసింహ మూర్తిలను రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ నాయకత్వంలో ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జడ్పిటిసి గోశల కాసులమ్మ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, అదనపు ఉపాధ్యక్షులు వెలగ ఈశ్వరరావు, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు ఐనంపూడి మణి రాజు, పొడగట్ల పాపారావు, గొర్ల గోవిందు, మన బాల, తాతారావు, వెదుళ్ళ రమణ, తదితరులు సత్కరించిన వారిలో ఉన్నారు. వారి సేవలను మండలానికి జిల్లా కి ఎంతో అవసరమని రామకృష్ణ ఈ సందర్భంగా అన్నారు.

## త్రాగునీటి పథకాల నిర్వహణను పరిశీలించిన జడ్పీ సీఈవో నారాయణమూర్తి..

ఎలమంచిలి, జనవరి 28, ప్రభాతవార్త



జిల్లాలోని సమగ్ర రక్షిత మంచినీటి పథకాల నిర్వహణ తీరును పరిశీలించి, ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి నారాయణమూర్తి అన్నారు, మంగళవారం మండలం ఏటికొప్పాక గ్రామాన్ని ఆయన సందర్శించి పంచాయతీ కార్యాలయంలో ఆర్డబ్ల్యూఎస్. మండల పరిషత్ పంచాయతీ అధికారులు. స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలంలో రక్షిత మంచినీటి పథకాల పనితీరును అధికారులను అడిగి తెలుసుకుని పలు సూచనలు అందించారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో సీఈవో మాట్లాడుతూ జిల్లాలో 45 సిపిడబ్ల్యూఎస్ పథకాలు ఉండగా ఇప్పటికి 22 స్కీములను స్వయంగా పర్యవేక్షించడం జరిగిందన్నారు. మిగిలిన స్కీములను ఫిబ్రవరి నెలాఖరు నాటికి పరిశీలించడం జరుగుతుందన్నారు. నిర్వహణ తీరును పరిశీలించడంతోపాటు సమస్యలు ఏమైనా ఉంటే గుర్తించి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. స్థానిక అధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి వీటిని పర్యవేక్షించి ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా చేయమని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కేవెస్ కొండలరావు, ఏవో ప్రసాద్, సర్పంచ్ భజంత్రీల లక్ష్మి, మాజీ సర్పంచ్ కాండ్రకోట చిరంజీవి, ఉప సర్పంచ్ సింహాచలం, పంచాయతీ సెక్రెటరీ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

### మల్ల రూపేష్‌ను హాకీ సంఘము నుండి

## శాశ్వతంగా తొలగిస్తున్నాం... కార్యదర్శి కొటారు నరేష్

ఎలమంచిలి, జనవరి 28, ప్రభాతవార్త



హాకీ తేడా చరిత్రకు మచ్చ తెచ్చిన సంఘటనకు కారణమైన హాకీ క్రీడాకారుడు మల్ల రూపేష్ ను హాకీ సంఘము నుండి శాశ్వతంగా తొలగిస్తున్నామని, రాష్ట్ర హాకీ సంఘం ఆదేశాలు మేరకు లైంగిక ఆరోపణలతో అరెస్టు కాపడిన మల్ల రూపేష్ పట్ల ఆశిసంఘం మీ చర్యలు తీసుకోవడం జరిగిందని అసోసియేషన్ కార్యదర్శి నరేష్ తెలియజేశారు. సాటి క్రీడాకారునిపై లైంగిక వేధింపులకు పాల్పడడం దారుణమని అటువంటి చర్యలను హాకీ సంగం తీవ్రంగా ఖండిస్తుందని తెలియజేశారు. భవిష్యత్తులో ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడే ప్రవర్తన కనిపించిన ఏ క్రీడాకారులైన హాకీ నుండి బహిష్కరిస్తామని తెలియజేశారు. బాధిత క్రీడాకారుని హాకీ సంఘం అన్ని విధాల అండగా నిలుస్తుందని తెలిపారు. అనకాపల్లి హాకీ సంఘం అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి ఆఖికళాకారులు మల్ల రూపేష్ సంఘం నుంచి తొలగిస్తున్నట్లు నిర్ధారించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రాంబాబు రాజులు పాల్గొన్నారు.

## జడ్పీ సీఈఓని సత్కరించిన వీసం నానాజీ



నక్కపల్లి, జనవరి 28, ప్రభాతవార్త

ఉమ్మడి విశాఖ జిల్లా జడ్పీ సీఈఓ పి.నారాయణ మూర్తిని నక్కపల్లి మండల పర్యటనకు వచ్చిన సందర్భంగా ఆయనను మండల పరిషత్తు ఉపా ధ్యక్షులు వీసం నానాజీ ఘనంగా సత్కరించారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమ అధికారిగా ప్రశంసలందుకున్న సందర్భంగా నక్కపల్లి రావడం సంతోషంగా ఉందని నానాజీ అన్నారు. ఆయనతోపాటు జడ్పిటిసి గోసల కాసులమ్మ, అదనపు ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావు ఉన్నారు.

## పైలెట్ ప్రాజెక్టును పరిశీలించిన జడ్పీ సీఈఓ..

### వేసవిలో నీటి ఎద్దడి లేకుండా ప్రణాళికలు సిద్ధం చేయాలి: సీఈఓ నారాయణమూర్తి



నక్కపల్లి, జనవరి 28, ప్రభాతవార్త

మండలంలోని ఉద్దండపురం వద్ద నిర్మించిన పైలెట్ ప్రాజెక్టు పనులను భవిష్యత్తులో జరగాల్సిన పనులను ఉమ్మడి విశాఖ జిల్లా జడ్పీ సీఈవో పి.నారాయణమూర్తి మంగళవారం క్షుణ్ణంగా పరిశీలించారు. ముందుగా ప్రాజెక్టు తాలూకా పూర్తి వివరాలను డిఇ ఆనంద్ వివరించారు. జరుగుతున్న పనులే కాకుండా భవిష్యత్తులో చేపట్టాల్సిన పనులు విషయమై ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో మాట్లాడారు. సిపిడబ్ల్యూ పథకం ద్వారా ఈ పైలెట్ ప్రాజెక్టు ఏర్పాటు చేయడం జరిగిందని, దీనిద్వారా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నీటిని అందించాల్సిన బాధ్యత అందరి పైన ఉందని, అందుకోసం నీటిపారుదల శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఈ మేరకు సూచించారు. అనంతరం నీటి పంపింగ్, శుద్ధి యంత్రం నీటిలో క్లోరిడేషన్ చేసే పరికరం లకు సంబంధించిన ల్యాబ్‌లను పరిశీలించారు. అనంతరం ఆయన అధికారులతో మాట్లాడుతూ రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని ముందుగానే ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, ఏ గ్రామంలో కూడా నీటి ఎద్దడి లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. ఈ మేరకు మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీతో పాటు జడ్పిటిసి గోసల కాసులమ్మ, అదనపు ఉపాధ్యక్షులు వెలగ ఈశ్వరరావు, ప్రాజెక్టు కు సంబంధించి పనులు వేగవంతంగా పూర్తి చేసి గ్రామాలకు నీటిని అందించాలని కోరారు. వారితోపాటు ఆర్డబ్ల్యూఎస్ జేఈ నాగభూషణం తదితరులు ఉన్నారు.

## బిజెపి పార్టీ కార్యాలయంలో సంవిధాన్ గౌరవ్ దివాస్ అభియాన్ కార్యక్రమం..

ఎలమంచిలి, జనవరి 28, ప్రభాతవార్త



భారతీయ జనతా పార్టీ జాతీయ పార్టీ అదేశాల మేరకు బిజెపి యలమంచిలి పట్టణ అధ్యక్షులు బోద్దపు శివ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా బీజేపీ నిర్వహిస్తున్న, సంవిధాన్ గౌరవ్ దివాస్ అభియాన్ కార్యక్రమాన్ని బిజెపి కార్యాలయంలో నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ పట్టణ ఇన్చార్జి వుడా రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంవిధాన విధాన్ గౌరవ్ అభియాన్ కార్యక్రమం ద్వారా భారతరత్న భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగము రూపకల్పనలో వారినిబద్ధత గురించి తెలియజేయడం తెలిపారు. అంతేకాకుండా రాజ్యాంగము అమల్లోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వాడ వాడిలా అన్ని పోలింగ్ బూత్‌లలో ఈ సంవిధాన్ గౌరవ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, భారత రాజ్యాంగంలోని అన్ని అంశాలపై ప్రజలకు వివరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ నాయకులు తెరపల్లి అప్పలరాజు, నియోజవర్గ కో కన్వీనర్ నక్క శివశంకర్, జిల్లా ఓబీసీ మూర్చ జనరల్ సెక్రెటరీ పిట్ట దాసుబాబు, మాజీ జిల్లా సెక్రెటరీ పప్పీ ఈశ్వరరావు, టౌన్ ఇన్చార్జి రాజాన సత్యనారాయణ, సేనాపతి జయంత్, సంతోష్, హరీ, సత్యనారాయణ రాజు, రమణ, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెలుగు యానిమేటర్స్ పెండింగ్ వేతనాలు చెల్లించాలి

చింతూరు, జనవరి 28, ప్రభాతవార్త



వెలుగు వివోఏ యానిమేటర్స్ పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తు చింతూరు ఐటీడిఏ ముందు చెపట్టిన దీక్ష మంగళవారం 2వ రోజుకు చేయరు కుంది. రాష్ట్రవ్యాప్తంగా 28 వేల మంది వివోఏలు పొదుపు సంఘం మహిళలకు దీర్ఘకాలంగా సేవలందిస్తు న్నా, గత వైసిపి ప్రభుత్వం మూడు సంవత్సరాల పని చేసిన వివోఏలను తొలగించి వారి స్థానంలో కొత్తవారిని తీసుకోవాలని, 2019 నవంబర్ నెలలో సర్కులర్ జారీ చేసింది. అప్పటి నుండి నేటి వరకు కాలపరమితి సర్కుల రద్దు చేయాలనీ,ఉద్యోగ భద్రత కల్పించాలని, హెచ్ఆర్. పాలసీ అమలు చేయాలనీ,గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం. కల్పించాలని, జండర్ పేరుతో తొల గింపులు ఆపాలని కోరుతూ ఆందోళన చేస్తున్నారు. సిఐటియు మండల కమిటీ సభ్యులు కారం సుబ్బా రావు. పిఎన్ఎం మండల నాయకులు పత్రా రమేష్, వివోఏ లా నాలుగు మండల నాయకులు. గొర్రె లక్ష్మయ్య, రత్తయ్య, దూలమ్మ, రత్నకుమారి, లీలావతి, దుర్గాదేవి, అనసూయ, మల్లయ్య, పాల్గొన్నారు.

## చలి అరుకు ఉత్సవం విజయవంతం చేయండి : కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్



అరకులోయ, జనవరి 28, ప్రభాతవార్త

అరకులోయలో జరగనున్న అరకు చలి ఉత్సవం ను అందరూ సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. జనవరి 31, ఫిబ్రవరి 1, 2 తేదీలలో చలి అరకు ఉత్సవం నిర్వహిస్తామని చెప్పారు. మం గళవారం హరిత రిసార్ట్స్ గోష్టి సమావేశంలో అన్ని శాఖల అధికారులతో అరుకు ఉత్సవం నిర్వహణ పై సమావేశం నిర్వహించారు. ఏ ఏ శాఖలు ఏ ఏ పనులు చేపట్టాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. అరుకు చలి ఉత్సవంలో గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ట్రాఫిక్‌కు ఏర్పాట్లకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. ప్రదర్శన స్టాల్స్, సౌండ్ సిస్టం, మారథాన్ ర్యాలీ, వాహనాల పార్కింగ్ ఇబ్బందులు లేకుండా తగిన ఏర్పాటు చేయాలని చెప్పారు. ఉత్సవం మూడు రోజులు మెరుగైన పారిశుధ్యం పనులు చేపట్టాలని పంచాయతీ విభాగం అధికారులకు చెప్పారు. అంతరాయం లేని విద్యుత్తు సరఫరా చేయాలని ట్రాన్స్కో అధికారులకు సూచించారు. పెయింటింగ్ పోటీలు నిర్వహించాలని చెప్పారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గిరిజన వంటకాలు ఏర్పాటు చేసి విక్రయించాలని సూచించారు. మొబైల్ సిగ్నల్ ఇబ్బందులు లేకుండా వీల్స్ ఆన్ సెల్ఫోన్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. 31 నడిగ్రీ కళాశాల నుండి స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ కూడలి వరకు తిరిగి డిగ్రీ కళాశాల వరకు మారతాన్ నిర్వహిస్తారని అదేవిధంగా బోర్ర జంక్షన్ నుండి డిగ్రీ కళాశాల మైదానం వరకు సైకిల్ ర్యాలీ నిర్వహిస్తారని చెప్పారు. హేలీ టూరిజం గోడపత్రికను ఆవిష్కరించారు. అరకు ఉత్సవానికి 7 వేల నుండి పదివేల మంది పర్యాటకులు, ప్రజలు సందర్శిస్తారని అధికారులు జిల్లా కలెక్టర్‌కు వివరించారు. జాయింట్ కలెక్టర్ డా.ఎం జె అభిషేక్ గౌడ్, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి వి. అభిషేక్, సబ్‌కలెక్టర్ శౌర్యమన్ పటేల్, ఏఎస్పి ధీరజ్, గిరిజన సంక్షేమ శాఖ ఈఈలు కె వేణుగోపాల్, జి.డేవిడ్ రాజు,డిఆర్డిఏ పిడి వి.మురళి, గిరిజన మ్యూజియం క్యూరేటర్ మురళి, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్‌బిఎస్ నందు, జిల్లా ఉద్యానవనాధికారి రమేష్ కుమార్‌రావు, ఐసిడిఎస్ పిడి ఎన్. సూర్యలక్ష్మి, డిపిఆర్ఓ పి.గోవిందరాజులు, తాహసిల్దార్లు, ఎంపీడీవోలుఈవెంట్ మేనేజర్లు పాల్గొన్నారు.

## పద్మాపురం బొటానికల్ గార్డెన్‌ను పునః ప్రారంభించిన పిఓ అభిషేక్




అరకులోయ, జనవరి 27, ప్రభాతవార్త

అరకులోయలో ఆధునీకరణ పనులు పూర్తి చేసుకున్న పద్మాపురం బొటానికల్ గార్డెన్ ను పాడేరు ఐటిడిఏ పీఓ అభిషేక్ ప్రారంభిం చారు. పర్యాటకలను మరింత ఆకర్షించే విధంగా గార్డెన్ లో సుమారు రూ.70 లక్షలతో ఆధునీకరణ పనులు చేపట్టారు. పద్మాపురం గార్డెన్ ముఖ ద్వారం తో పాటు గార్డెన్‌లో సందర్శకులను ఆకర్షించే విధంగా ఏర్పాట్లు చేశారు. దీనికి తోడు రాత్రి 10 గంటల వరకు గార్డెన్‌కు ప్రవేశం కల్పించడంతో విద్యుత్ వెలుగులను ఏర్పాటు చేశారు. రానున్న రోజుల్లో పద్మాపురం బొటానికల్ గార్డెన్ అరకు అందాలలో ప్రముఖంగా నిలుస్తోందని ఈ సందర్భంగా పాడేరు ఐటిడిఏ పిఓ అభిషేక్ చెప్పారు. బొటానికల్ గార్డెన్ లో మొక్కల గురించి తెలుసుకోవడమే కాకుండా, పర్యాటకులను ఆకర్షించే విధంగా ఏర్పాటు చేశామన్నారు. కాగా బొటానికల్ గార్డెన్ ప్రారంభోత్సవం సందర్భంగా పిఓ గార్డెన్ మొత్తం కలిగే తిరిగారు.

## అరకులోయలో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

అరకులోయ, జనవరి 28, ప్రభాతవార్త

అరకులోయ ఉపకేంద్రం పరిధిలో నేడు 33/11 కెవి మరమత్తులు పనులు జరుపుతున్న నేపథ్యంలో విద్యుత్ సరఫరాను ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు నిలిపి వేస్తున్నట్లు ఏపిఈపిడిసిఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అప్పారావు తెలిపారు. మంగళవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ 33/11 కెవి అరకు విద్యుత్ ఉపకేంద్రం నందు మరమ్మతులు చేపడుతున్నామన్నారు. దీనివలన ఉపకేంద్రం పరిధిలో ఉన్న అరకు (అంజోడ) ఫీడెర్, సుంకరమెట్ట ఫీడెర్, హట్టగూడ ఫీడెర్‌ల విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు తెలియజేశారు. ఇందువలన అరకులోయ మండలంలోని 14 పంచాయతీ లతో పాటు డుంబ్రిగుడ మండలం అరకు సంతబయలులో కూడా విద్యుత్ సరఫరాకు అంతరాయము ఏర్పడుతుందన్నారు. విద్యుత్ వినియోగ దారులు విషయాన్ని గమనించి అందరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేసారు.

## సమస్యలు పరిష్కరించాలని ట్రైకర్ చైర్మన్‌కి వినతి

డుంబ్రిగుడ రూరల్, జనవరి 28, ప్రభాతవార్త

మండలంలోని నెలకొన్న సమస్యలను పరిష్కరించిన కోరుతూ ట్రైకర్ చైర్మన్ శ్రీనివాసరావుకు ఏసీస్ మాజీ చైర్పర్సన్ కొమ్ములూరు ఆధ్వర్యంలో మండల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం వినతిపత్రంలో అందజేశారు. గిరిజన ప్రాంతాల సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక సర్వ చూపించాలని నా పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## మల్టీపర్పస్ బిల్డింగ్ నిర్మాణానికి 60 లక్షలు మంజూరు

గూడెంకొత్తవీధి, జనవరి 28 (ప్రభాతవార్త :



మండలంలో జీకేవీధి పంచాయితీ ది కొత్తూరు గ్రామంలో కేంద్ర ప్రభుత్వ నిధులతో సుమారు 60 లక్షల అంచనా వ్యాయంతో మంజూరైన మల్టీపర్పస్ బిల్డింగ్ నిర్మాణ పనులను ఎంపీపీ బోయిన కుమారి, సర్పంచ్ సుభద్ర కొర్రబుకియా కొట్టి ప్రారంభించారు. 300 గృహాలకు ఒక సామాజిక భవనం మంజూరైనట్లు ఎంపీపీ తెలిపారు. లక్షల రూపాయలు వెచ్చించి కేంద్ర ప్రభుత్వం ఆదివాసి ప్రజల కోసం అందిస్తున్న ప్రతి అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కూటమి నాయకులన్నారు. ప్రత్యేక నిధులతో గ్రామాల అభివృద్ధికి కార్యచరణ చేయడం సంతోషమన్నారు. టీడీపి మండల అధ్యక్షుడు ముక్కల రమేష్, భాజపా మండల అధ్యక్షుడు కాకారి శేఖర్, జనసేన మండలాధ్యక్షుడు కొయ్యం బాలరాజు, మాజీ జెడ్పీటీసి గంట నలిని, మాజీ సర్పంచ్ పసుపులేటి రామకృష్ణ,టీఎన్ఎస్ఎఫ్ మాజీ కార్యదర్శి ముక్కల కళ్యాణి, ఉప సర్పంచ్ రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## విజేతలకు 50 వేలు బహుమతి ఇచ్చిన ఎమ్మెల్యే శిరీష

రంపచోడవరం, జనవరి 28, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు సొంత నగదు రూ.50 వేలను ఇచ్చిన ఎమ్మెల్యే శిరీష విజయభాస్కర్ దంపతులు.. మంగళవారం అడ్డతీగల మండలం అడ్డతీగల ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు జరిగిన అల్లూరి సీతారామరాజు మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ కు ముఖ్య అతిథులుగా రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే శిరీష విజయభాస్కర్ దంపతులు హాజరు అయ్యారు. ఈ టోర్నమెంట్లో మొదటి విజేతగా నిలిచిన రఘు క్రెస్ట్ టీం వారికి 30 వేల రూపాయలను, రన్నర్ గా నిలిచిన దినేష్ లెవెన్స్ టీం వారికి 20వేల రూపాయల క్యాష్ ప్రైజ్ మనీని అందించడం జరిగింది. ఎమ్మెల్యే శిరీష మాట్లాడుతూ యువత చదువుకు దూరమౌతూ, చెడు అలవాట్లకు గురికాకుండా ఉండాలని, మద్యానికి, గంజాయికి దూరంగా ఉండాలని యువతను ఉద్దేశించి మాట్లాడారు. అదేవిధంగా ఎన్నో మంచి లక్ష్యాలతో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బాలయోగి, వెంకటలక్ష్మి, గొల్లపూడి పెద్దిరాజు, సిద్ధు, జయరాం, సీతామహాలక్ష్మి, యువతి యువకులు, కూటమి పార్టీల శ్రేణులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సర్పంచ్ అధ్యక్షతన గ్రామసభ ఏర్పాటు..



రంపచోడవరం, జనవరి 28, ప్రభాతవార్త

. జనవరి 28 ప్రభాతవార్త. మారేడుమిల్లి మండలం దొర చింతలపాలెం గ్రామ పంచాయతీ సర్పంచ్ ఉలుగుల కాసులమ్మ అధ్యర్యంలో జీపీడీపీలో భాగంగా గ్రామ సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్త పనుల గుర్తింపునకు తీర్మానం చేయడం జరిగిందని పంచాయితీ కార్యదర్శి రవ్వ రాహుల్ తెలిపారు. ధారావాద గ్రామంలోని బొడ్డపాకల వీధిలో రోడ్డు నిర్మాణం కొరకు, శ్రీపురంగ్రామంలో మంచినీటి సరఫరా కొరకు, దొరచింతలపాలెంలో మంచినీటి సరఫరా కొరకు గ్రామసభలో తీర్మానించడం జరిగిందని తెలిపారు. సచివాలయ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

### 20లక్షల ఉద్యోగ కల్పన లక్ష్యంగా

## ఏ.పి రాష్ట్రంలో పారిశ్రామిక విప్లవం చంద్రబాబుకే సాధ్యం

### రాష్ట్ర జీసీసీ ఛైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్



అనంతగిరి,జనవరి28,ప్రభాతవార్త

అల్లూరి సీతారామ రాజు జిల్లా అరకు నియోజక వర్గం అనంతగిరి మండల విలేకర్ల తో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టీడీపీ కూటమి ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక రంగం తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తుం దని రాష్ట్ర జీసీసీ ఛైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు ఈ సందర్భంగా రాష్ట్ర జీసీసీ ఛైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో గత వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమం గాలికి వదిలి జగన్ ప్రభుత్వం పరిపాలించిందని జగన్ ప్రభుత్వంలో పారిశ్రామిక వేతలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు బయపడేవారని టీడీపీ కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమంతో పాటు నిరుద్యోగ యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు బృందం దావోస్ లో అనేక దేశ విదేశీ కంపెనీల దిగ్గజ పారిశ్రామిక వేతలతో కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని కోరారని 2014 లో రాష్ట్ర విభజనతో నష్టపోయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని కాపాడేందుకు విశాఖపట్నంలో మూడు సార్లు రాష్ట్రంలో పారిశ్రామిక పెట్టుబడుల కొరకు మూడు సార్లు సదస్సులు నిర్వహించగామని దావోస్ దక్షిణ కొరియ దేశంలో పర్యటించి అన్ని రంగంలో కలిపి 11.77 లక్షల కోట్లు పెట్టుబడులు తీసుకొచ్చి బ్రాండ్ ఏ.పిగా తీర్చిదిద్దామని వైసీపీ ప్రభుత్వంలో పారిశ్రామిక పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వచ్చే వారు కాదని ఇప్పటికి రాష్ట్రానికి 6లక్షల కోట్లకు పైగా పెట్టుబడులతో సుమారు 50కంపెనీలు రాష్ట్రంలో వచ్చాయని దీని వల్ల 40వేల ఉద్యోగ అవకాశాలు లభించాయని ఇది కేవలం విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు నాయుడికే సాధ్యమని ఒక జూమ్ కాల్ తోనే ఆరసెల్ మిట్టల్ నిప్పన్ స్టీల్ కంపెనీతోనే మాట్లాడి రాష్ట్రానికి 1.46లక్షల కోట్లు పెట్టుబడులను తీసుకొచ్చిన ఘనత నారా లోకేష్ గారిదని జనవరి 8న విశాఖలో 2లక్షల కోట్ల రూపాయల ప్రాజెక్ట్ లకు ప్రధాని నరేంద్ర మోదీ శంకుస్థాపన చేసారని రాష్ట్రంలో ఉన్న మేధావులు విద్యావంతులు నిరుద్యోగులు రైతులు కోరిక మేరకు టీడీపీ కూటమి ప్రభుత్వం ఏర్పడిందని కూటమి ప్రభుత్వంలో చంద్రబాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర జీసీసీ ఛైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బిడ్డ లక్ష్మణ్ శ్యామ్ దుంబేరీ శ్యామ్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం

పాడేరు, జనవరి 28, ప్రభాతవార్త

పాడేరు శ్రీశ్రీశ్రీ మోదకొండ అమ్మవారి ఆలయంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటబాబు ఆధ్వర్యంలో మంగళవారం అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్న ప్రసాద కార్యక్రమంలో అమ్మ వారిని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులు అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ వంజంగి కాంతమ్మ హాజరు కాగా కమిటీ సభ్యులు పాల్గొని భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించారు.



### ఆదివాసుల మనోభావాలను, దబ్బతిస విధంగా స్పీకర అయ్యన్నపాత్రుడు మాట్లాడం సరికాదు

## ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ

పాడేరు,జనవరి28, ప్రభాతవార్త



నిన్న విశాఖలో జరిగిన పర్యాటక పెట్టుబడి దారుల సదస్సులో ఆదివాసుల రక్షణ కవచం గుండెకాయ లాంటి 1/70 చట్టానికి సడలింపులు ఇవ్వాలని స్పీకర్ అయ్యన్న పాత్రుడు మాట్లాడం సరైనది కాదని. ఆదివాసులు మనోభావాలు దెబ్బతీసే విధంగా స్పీకర్ మాట్లాడడం ఆదివాసి పాలసీ పేరుతో కార్పొరేట్లకు ఆదివాసుల భూములను కట్టబెట్టే కుట్రలో భాగమేనని ,తక్షణమే స్పీకర్ మాట్లాడిన మాటలను ఉపసంహరించుకోవాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ. ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వంతల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. హొటల్లో హొటల్లు కట్టడం, లాడ్జీలు కడితే అభివృద్ధి చెందదని, ఆదివాసుల పండిస్తున్న పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తే, ఆదివాసి మారుమూల ప్రాంతంలో విద్యా, వైద్య, రోడ్డు సాగునీరు, తాగునీరు, ఆదివాసులకు అందిస్తే ఆదివాసి ప్రాంతం అభివృద్ధి చెందుతుందని వారన్నారు అదేవిధంగా, అనంతగిరి,అరుకు, డుంబ్రిగూడ,పాడేరు, వంజంగి, తాజంగి, కొత్తపెల్లి, టూరిజ ప్రాంతాల నుండి కోట్లాది రూపాయలు ఆదాయం వస్తుందనీ ఆ నిధులు పంచాయతీలకు 25 శాతం ఖర్చు పెట్టవలసి ఉన్నప్పటికీ, టూరిజం నుండి వస్తున్న ఆదాయం నిధులు ఎక్కడ ఖర్చు పెడుతున్నారనీ అయన ప్రశ్నించారు.ఆ నిధులు ఏమవుతుందో అర్థం కాని పరిస్థితి ఉందన్నారు.టూరిజం ఆదాయం సంబంధించి శ్వేత పత్రం విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఆదివాసులకు భారత రాజ్యాంగం కల్పించిన చట్టాలు హక్కులను కాపాడవలసిన జిల్లా అధికారులే సడలింపుకు అప్రూవల్ పంపిస్తాం అనడం 1/70 చట్టానికి దిక్కరించడమేనని, ఆదివాసుల కోసం పనిచేసే అధికారులు, ఆదివాసీల అభివృద్ధికి మాట్లాడకుండా, ఐటీడీఏను ఇండియన్ టూరిజం దెవలప్మెంట్ ఏజెన్సీగా మార్చి వేస్తున్నారన్నారు. ఉన్న చట్టాలు అమలు చేయకుండా, వాటిని నిర్వీర్యం చేసే, పద్ధతిలో ఆ స్థాయి వ్యక్తి మాట్లాడడం మంచి పద్ధతి కాదన్నారు. ఆదివాసుల రక్షణ కవచంగా ఉన్న 1/70 చట్టం జోలికొస్తే ఆదివాసులుగా ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు తనీష్ కుమార్, ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల నాయకులు రాజారావు, ఎస్.బాలరాజు పాల్గొన్నారు.

## అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నను మర్యాద పూర్వకంగా కలిసిన జిసిసి ఛైర్మన్ కిడారి

పాడేరు, జనవరి 28, ప్రభాతవార్త



అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రు దుని జిసిసి రాష్ట్ర ఛైర్మన్‌గా బాధ్యతలు చేప ట్టిన తర్వాత కిడారి శ్రావణ్ కుమార్ మంగళ వారం అయ్యన్న నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ, తనపై నమ్మ కంతో జిసిసి ఛైర్మన్ బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకి ధన్యవాదాలు శ్రావణ్ తెలిపారు. అలాగే, ప్రభుత్వ పథకాల అమలులో పూర్తి నిబద్ధతతో పనిచేస్తానని స్పష్టం చేశారు. స్పీకర్ అయ్యన్న పాత్రుడు, ఛైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్‌ను ఈ సందర్భంగా అభినందనలు తెలియజేస్తూ ఛైర్మన్ విధుల్లో విజయం సాధించాలని స్పీకర్ ఆకాంక్షించారు. ప్రభుత్వ ప్రాజెక్టుల అమలులో ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అయ్యన్న సూచించారు.

## ప్రేరణలో గిరిజన యువతకు ప్రైవేట్ సెక్టార్లో ఉపాదికల్పన

డుంబ్రిగుడ రూరల్, జనవరి 28, ప్రభాతవార్త



ప్రేరణ కార్యక్రమం భాగంగా అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆద్వర్యంలో పెద్ద ఎత్తున గిరిజన యువతకు ఉద్యోగ కల్పన కోసం ఇన్నొబ్సోర్స్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్‌లో మంగళవారం పాడేరు శ్రీ మోద కొండమ్మ అమ్మవారి ఆలయ కళ్యాణ మండపంలో మొదటి విడతగా పాడేరు,జి.మాడుగుల, హుకుంపేట, పెదబయలు, ముంచింగ్ పుట్, రకు, డుంబ్రిగూడ, అనంతగిరి మండలాలకు చెందిన 10వ తరగతి, ఆపై విధ్యార్హత కలిగిన 450 మంది యువతకు ఇన్నొబ్సోర్స్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులతో జాబ్ ఇంటర్వ్యూలు నిర్వహించగా 327 మంది ఎంపికయ్యారు. ఎంపికైన అభ్యర్ధులకు వారి వారి విధ్యార్హతలను బట్టి టాటా ఎలక్ట్రానిక్స్, ఇతర ప్రైవేట్ కంపెనీల్లో ఉద్యోగాలు కల్పించనున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీఅమిత్ బర్దర్ మాట్లాడుతూ తాము చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని సద్వినియోగ పరుచుకొని ఆర్థికంగా, సామాజికంగా ఉన్నతంగా జీవించి తమ కుటుంబాలు మరియు తమ ప్రాంత అభివృద్ధికి పాటుపడాలని గిరిజన యువతకు ఎస్పీ అమిత్ బర్దర్ పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలోజిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బి.అప్పల నాయుడు, పాడేరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ డీ.దీనబంధు, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, బి.శ్రీనివాస రావు, జి.మాడుగుల సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ఎస్.షణ్ముఖ రావ్, జి.మాడుగుల ఎస్ఐ జె.రామకృష్ణ, పాడేరు, ముంచింగ్ పుట్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే ఈ ప్రేరణ కార్యక్రమం భాగంగా ఈ నెల 30న చింతపల్లి, ఫిబ్రవరి 1న రంపచోడవరం, 3న చింతూరులో వివిధ ప్రైవేట్ సెక్టార్ కంపెనీలలో/సంస్థలలో వివిధ ఉద్యోగాల కొరకు ఇంటర్వ్యూలను నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని ఎస్పీ అమిత్ బర్దర్ తెలిపారు.

## ఎట్టకేలకు బూదరాళ్ల పంచాయతీలో ' ఉపాధి'..!

### సంతోషం వ్యక్తం చేస్తున్న మారుమూల గిరిజనులు

కొయ్యూరు, జనవరి 28, ప్రభాతవార్త

వార్త ప్రభావం



ఎట్టకేలకు మండలంలోని అతి మారుమూల బూదరాళ్ల పంచాయతీ పరిధిలోని గ్రామాలలో 'ఉపాధి' పనులు ప్రారంభం అయ్యాయి. స్థానికంగా ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పనులు సక్రమంగా, సరిపడ లేక గిరిజనులు వలస బాట పట్టారన్న 'వార్త' ప్రభావంతో స్థానిక ఎంజిఎన్ ఆర్ఇజిఎస్ ఏపీవో, ఇతర సిబ్బంది స్పందించి బూదరాళ్ల పంచాయతీ పరిధి గ్రామాలలో ప్రత్యేకంగా పర్యటించి ఉపాధి పనుల కల్పనకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా మంగళవారం పంచాయతీ పరిధిలోని నూకరాయితోట, ముక్కుడుపల్లి తదితర గ్రామాల్లో ఉపాధి పనులు చురుగ్గా సాగాయి. దీనితో గిరిజనులు సంతోషం వ్యక్తం చేస్తూ, తమకు ప్రభుత్వం ఎల్లవేళలా ఉపాధి పనులు కల్పిస్తే తమకు వలస వెళ్లాల్సిన అవసరం లేదని, తమ ఆర్థిక, జీవన పరిస్థితిని పరిగణలోకి తీసుకొని నిత్యం ఉపాధి కల్పించాలని గిరిజనులు కోరుతున్నారు.

## గ్రామాల్లో మావోయిస్టు యాక్షన్ టీంలు.. పట్టిస్తే నజరానా..!

### కొయ్యూరు, మంప పోలీస్ స్టేషన్ల పరిధిలో వెలసిన వాల్ పోస్టర్లు

కొయ్యూరు, జనవరి 28, ప్రభాతవార్త



ప్రస్తుతం గ్రామాల్లో నిషేధిత మావోయిస్టులకు చెందిన యాక్షన్ టీములు సంచరిస్తున్నాయన్న అనుమానంతో పోలీస్ శాఖ నివా రణ చర్యలు చేపట్టినట్టు కనబడుతోంది. మండలంలోని మంప, కొయ్యూరు పోలీస్ స్టేషన్లో పరిధిలో వెలసిన వాల్ పోస్టర్లే ఇం దుకు నిదర్శనం. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన మావోయిస్టు యాక్షన్ టీం సభ్యులు గ్రామాల్లో సంచరిస్తున్నారని, వారి పేర్లు వెల్లడిస్తూ, వారి కదలికలను గుర్తించి సమాచారం తెలియజేసిన వారికి రూ. 5 లక్షల నుండి రూ. 10 లక్షల వరకు నజరానా ఇవ్వబడుతుం దని ఈ వాల్ పోస్టర్ల ద్వారా పోలీస్ శాఖ తెలిసింది. ఈ మేరకు మంప ఎస్సై శంకర్రావును వివరణ కోరగా- యాక్షన్ టీములు గ్రామాల్లో సంచరిస్తున్నట్టు సమాచారం ఉందని, ఎటువంటి అవాంచిత సంఘటనలు చోటు చేసుకోకుండా తమ వంతు నివారణ చర్యలు పోలీస్ శాఖ చేపడుతుందని, ఇందులో భాగంగానే వాల్ పోస్టర్లు అంటిస్తున్నట్టు తెలిపారు.

## అమినాబాద్‌లో పశు ఆరోగ్య శిబిరం

రాజవొమ్మంగి, జనవరి 28, ప్రభాత వార్త




మంగళవారం అమినాబాద్ గ్రామంలో సర్పంచ్ కించు వెంకటలక్ష్మి అధ్యక్షతన పశు వైద్యాధికారి డా. తరుణ్ కుమార్ ఆధ్వర్యంలో పశుఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు , 43 తెల్లజాతి పశువులు, , 66 నల్లజాతి పశువులు, 467 మేకలు,గొర్రెలకు నట్టల నివారణ మందులు, 269 కోళ్లకు మందులను సర్పంచ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కించు వెంకటలక్ష్మి, పీసా కమిటీ నేసం నాగేశ్వరావు, ముంగా రి నాని, కూటమి నాయకులు గంగిరెడ్ల బుజ్జి జడ్డంగి లైవస్టాక్ అసిస్టెంట్ ఏ.లక్ష్మనరావు , సచివాలయాల పశుసంవర్ధక శాఖ సహాయకులు, చప్పా వీరబాబు , సుబ్బరాజు. రవికుమార్ వెంకటేష్, రమణ , చిన్నయ్య ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు...

## మా వాళ్ళు జోలికి వస్తే ఊరుకొనే ప్రసక్తే లేదు.. ఎమ్మెల్సీ అనంత సత్య ఉదయ్ భాస్కర్



రాజవొమ్మంగి, జనవరి 28, ప్రభాతవార్త

వైస్సార్సీపీ వారిని ఇబ్బంది పెట్టే పనులు చేస్తే సహించే ప్రసక్తి లేదని ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా వైస్సార్సీపీ ఎమ్మెల్సీ అనంత సత్య ఉదయ్ భాస్కర్ అన్నారు. మంగళవారం రాజవొమ్మంగి లో పార్టీ కన్వీనర్ సింగిరెడ్డి రామకృష్ణ అధ్యక్షతన మండల స్థాయి విస్తృత సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ అనంతబాబు మాట్లాడుతూ మాపాలనలో కక్ష సాధింపు లేవన్నారు. ఆరు నెలలుపాలనను ప్రజలు చూసారన్నారు. పథకాలను కొంసాగించలేమని అంటూన్నారని అన్నారు. ప్రజాప్రతినిధులను గౌరవించకపోతే ప్రజలతో కలిసి పోరాడుతామని అన్నారు. మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి మాట్లాడుతూ కూటమి పాలనపై ప్రజల్లో అసంతృప్తి మొదలయిందని అన్నారు. పంచాయితీలు వారీగా సమస్యలపై ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్యే విశ్లేసించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అనంత సత్య ఉదయభాస్కర్, మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, మండల కన్వీనర్ సింగరెడ్డి రామకృష్ణ, జిల్లా కార్యదర్శి దాట్ల వెంకటేశ్ రాజు ,ఎంపిపి గోము వెంకటలక్ష్మి, వైస్ ఎంపిపిలు సప్ప సత్య చంద్రరాణి, అడ్డతీగల జడ్పీటీసీ మద్దాల వీర్రాజు, రాజవొమ్మంగి పార్టీ ఇన్ చార్జి కనిగిరి దుర్గాప్రసాద్, ఎంపిటిసిలు కనిగిరి గంగదుర్గ, సుంద్రు లోవలక్ష్మి, ఆవుగడ్డ నిర్మలాదేవి, కోఆప్షన్ సభ్యులు అడపా కామేశ్వరరావు, సర్పంచులు కొంగర మురళికృష్ణ, దాసరి నాగేశ్వరరావు, కించు వెంకటలక్ష్మి, బీమిరెడ్డి .సుబ్బలక్ష్మి, ఆగూరి సుబ్బలక్ష్మి, మిరియాల గణిలక్ష్మి, బూసరి సత్యనారాయణ, సవిరాల చంద్రుడు, తొంటా ఆదిరాజు, చీడి శివ, కుశరాజు, వెంకటరమణ, జాన్ బాబు, సి. హెచ్. వెంకటరమణ, రవి భారీ స్థాయిలో కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## అధికారులు విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు : ఎమ్మెల్యే శిరీష దేవి



రంపచోడవరం, జనవరి 28, ప్రభాతవార్త

ప్రభుత్వ అధికారులు వివిధ పనులు మీద కార్యా లయాలకు వచ్చే ప్రజల సౌకర్యార్థం అందుబాటు లో ఉండాలని రంపచోడవరం శాసన సభ్యురాలు మిరియాల శిరీష దేవి విజయ్ భాస్కర్ అన్నారు. మంగళవారం ఆమె రంపచోడవరం మండలం, బి.వెలమల కోట సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయం రికార్డులు పరిశీలిం చగా సంతకాలు ఉన్నాయి తప్పా సిబ్బంది పూర్తి స్తాయిలో లేకపోవటంతో అసహనం వ్యక్తం చేశారు. కేవలం ముగ్గురు మాత్రమే అందుబాటులో ఉండ టంతో అందుబాటులో ఉన్న కార్యాలయ సిబ్బందితో ప్రజా సంక్షేమ పథకాలు వగైరా పనులు నిమిత్తం కార్యాలయం చుట్టూ ప్రజలను తిప్పవద్దని సూచించారు. కార్యాలయంలో సిబ్బంది అందుబాటులో లేక పోవటంతో ఐటీడీఏ పీవో కె.సింహాచలంతో చరవాణిలో మాట్లాడి శాఖపరమైన చర్యలు కోసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తెలుగు యువత నియోజకవర్గం అధ్యక్షులు మఠం విజయ్ భాస్కర్, ఎన్ డి ఏ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొమ్మంగి పంచాయతీలో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

చింతపల్లి జనవరి 28 ప్రభాతవార్త.



మండలంలోని కొమ్మంగి పంచాయతీలో స్థానిక ఎంపీటీసీ జర్తా రూతుతో కలిసి ఎంపీపీ కోరాబు అనూషదేవి జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య సిసి రోడ్డు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ కొమ్మంగి పంచాయతీలోని టెంకలపాడు కొమ్మంగి గ్రామాల్లో జడ్పి, మండల పరిషత్, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నిధులతో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. దీనికి సంబంధించి సుమారు 10 లక్షలు మంజూరు చేయడం జరిగిం దన్నారు. అలాగే కొమ్మంగి పంచాయతీ మూలగరువు గ్రామంలో జెడ్పీ నిధులతో నాలుగు లక్షల రూపా యలతో అంగన్వాడీ కేంద్రం మరమ్మతులు చేయడం జరుగుతుందన్నారు అలాగే సుమారు 10లక్షల జడ్పీ నిధులతో చింతపల్లిలో గల బాలసధనం భవనం మరమ్మతులు చేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా సుమారు 15 లక్షలతో చింతపల్లిలో గల జిల్లా పరిషత్ అతిథిగృహం మరమ్మత్తులు చేయడానికి ప్రతిపాదనలు పంపామని చెప్పారు. అనుమతులు వచ్చిన వెంటనే ఆ పనులు కూడా ప్రారంభిస్తామని వారు తెలిపారు. మరిన్ని నిధులు తెచ్చి మండల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యుడు నాజరవల్లి, స్థానిక వైస్ సర్పంచ్ లకే సత్యనారాయణ, వార్డు సభ్యులు చల్లంగి శ్రీను, మండల కన్వీనర్ పాంగి గణబాబు, మాజీ వైస్ ఎంపీపీ భూసరి కృష్ణారావు, సీనియర్ నాయకులు జర్త లింగన్నదొర, లోచలి గణపతి ,రాము, సురేష్, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బ్యాంక్ ఆఫ్ బరోడా
Bank of Baroda
ఆశీలమెట్ట బ్రాంచ్, ప్లాట్ నెం.103, డి.నెం.47-7-41, 4వ లేన్, ద్వారకానగర్, డైమండ్ పార్క్ దగ్గర, శంకరమఠం రోడ్డు, విశాఖపట్నం-530016. ఆంప్ర. ఫోన్:0891-2754240 & 2703643
ఇ-మెయిల్ : asilme@bankofbaroda.com

(APPENDIX-IV) స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(1) ప్రకారం

ఇందుమూలముగా, బ్యాంక్ ఆఫ్ బరోడా, ఆశీలమెట్ట బ్రాంచ్ అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లోని రూల్ 3తో చదివే సదరు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తం తేది.31.10.2024 నాటికి రూ.48,63,316.26 పై ప్లస్ + వసూలు చేయని వడ్డీ రూ.1,92,924.80 పై ప్లస్ వర్తించని వడ్డీ రూ.2,01,041.05 పై ప్లస్ తేది.01.11.2024 నుండి వర్తించిన వడ్డీతో పాటు చట్టపరమైన మరియు ఇతర ఛార్జీలతో కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా ఋణగ్రహీత : శ్రీ వాసుపల్లి యల్లాజీ రావు, నివాస డి.నెం. 14-15-93, భీమనిపట్నం, విశాఖపట్నం-531163, ఆంధ్రప్రదేశ్. సహ-ఋణగ్రహీత : శ్రీ వాసుపల్లి ధర్మ తేజ, తండ్రి. యల్లాజీ రావు, డి.నెం.14-15-93, భీమనిపట్నం, విశాఖపట్నం-531163 వారిని కోరుతూ తేది.07.11.2024 న డిమాండ్ నోటీసు జారీచేసినారు.

ఋణగ్రహీత / తనఖాదారు సదరు ఋణాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఋణగ్రహీత / తనఖాదారు మరియు సాదారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సదరు చట్టము నందలి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002, రూల్ 8తో చదివే సదరు సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఈ దిగువ సంతకందారు బ్యాంకునకు తనఖా ఉంచిన దిగువ వివరించిన ఆస్తిని తేది.24.01.2025 న స్వాధీనం చేసుకున్నారు.

ముఖ్యంగా ఋణగ్రహీత, హామీదారు, తనఖాదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎవ్వరూ ఎట్టి లావాదేవీలు జరుపరాదు. సదరు ఆస్తికి సంబంధించిన ఎట్టి లావాదేవీలైననూ తేది.31.10.2024 నాటికి రూ.48,63,316.26 పై ప్లస్ + వసూలు చేయని వడ్డీ రూ.1,92,924.80 పై ప్లస్ వర్తించని వడ్డీ రూ.2,01,041.05 పై ప్లస్ తేది.01.11.2024 నుండి వర్తించిన వడ్డీతో పాటు చట్టపరమైన మరియు ఇతర ఛార్జీలతో కలిపి బ్యాంక్ ఆఫ్ బరోడా వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

ఋణగ్రహీత, హామీదారు మరియు తనఖాదారులు సెక్యూర్డు ఆస్తి విమోచనం కొరకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13(8) లోని నిబంధనలు గమనించవలెను.

స్థిరాస్తి వివరములు
విశాఖపట్నం జిల్లా, భీమునిపట్నం ఎస్ఆర్ఓ, భీమునిపట్నం తాలూక మరియు మున్సిపాలిటీ, సంగివలస రెవెన్యూ గ్రామం, మామిడిపాలెం రోడ్డు, ఎమ్ ఇ స్కూల్ దగ్గర, వార్డు నెం.15, బ్లాక్ నెం.39, దగ్గరలో గల డోర్ నెం.10-39-1, అసెస్‌మెంట్ నెం.1089008241, జిరాయితీ మెట్ట ఖాళీ భూమి పట్టా నెం.27, సర్వే నెం.125/13 ప్రకారం విస్తీర్ణం 0.32 సెంట్లు లేదా 1694 చ॥గ॥లు లేదా 1422.96 చ॥మీ॥లులోని మొత్తం షెడ్యూల్ ఖాళీ నివాసయోగ్యమైన స్థలం. మొత్తం స్థలం హద్దులు : తూర్పు : ఉడికల రఘు బాబు గారికి చెందిన ఆస్తి యొక్క భాగం మరియు గెడ్డ యొక్క భాగం, దక్షిణం : నీటి గెడ్డ, పడమర : మున్సిపల్ రోడ్డు, ఉత్తరం : ఉడికల గురువులు గారికి చెందిన ఖాళీ జిరాయితీ మెట్టు.

తేది : 24.01.2025
ప్రదేశం : విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి
బ్యాంక్ ఆఫ్ బరోడా

## స్మశాన వాటిక లేక ఆందోళనకు చేస్తోన్న దళితులు

రాజాం/లావేరు, జనవరి 28 ప్రభాతవార్త



లావేరు మండలం బుడుమూరు గ్రామంలో చాలా ఏళ్లుగా దళితులకు సరైన స్మశాన వాటిక లేకపోవడంతో నోటికి నల్ల రిబ్బన్లు ధరించి రోడ్డుపైకి వచ్చి నిరసన కార్యక్రమం చేపట్టారు. గ్రామంలో సుమారు 300 దళిత కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. దళిత కుటుంబాల్లో ఏ వ్యక్తి మరణించినా సరైన దారి లేక పొలాల గట్లపైన, అలాగే ముళ్ల ప్రదేశాల్లో శవాన్ని పట్టుకెళ్లే పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ స్మశాన వాటిక విషయంలో గతంలో అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించుకున్నా పురోగతి కనిపించలేదని తేల్చి చెప్పారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి స్మశాన వాటికకు వెళ్లడానికి రహదారిని అదే విధంగా చేతిపంపు బోరును ఏర్పాటు చేయవల్సిందిగా దళితులు డిమాండ్ చేస్తున్నారు.

## రైతుల సమస్యలు మంత్రికి కనిపించవా..?

### టార్గెట్‌లు లేక 40 రోజులుగా కళ్లాలోనే రైతుల ధాన్యం -రాష్ట్ర కళింగ కార్పోరేషన్ మాజీ డైరెక్టర్ హేమసుందరరాజు



కోటబొమ్మాళి, జనవరి 28 ప్రభాతవార్త

మండలంలో గల 27 గ్రామ సచివాలయాల పరిధిలో 40 రోజులుగా ధాన్యం కొనుగోలుకు టార్గెట్‌లు లేక రైతులు పండించిన ధాన్యం కళ్లాల్లోనే ఉండిపోవడంలో నానా ఇబ్బందులు పడుతున్నారని, రైతుల సమస్యలు వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుకి కనిపించడం లేదా అని రాష్ట్ర కళింగ కార్పోరేషన్ మాజీ డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు అన్నారు. ఆయన మంగళవారం స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో రైతులు పండించిన పంట ఇంటి, కళ్లాల వద్దనే ఉండిపోవడంతో నానా ఇబ్బందులు పడుతున్నారని, ఇదే అదునుగా చూసుకుని ప్రైవేటు వ్యాపారులు వారికి నచ్చిన రేట్లుకు అడుగుతున్నారని, వీరికి ఇవ్వలేక, ప్రభుత్వం కొనుగోలు చేయక రైతులు తీవ్ర ఇబ్బందులు పడి నష్టపోతున్నారని, ఈ విషయం మంత్రికి తెలియకపోవడం బాధాకరమన్నారు. జిల్లా అధికారులతో పదే పదే సమీక్షలు నిర్వహించిన మంత్రి అచ్చెన్నాయుడు ధాన్యం కొనుగోలు టార్గెట్లుకు అనుమతులు ఎందుకు ఇప్పించలేకపోతున్నారని ఆయన విమర్శించారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసిన 12 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నామని పదేపదే గొప్పలు చెప్పుకుంటున్న మంత్రి, రైతుల వద్ద నుంచి ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. రైతుల శాఖామంత్రి సొంత మండలంలోనే ఈపరిస్థితి ఇలా ఉంటే ఇక రాష్ట్రంలో రైతుల పరిస్థితి ఎలా ఉందో అర్ధమవుతుందని ఆయన తీవ్రంగా దుయ్యబట్టారు. రైతుల విషయంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని రైతులకు పెట్టుబడి సాయం అందించక, సమయానికి విత్తనాలు, ఎరువులు అందించకపోగా చివరకు ధాన్యం కొనుగోలులో కూడా ప్రభుత్వం రైతులకు తీవ్ర అన్యాయం చేసిందని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా మంత్రి స్పందించి ధాన్యం కొనుగోలుకు సచివాలయాలకు టార్గెట్లుకు అనుమతులు ఇవ్వాలన్నారు.

## కొత్తమ్మ తల్లి సన్నిధిలో 300 మందికి అన్నదానం

కోటబొమ్మాళి, జనవరి 28 ప్రభాతవార్త



స్థానిక శ్రీకొత్తమ్మతల్లి ఆలయంలో మంగళవారం అమ్మవారిని దర్శించుకున్న 300 మంది భక్తులకు ఆలయ కార్యనిర్వాహణాధికారి వాకచర్ల రాధాకృష్ణ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కొత్తమ్మతల్లి సన్నిధిలో జరుగుతున్న అన్నదాన కార్యక్రమం భాగంగా భోజన సమయంలో అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే ఆలయ అభివృద్ధికి భక్తులు ముందుకు వచ్చి తమ సమాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు.

## పింగళి వెంకయ్యను భారతరత్నతో గుర్తించండి

కవిటి, జనవరి 28 ప్రభాతవార్త



జాతీయ పతాకం రూపశిల్పి పింగళి వెంకయ్యను భారతరత్నతో గుర్తించాలంటూ అండమాన్‌లో ఉన్న ఉద్దాన ప్రాంతం కవిటి మండల వాసులు విజ్ఞప్తి చేశారు. ఆదివారం అండమాన్‌లో పింగళి వెంకయ్య విగ్రహాన్ని పింఘలి వెంకయ్య అసోసియేషన్ వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్యకు భారతరత్న బిరుదును ఇవ్వాలని, ఇందుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి చొరవ చూపాలని కోరారు. నేడు ప్రపంచ దేశాల్లో దేశ గౌరవ ప్రతిష్టలు మన జాతీయ పతాకమే గుర్తింపునిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అండమాన్‌కి చెందిన పలువురు పెద్దలు, యువత, పింగళి వెంకయ్య అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా : ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ

వీరఘట్టం, జనవరి 28 ప్రభాతవార్త



ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించే దిశలో కృషి చేస్తానని ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ అన్నారు. మంగళవారం మండలంలోని ఆయన స్వగృహం ఎం.రాజపురం గ్రామంలో ఎస్సీ, ఎస్టీ టిఎఫ్‌కు సంబంధించిన క్యాలెండర్, డైరీని ఆవిష్కరించిన సందర్భంగా మాట్లాడారు. 117 జీఓ రద్దు ఎదురయ్యే సమస్యలను పరిష్కరించాలని, రానున్న ఉపాధ్యాయుల బదిలీలో జీరో సర్వీసును పరిగణనలోనికి తీసుకోవాలని, హైస్కూల్ ప్లస్ ఇంటర్మీడియెట్ అందుబాటులో ఉంచాలన్న ఉపాధ్యాయుల విజ్ఞప్తిని మరియు ఉద్యోగ ఉపాధ్యాయులకు సర్వీసు పరమైన మరియు ఆర్థిక లావాదేవీలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి చర్చిస్తానని అన్నారు. అలాగే వీరఘట్టంలో రోడ్ల విస్తరణ కారణంగా తొలగించబడిన అంబేద్కర్ విగ్రహాన్ని సముచిత రీతిలో నెలకొల్పడానికి ఆలోచన చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీటిఎఫ్ ప్రతినిధి బృందం మన్యం జిల్లా అధ్యక్షులు అన్ను వెంకటరావు, గౌరవ అధ్యక్షులు దూసి శ్రీబాబు అధ్య, ప్రధాన కార్యదర్శులు అంపలు సత్యనారాయణ, అన్ను ప్రసాద్, గూనాన దుర్గాప్రసాద్ తదితరులు ఉన్నారు. అంతకు ముందు ఎమ్మెల్యేకు అంబేద్కర్ చిత్రపటాన్ని బహుకరించి శాలువతో ఘనంగా సత్కరించారు.

## పేదలకు నిత్య అన్నదానం కొనసాగిస్తాం

### దాతల ప్రోత్సాహం మరువలేనిది : స్వచ్ఛంద సేవకులు డాక్టర్ గుడ్ల బాబు

ఆముదాలవలస, జనవరి 28 ప్రభాతవార్త



పట్టణంలో కరోనా సమయంలో పేదలకు అన్నం దొరకక ఇబ్బందులు పడుతున్న పరిస్థితిని గమనించి రోజుకు 50 మంది చొప్పున 140 రోజులు అన్నప్రసాదం అందించామని స్వచ్ఛంద సేవకులు డాక్టర్ గుడ్ల బాబు తెలిపారు. మంగళవారం నిత్య అన్నదానంలో భాగంగా తన పుట్టినరోజును పురస్కరించుకుని సుమారు 600 రూపాయలు విలువ చేసే కిరణా సామాగ్రిని అన్నదానంతో పాటు అందించి అలాగే కరోనా రెండో విడత సమయంలో 130 రోజుల పాటు 50 మందికి నిత్య అన్నదానంతో పాటు రాత్రి అల్పహారాన్ని కూడా అందించామని తెలిపారు. అనంతరం పట్టణంలోని కొంత మంది దాతల ప్రోత్సాహంతో 116 రోజులు కొనసాగించామని వివరించారు. గత ఏడాది సంక్రాంతి సమయంలో గ్రామాలకు విచ్చేసిన కొంత మంది దాతలు ఈ నిత్య అన్నదానాన్ని కొనసాగించాలని వారి పిల్లలు బంధువులు పుట్టినరోజులు, పెళ్లిరోజులు వర్ధంతిలు సందర్భాలను పురస్కరించుకుని పట్టణంలోని కొంత మంది నిరుపేదలకు ఎంపిక చేసి వారికి ఏడాది పాటు శ్రీశ్రీశ్రీ మాతా అన్నపూర్ణేశ్వరిదేవి నిత్య అన్నదానం పేరిట గుడ్ల బాబు, దుంపల శ్యామలరావు, గొండు రవి, బగాది భాస్కరరావు, రమేష్‌లతో ఐదుగురు సభ్యుల కమిటీ నిర్ణయించి అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ బుధవారంతో ఏడాది పూర్తవుతున్న సందర్భంగా మరికొంత మంది దాతలు నిత్య అన్నదానాన్ని కొనసాగించాలని దాతలు ముందుకు వచ్చి ప్రోత్సాహాన్ని అందించడంతో మరికొంత కాలం అన్నదాన కార్యక్రమాన్ని కొనసాగించేందుకు కమిటీ నిర్ణయించినట్లు గుడ్ల బాబు తెలిపారు. దుంపల శ్యామలరావు, బాబులాల్, బోయిన బాల, బస్వా షన్ముఖరావు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

కోటబొమ్మాళి, జనవరి 28 ప్రభాతవార్త



మండలం జాతీయ రహదారిలో పాడుగుపాడు సమీపంలో సోమవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ మండలం బోరుమజ్జిపాలెం గ్రామానికి చెందిన కరుకోల శ్రీనివాసరావు (55) సోమవారం రాత్రి శ్రీకాకుళం రిమ్స్‌లో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడికి భార్య కుమారి, కుమారుడు రేణుకకు రెండేళ్ల క్రితం వివాహం కాగా భర్య, కుమారులు హైదరాబాద్‌లో కూలి పనులు కోసం వెళ్లగా మృతుడు శ్రీనివాసరావు ఒక్కడే బోరుమజ్జిపాలెంలో నివాసముంటున్నాడని గ్రామస్తులు తెలిపారు.

## వసతి గృహంలో పరిశుభ్రత పాటించండి : జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారిణి అనురాధ



సంతబొమ్మాళి, జనవరి 28 ప్రభాతవార్త

వసతి గృహం లోపల, పరిసరాల పరిశుభ్రత పాటించాలని జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారిణి ఈ.అనురాధ అన్నారు. సంతబొమ్మాళి, నౌపడ బీసీ వసతి గృహాలను ఆమె మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ముందుగా రికార్డులను పరిశీలించారు. అయితే జిల్లా అధికారిణి వచ్చే సమయానికి విద్యార్థులు తరగతులకు వెళ్లిపోవడంతో కొంత మంది విద్యార్థులను వార్డెన్ వసతి గృహానికి పిలిపించారు. అనంతరం సంతబొమ్మాళి బాలుర వసతి గృహం లోపల పరిసరాలను పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు. బాత్‌రూమ్‌ల వద్ద ఉన్న చెత్తను చూసి మీరేమి చేస్తున్నారని సిబ్బందిని ప్రశ్నించారు. చెట్ల కొమ్మలను తొలగించాలని సంక్షేమ అధికారి రామారావుకు ఆమె సూచించారు. ఆ విద్యార్థులతో ఆమె మాట్లాడి మరల తరగతులకు పంపి వేశారు. అనంతరం ఇటీవల జిల్లా కలెక్టర్ స్పెషల్ గ్రాంట్ కింద ఇచ్చిన నిధులుతో చేపట్టిన పనులను ఆమె స్వయంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం నౌపడ వసతి గృహంలో స్పెషల్ గ్రాంట్ పనులను పరిశీలించారు. దోమలు రాకుండా కిటికీలకు మెస్‌లు, అలాగే విద్యార్థులు గదులలో విద్యుత్ పనులు చూసి ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ అధికారులు బి.రామారావు, ఎస్.ఆనందరావు, సిబ్బంది ఉన్నారు.

## వంశధార ప్రాజెక్టు ఆధునీకరణకురూ.1500 కోట్లు వెంటనే కేటాయించాలి

### సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు

కోటబొమ్మాళి, జనవరి 28 ప్రభాతవార్త



వంశధార ప్రాజెక్టు ఆధునీకరణకు రాష్ట్ర ప్రభుత్వం రూ.1500 కోట్లు వెంటనే కేటాయించాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు, కోటబొమ్మాళి సీపీఎం నాయకులు హనుమంతు ఈశ్వరరావు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో వారు మాట్లాడుతూ వంశధార ప్రాజెక్టు శ్రీకాకుళం జిల్లా అభివృద్ధిలో గుండెకాయ వంటిదని, వంశధార ప్రాజెక్టు నిర్మించి 50 సంవత్సరాలు కావడంతో ప్రాజెక్టు శిధిలావస్థకు చేరుకుందని, శిధిలమైతే జిల్లాలో వ్యవసాయ రంగం మొత్తం కుప్పకూలిపోతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టు ఆధునీకరణకు రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు నిధులు కేటాయించడం లేదో వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చంనాయుడు ప్రజలకు సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు. వంశధార బ్యారేజీ ఆధునీకరణ కోసం కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు ఎందుకు నిధులు తేవడం లేదని వారు ప్రశ్నించారు. జిల్లా అభివృద్ధి చెందాలంటే ప్రజల ఆస్తులను కార్పోరేట్ కంపెనీలకు కట్టబెట్టడం కాదని, నదీ జలాలను వినియోగించుకోవడం ద్వారా మాత్రమే అభివృద్ధి అవుతుందని వారు అన్నారు. వంశధార ప్రాజెక్టు ఆధునీకరణ కోసం దశల వారి పోరాటాలు చేస్తామని వారన్నారు. కోటబొమ్మాళి మండలం కొండపేట ఎత్తిపోతల పథకాన్ని వెంటనే మరమ్మతులు చేయాలని వారు డిమాండ్ చేశారు.

## మూడవ ఎడిషన్ ప్రారంభం

టెక్కలి, జనవరి 28 ప్రభాతవార్త

లివింగ్ ఇట్ లార్జ్ యొక్క స్ఫూర్తిని సంబరం చేస్తూ సీగ్రామ్ రాయల్ స్టాగ్ హైదరాబాద్, తెలంగాణలో బౌల్డర్ హిల్స్‌లో జనవరి 25న గొప్ప ప్రదర్శనతో రాయల్ స్టాగ్ బూమ్ బాక్స్ మూడవ ఎడిషన్ యొక్క ఎంతగానో ఊహించిన ప్రారంభాన్ని సూచించింది. ఇంతకు ముందు ఎడిషన్స్ యొక్క విజయాలు ఆధారంగా రూపొందించబడిన ఈ ఏడాది ఫెస్టివల్ ఉత్తమమైన మ్యూజిక్ మరియు గేమింగ్ వినోదాన్ని ఒక చోటుకు తీసుకు రావడం ద్వారా మరింతగా ఆధిక్యతను సంపాదించింది. భారతదేశపు అత్యంత విజయవంతులైన కళాకారుల ద్వారా పెర్ఫార్మెన్స్‌లను అనుభవించడానికి వేలాది ఔత్సాహికులు ఒక చోట చేరడంతో ఈ సాయంత్రం అనూహ్యమైన ప్రతిస్పందనను పొందింది. ఈ కార్యక్రమం ఉత్సాహవంతమైన మ్యూజిక్, ఉల్లాసవంతమైన పెర్ఫార్మెన్స్‌లు మరియు సాటిలేని ఉత్సాహం యొక్క గుర్తుండిపోయే నైట్‌ను అందజేసింది.

## 3వ త్రైమాసిక ఫలితాలు వెల్లడి

ఎచ్చెర్ల, జనవరి 28 ప్రభాతవార్త

31 డిసెంబర్ 2024తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలలకు ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ ఈ రోజు ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. డిపాజిట్లు మరియు రుణాలు కస్టమర్ డిపాజిట్లు 31 డిసెంబర్ 2023 నాటి రూ.1,76,481 కోట్ల నుంచి 31 డిసెంబర్ 2024 నాటికి రూ.2,27,316 కోట్లుకు పెరిగి 28.8 శాతం వృద్ధిని నమోదు చేసుకున్నాయి. రిటైల్ డిపాజిట్లు ఇయర్ ఆన్ ఇయర్ 29.6 శాతం పెరిగి 31 డిసెంబర్ 2023 నాటి రూ.1,39,431 కోట్ల నుంచి 31 డిసెంబర్ 2024 నాటికి రూ.1,80,752 కోట్లుగా నమోదు చేశాయి. కాసా డిపాజిట్లు వైఓవైలో 32.3 శాతం పెరిగి 31 డిసెంబర్ 2023 నాటి రూ.85,492కోట్ల నుంచి 31 డిసెంబర్ 2024 నాటికి రూ.1,13,078 కోట్లకు చేరుకున్నాయి. డిసెంబర్ 31, 2024 నాటికి కాసా నిష్పత్తి 47.7 శాతంగా ఉంది. డిసెంబర్ 31, 2024 నాటికి మొత్తం కస్టమర్ డిపాజిట్లలో రిటైల్ డిపాజిట్లు 80 శాతంగా ఉన్నాయి. క్యూ3 ఎఫ్‌వై 25లో బ్యాంక్ నిధుల ఖర్చు 6.49 శాతంగా ఉంది. అధిక ఖర్చు లెగసీ రుణాలను మినహాయించి, క్యూ3 ఎఫ్‌వై 25లో నిధుల ఖర్చు 6.43 శాతంగా నిలిచింది.

## దివ్యాంగులంతా శిబిరానికి హాజరు కావాలి

కోటబొమ్మాళి, జనవరి 28 ప్రభాతవార్త

టెక్కలి తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో బుధవారం జరగనున్న దివ్యాంగుల సహాయ ఉపకరణాల డివిజన్ స్థాయి గుర్తింపు శిబిరానికి దివ్యాంగులంతా హాజరు కావాలని ఆ సంఘం జిల్లా ప్రతినిధి రత్నాల శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. అందుకు దివ్యాంగులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## తోట రాముకు చేయూత సంస్థ సన్మానం

ఆముదాలవలస, జనవరి 28 ప్రభాతవార్త



పురపాలక సంఘంపరిధి ఏడవ వార్డు చింతాడకు చెందిన జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మోనటరింగ్ డైరెక్టర్ తోట రాములును యువత సంస్థ విశాఖపట్నంలో ఘనంగా సన్మానించింది. రాములుకు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సేవ రత్న అవార్డు అందించారు. ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ డైరెక్టర్‌గా విశేష సేవలు అందించిన రాములుకు చేయూత సోషల్ సర్వీసెస్ ఆర్గనైజేషన్ ఈ అవార్డుకు ఎంపిక చేసి విశాఖపట్నం గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో సన్మానించారు. సంస్థ జాతీయ డైరెక్టర్ డాక్టర్ ఆమోస్ జీన్స్, సుప్రీంకోర్టు న్యాయవాది కె.కరుణాకర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వై.ఎస్.చిన్నారావు చేతుల మీదుగా రామును సత్కరించి అవార్డు, ప్రశంసాపత్రం అందించారు. రాముకు అవార్డు రావడంపై స్థానిక ఎమ్మెల్యే కూన రవికుమార్, రాష్ట్ర మాల కార్పోరేషన్ డైరెక్టర్ బోనెల అప్పారావు, జిల్లా దళిత సంఘం నాయకులు యడ్ల ఈశ్వరరావు, గుర్రాల చిన్నబాబు, అదపాక గౌరునాయుడు, పొన్నాడ అప్పలసూరి, ఇల్లాకుల ప్రభాకర్, సూర్యప్రకాశరావు, సవలాపురం రాజారావులు రాములకు అవార్డుకు ఎంపికైనందుకు అభినందనలు తెలిపారు.

## డొంకూరు రోడ్డు విస్తరణ చేపట్టండి

ఇచ్ఛాపురం, జనవరి 28 ప్రభాతవార్త



ఎస్‌కెఈ రోడ్డు నుంచి పెద్దలక్ష్మీపురం వరకు డొంకూరు రోడ్డును బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టి విస్తరణ చేపట్టాలని మాజీ ఎంపీపీ దక్కత ఢిల్లీరావు కోరారు. ఈ మేరకు ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే బెందాళం అశోక్‌కు వినతిపత్రం అందజేశారు. బూర్జపాడు, చిన్నబూర్జపాడు, డొంకూరు, చిన్నలక్ష్మీ పురం, పెద్దలక్ష్మీపురం, శివకృష్ణాపురం, సీమూరు, సన్యాసిపుట్టుగ, కేశుపురం, నీలాపుపుట్టుగ, తిప్పనపుట్టుగ, ఈదుపురం గ్రామాలకు తీరప్రాంత వాసులకు మేలు కలుగుతుందని చెప్పారు. కేశుపురం బాహుదా గ్రోయిన్‌ను అభివృద్ధి చేయాలని కాజ్‌వే నిర్మాణం చేపట్టాలని కేశుపురం పంచాయతీలో జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి తాగునీటి సౌకర్యం కల్పించాలని పై గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని, గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణం, పేదలకు ఇళ్ల నిర్మాణం, పింఛన్లు మంజూరు చేయాలని కోరారు.

## తెగుళ్ల పట్ల అప్రమత్తత అవసరం



బూర్జ, జనవరి 28 ప్రభాతవార్త

పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మంగళవారం బూర్జ మండలం సంకురాడ మరియు తోటవాడ గ్రామాల్లో వేరుశనగ పంటలను సందర్శించిన మండల వ్యవసాయశాఖ అధికారి శ్రీనివాసరావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకుముడత, ఆకుమచ్చ తెగుళ్ల ఆశించినట్లు గమనించడం జరిగిందని అన్నారు. వీటి నివారణకు ఎకరాకు 250 గ్రాముల అసిఫెట్‌తో 500 గ్రాముల కార్బండిజమ్+మంకోజాబ్ (సాఫ్) పొడి మందు 200 లీటర్ల నీళ్లలో కలిపి పిచికారి చేయాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఎన్.శ్రీనివాసరావు, తోటవాడ నీటి వినియోగదారుల సంఘం అధ్యక్షుడు గేదెల రమణమూర్తి, కొల్లివలస, మామిడివలస, తోటవాడ గ్రామ వ్యవసాయ సహాయకులు శ్రీనివాస్, సాయితేజ, మౌనిక మరియు రైతులు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త



## ఎట్టకేలకు స్మశానవాటికకు రహదారి

### ఈ సారైనా పూర్తయ్యేనా?

సంతబొమ్మాళి, జనవరి 28 ప్రభాతవార్త



మండల కేంద్రం సంతబొమ్మాళి వెలమవీధికి సంబంధించి స్మశాన వాటికకు రహదారి లేక పాడి మోయడానికి కూడా పలువురు తీవ్ర ఇబ్బందులు పడుతుండేవారు. వెలమవీధికి దాదాపు కిలోమీటరు దూరంలో ఉండే ఈ స్మశానవాటికకు సరైన రహదారి లేకపోవడంతో శవ యాత్ర వరి పొలాల్లో నడవలేని దుస్థితిలో అంతిమ యాత్ర సాగేది. పలుమార్లు గ్రామపెద్దలు, అధికారులు వద్ద మొరపెట్టుకున్నా ఫలితం దక్కలేదు. గతంలో ఒక సారి వంశధార కాలువ వెంబడి రహదారి నిర్మాణానికి చర్యలు చేపట్టిన పూర్తిస్థాయిలో జరగక ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఈ రహదారి సమస్య ఉండిపోయింది. కాగా ఇటీవల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు దృష్టిలో వెలమవీధి స్మశానానికి రహదారి విషయం తీసుకు రాగా వెంటనే స్పందించి నిధులు అందిస్తా పనులు చేపట్టండని గ్రామ పెద్దలకు ఆయన భరోసా ఇచ్చారు. ఈ మేరకు మంగళవారం పనులు ప్రారంభమయ్యాయి. ఇప్పటికైనా గ్రామపెద్దలు, అధికారులు చొరవ చూపి రహదారి పనులు పూర్తిస్థాయిలో జరపాలని స్థానికులు కోరుతున్నారు.

## రెవెన్యూ సమస్యలు సకాలంలో పరిష్కరించాలి : ఎమ్మెల్యే



సీతంపేట, జనవరి 28 ప్రభాతవార్త

మండలంలో నెలకొన్న రెవెన్యూ సమస్యలను సకాలంలో పరిష్కరించాలని పాలకొండ శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ స్పష్టం చేశారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండల పరిషత్ కార్యాలయానికి స్థల సేకరణ చేసి అప్పగించాలన్నారు. భవన మంజూరుకు అవసరమైన నిధులు పంచాయతీరాజ్ శాఖ ద్వారా మంజూరు చేయించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అదే విధంగా ప్రభుత్వం అనేక పరిశ్రమలు మన్యంలో నెలకొల్పుటకు కృషి చేస్తుందని, అందుకు తగ్గ స్థల సేకరణ చేయాలన్నారు. సోలార్‌ప్లాంట్‌కు మండలంలో 5 ఎకరాలు భూసేకరణ చేసి సిద్ధంగా ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ గీతాంజలి తహశీల్దార్ అప్పలరాజు, వెలుగు ఎపిఎం విమలకుమారి, హౌసింగ్ ఏఈ వెంకటేష్, టీడీపీ మండల అధ్యక్షులు ముఖలింగం తదితరులు పాల్గొన్నారు.

## వేరుశనగలో విధిగా యాజమాన్య పద్ధతులు చేపట్టాలి

మెళియాపుట్టి, జనవరి 28 ప్రభాతవార్త



గొప్పిలి మరియు గోకర్ణపురం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులకు అపరాలు, వేరుశనగ, నువ్వులు పంటలపైన తీసుకోవల్సిన యాజమాన్య పద్ధతుల గురించి రైతులకు వివరంగా తెలియపర్చడం జరిగింది. అపరాలు పంటలలో పూత దశలో 13-0-45 ఎరువును ఒక కేజీ ఒక ఎకరా పొలానికి పిచికారి చేయడం వలన దిగుబడి పెంచుకోవచ్చు అని తెలియజేశారు. అలాగే వేరుశెనగలో జిప్సం ఎరువును 200 కేజీలు ఎకరానికి విధిగా వాడాలని తెలియజేశారు. జిప్సం వాడటం వలన అధిక దిగుబడి సాధించవచ్చునని తెలియజేశారు. అలాగే సస్యరక్షణ చర్యలు విధిగా చేపట్టాలని కోరారు. ముఖ్యంగా అపరాలలో కాయ తొలుచు పురుగు మరియు పలాకు తెగులు అలాగే వేరుశనగలో పొగాకులద్దె పురుగు, వేరుకుళ్లు తెగులు పైన సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. స్ప్రింక్లర్ పైపులు రైతులు ఎవరికైనా కావాలంటే రైతు సేవ కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఎస్.దానకర్ణుడు, గ్రామ వ్యవసాయ సహాయకులు వాసు, పావని, రైతులు పాల్గొన్నారు.





## 200 మందికి వైద్య పరీక్షలు

సోంపేట, జనవరి 28 ప్రభాతవార్త

సోంపేట అభయాంజనేయస్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బంజు మణికంఠ జన్మదినం సందర్భంగా జెమ్స్ ఆసుపత్రి వైద్య సిబ్బంది సౌజన్యంతో మంగళవారం నిర్వహించిన ఉచిత వైద్యశిబిరంలో 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా 28 మంది యూనిట్లు రక్తాన్ని సేకరించారు. ఇందులో 15 మంది రోగులకు జెమ్స్ ఆసుపత్రికి రిఫర్ చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈసందర్భంగా మణికంఠ మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు వైద్యం అందించాలన్న లక్ష్యంతో శిబిరం ఏర్పాటు చేశామన్నారు. ఈ శిబిరంలో ఊహించని దానికన్నా ఎక్కువ మంది పాల్గొనడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సోంపేట పట్టణానికి చెందిన మాజీ ఎంపీపీ చిత్రాడ శ్రీనివాస్, చిత్రాడ శేఖర్, రెల్ల నారాయణ, రాఘవదాస్ తదితరులు పాల్గొన్నారు. అవసరమైన వారికి మందులు ఉచితంగా పంపిణీ చేశారు.

## యాజమాన్య పద్ధతులు చేపడితే అధిక దిగుబడులు

ఆముదాలవలస, జనవరి 28 ప్రభాతవార్త



చెరకు, మొక్కజొన్న పంటలకు తగిన యాజమాన్య పద్ధతులు చేపడితే ఆశించిన దిగుబడులు పొందవచ్చునని మండల వ్యవసాయ అధికారి మెట్ట మోహనరావు తెలిపారు. ఆముదాలవలస మండలం కొరపాం, నిమ్మతొర్లాడ గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు సాగు చేస్తున్న వ్యవసాయ పంటలను పరిశీలించారు. నాగావళి నది తీర గ్రామాల్లో రబీ సీజన్‌లో సాగు చేస్తున్న పంటలకు తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. ఎరువులు అధిక మొత్తంలో పంటలకు వేయకుండా వ్యవసాయ సిబ్బంది సూచనల వాడకం చేపట్టాలన్నారు. అధిక ఎరువుల వలన పంటలకు అనర్థాలు తప్పవన్నారు. సేంద్రీయ ఎరువుల వాడకంపై రైతులు దృష్టి సారించాలన్నారు. సేంద్రీయ విధానం వలన పంటలకు తెగుళ్లు రాకుండా కొంతమేర నివారించవచ్చునన్నారు. అనంతరం అపరాల సాగు పంటలను పరిశీలించారు. అపరాల పంటకు తగిన సస్యరక్షణ చర్యలు చేపడితే అధిక దిగుబడులు పొందవచ్చునని తెలిపారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో విఏఏ ఎస్.రాజశేఖర్, టి.లావణ్య, రైతులు పాల్గొన్నారు.

## పశు వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

బూర్జ, జనవరి 28 ప్రభాతవార్త



టీం పశువ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని సర్పంచ్ కొరికాన వెంకట శివసాయి సీతారామ రాజు అన్నారు. బూర్జ మండలం ఎపిపేట గ్రామంలో మంగళవారం పశువైద్యశిబిరాన్ని ఆయన ప్రారంభించారు. పశు వైద్యాధికారిణి జోత్స్న సేవలందించారు. అనంతరం రైతులతో మాట్లాడుతూ ఈ శిబిరాల ద్వారా పశువులకు వాక్సినేషన్లు, గర్భకోశ వ్యాధులు నివారణకు సంబంధించిన వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ పశు ఆరోగ్య శిబిరాలు ఈ నెల 31 వరకు నిర్వహిస్తామని ఆమె తెలిపారు. అనంతరం పాడి పశువులు సంరక్షణపై అవగాహణ కల్పించారు. టీడీపీ సీనియర్ నాయకులు దేవాడ శ్రీనివాసరావు, పైల రామమూర్తి, పశువైద్య సిబ్బంది లక్ష్మీనారాయణ ఉన్నారు. అలాగే డొంకలపర్థ గ్రామంలో కూడా పశువైద్య శిబిరాన్ని ఆమె నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు జడ్డు కృష్ణ, బెజ్జిపురం స్వామినాయుడు, జెడ్పీటీసీ బెజ్జిపురం రామారావు, వెటర్నరీ అసిస్టెంట్ గోవిందరావు, రైతులు, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన పోలమాంబ సిరిమాను సంబరం..
## వేలాదిగా వచ్చిన తరలి వచ్చి భక్తజనం




మక్కువ, జనవరి 28, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర గిరిజన అరాధ్య దేవత పోలమాంబ అమ్మవారి సిరిమాను సంబరం వైభవంగా జరిగింది. సిరిమాను సంబరాన్ని తిలకించేందుకు రాష్ట్రం నలుమూలల నుంచి పక్క రాష్ట్రాల నుంచి సుమారు రెండున్నల లక్షలపైగా భక్తులు ధర్శించుకున్నారని భక్త జనాలను చూసి అంచనా వేస్తున్నారు. మంగళవారం ఉదయం రాష్ట్ర ప్రభుత్వం తరపున రాష్ట్ర గిరిజన సంక్షేమ, స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంద్యారాణి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం అమ్మవారి ఘటాలను మోస్తూ అమ్మవారి మొక్కులు చెల్లించుకున్నారు. మద్యాహ్నం 3.30 గంటలకు సిరిమాను సంబరం మొదలైంది. అమ్మవారి ఘటాలను సిరిమాను నుంచి గద్దెకు చేర్చారు. అనంతరం మేళతాళాల నడుమ చదురుగుడి నుంచి స్థానిక ఆలయ కమిటీ చైర్మన్ నైదాన తిరుపతిరావు, గ్రామ పెద్దలు సమక్షంలో కమిటీ సభ్యుడు పూజారి జన్ని పేకాపు రామారావును భుజాలపై మోసుకుని వచ్చి సిరిమానును అధిరోహించారు. తొలుత గిరడ వారి ఇంటి వద్ద పూజలు అందుకున్న తదుపరి అమ్మవారు నాయుడుగా పేరొందిన పూడి వారి ఇంటికి వెళ్ళి పూజలు అందుకున్నారు. అనంతరం నడిమి వీధి మీదుగా ఎస్.సి వీధి, పనుకువీధి నుంచి తిరుగు ముఖం పట్టిన అమ్మవారు మళ్ళీ గొల్లవీధి మీదుగా దావడి వీధికి చేరుకున్నారు. సిరిమాను నుంచి పూజారిని కిందకి దింపే కార్యక్రమం సాయంత్రం 6 గంటలకు ముగిసింది. పూజారి చదురుగుడికి వెళ్ళిన వెంటనే సిరిమాను రథాన్ని మూడ రోడ్ల కూడలి సమీపంలో బోల్తా పడేవేశారు. దీంతో సిరిమానోత్సవం ముగిసింది.

### ఏర్పాట్లను పర్యవేక్షించిన ఎస్పీ మాధవరెడ్డి

పోలమాంబ జాతర సిరిమానోత్సవం సందర్భంగా మంగళవారం ఎస్పీ మాధవరెడ్డి గ్రామాన్ని సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. అదనపు ఎస్పీ దిలిప్‌కుమార్, ఎఎస్పీ అంకిత సురాణాలతో కలిసి సిరిమాను ఏర్పాట్లను సమీక్షించారు.

## పల్లె పండుగ పనులలో రికార్డులకే పరిమితమైన నాణ్యత

చీపురుపల్లి, జనవరి 28 ప్రభాతవార్త :



పల్లెపండుగ పేరుతో గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని లక్ష్యంతో ప్రభుత్వం అమలు జరుగుతున్న గ్రామ అభివృద్ధి పనులలో నాణ్యత లోపించడం పట్ల పర్యవేక్షణ జరపాల్సి న అధికారులు పనులు చేస్తున్న గుత్తేదారుల పనితీరుపట్ల పలువురు విమర్శలు వర్షం కురిపిస్తున్నారు. సంక్రాంతి పండుగ నాటికి గ్రామాల్లో పల్లె పండుగ పేరుతో జరుపుతున్న అభివృద్ధి పనులు భాగంగా సిసి రోడ్లు నిర్మాణం పూర్తి చేయాలన్న పాలకుల లక్ష్యానికి చీపురుపల్లి నియోజకవర్గంలో యథేచ్ఛగా తూట్లు పడినట్లు పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. చీపురుపల్లి నియోజకవర్గ పరిధిలోని చీపురుపల్లి మండలానికి మొత్తం 86 పనులకు గాను 427.33 లక్షల రూపాయలను సిసి రోడ్లు కాలువల నిర్మాణం కోసం ప్రభుత్వం కేటాయించింది. అదే విధంగా మెరకముడిదాం మండలానికి 71 పనులకు గాను 529.98 లక్షలు, గరివిడి మండలంలో 508 పనులకు సంబందించి 317.90 లక్షలు, గొర్ల మండలంలో 48 పనులకు గానూ 339.5 లక్షల రూపాయలను ప్రభుత్వం కేటాయించింది. ఈ పనులు అన్నింటిని సంక్రాంతి పండుగు నాటికి పూర్తి చేయరన్న ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా పనులను నిర్వహించిన గుత్తేదారులు పనులు సకాలంలో పూర్తి చేయకపోగా, సగానికి పైగా పనులు ప్రారంభమైన కూడా నోచుకోకపోవడం గమనార్హం. ప్రత్యేకించి పూర్తి చేసిన పనులకు సైతం సకాలంలో బిల్లులు చెల్లింపు జరగకపోవడంతో సంక్రాంతికి పోర్టుకు కావాల్సిన పనులు వచ్చే ఏడాది సంక్రాంతి వరకు సంబందిత గుత్తేదారులు సాగదీస్తారని పలువురు వా ్యఖ్యానిస్తున్నారు. పనులలో నాణ్యత లేకుండా నిర్మిస్తున్న కాలువలు సిసి రోడ్లు రానున్న వర్షకాలానికి దెబ్బతినే పరిస్థితులు ఉన్నాయని పలువురు ఆందోళన వ ్యక్తం చేస్తున్నారు. అధికారులు గుత్తేదారుల నిర్లక్ష్యం కారణంగా పండుగ పేరుతో జరిగిన పలు పనులు డబ్బులు దండగ పనులుగా నిలుస్తాయని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

## పకడ్బందీగా ఇంటర్ పరీక్షలు నిర్వహించాలి



పార్వతీపురం, జనవరి 28 ప్రభాతవార్త

జిల్లాలో మార్చి 1వ తేదీ నుంచి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ థియరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి కె.హేమలత సంబందిత అధికారులను కోరారు. ఇంటర్ పరీక్షల నిర్వహణపై డిఆర్ఓ అధ్యక్షతన జిల్లా సమన్వయ కమిటీ సమావేశం ఇంటర్మీడియట్ విద్యశాఖ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టర్ కార్యాలయ సమావేశమందిరంలో జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలోని 34 పరీక్షా కేంద్రాలల్లో పరీక్షలు జరగనున్నాయని, 5,126 మంది విద్యార్థులు హాజరు కానున్నట్లు చెప్పారు. ప్రతీ కేంద్రం వద్ద పటిష్ట బందోబస్తుతో పాటు 144 సెక్షన్ అమలు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకుని, తిరిగి వారి ప్రాంతాలకు చేరుకునేలా ఆర్టీసీ బస్సులను నడపాలని ప్రతి కేంద్రం వద్ద ఎఎన్ఎంలను, మందులతో ప్రథమ చికిత్స శిబిరాలను ఏర్పాటు చేయాలని సంబందత అధికారులను కోరారు. తాగునీరు, పారిశుద్ద్యం ఏర్పాట్లను ప్రతి రోజూ పర్యవేక్షించాలని మున్సిపల్, పంచాయతీ అధికారులు ఆదేశించారు. పరీక్షలు ప్రారంభం నుంచి ముగిసేవరకు కేంద్రాల్లో విద్యుత్ అంతరాయం ఉండరాదని ఏపిఈపి డిసిఎల్ అధికారులను ఆదేశించారు. అధికారులకు అప్పగించిన విధులను అందరూ బాధ్యతతో నిర్వహించి, పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని ఆమె ఆకాంక్షించారు. జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి మంజులవీణ మాట్లాడుతూ ఫిబ్రవరి 5 నుంచి జిల్లాలో ప్రాక్టికల్ పరీక్షలు జరగనున్నాయని పేర్కొన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద సిసి కెమెరాలను ఏర్పాటు చేశామని, జిల్లాలో ఎటువంటి సమస్యాత్మక, సునిసిత కేంద్రాలు లేవని ఆమె అన్నారు. ఈ సమావేశంలో వైద ఆరోగ్యశాఖ పొగ్రాం మేనేజర్ డాక్టర్ టి.జగనో ్మహనరావు, మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాసరాజు, ప్రత్యేక అధికారి వై.నాగేశ్వరరావు, సవరాపు రంమణ, వి.హరగోపాల్, పి.శంకరరావు, బి.రాజేష్, విద్య, పంచాయతీ ఏపీఈపీడిసిఎల్, ఆర్టీసీ, తపాలాశాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్‌శాఖ మంత్రిని కలిసిన ఎమ్మెల్యే బేబినాయన

బొబ్బిలి, జనవరి 28 ప్రభాతవార్త :

పట్టణంలో ఉన్న మంచినీటి సమస్యపై మున్సిపల్‌శాఖ మంత్రి పొంగూరు నారాయణని ఎమ్మెల్యే బేబినాయన కలిసి వివరించారు. ప్రభుత్వం తరపున సహకారం అందించాలని కోరారు. ప్రముఖ పట్టణాల్లో ఒకటైన బొబ్బిలి పట్టణానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని, అటువంటి పట్టణంలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని మంత్రి దృష్టికి తీసుకెళ్ళారు. ఎమ్మెల్యే అభ్యర్థనకు మంత్రి సానుకూలంగా స్పందించి ఎల్ఎల్‌బి నుంచి గాని పట్టణాభివృద్ధి శాఖ నుంచి గాని నిదులు మంజూరు అయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు.

## కిమిడి సత్యనారాయణ నాయుడు అకాల మృతికి సంతాపం వ్యక్తం చేసిన రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్

విజయనగరం, జనవరి 28 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి, చీపురుపల్లి శాసన సభ్యులు కిమిడి కళావెంకట రావు సోదరులు కిమిడి సత్యన్నారాయణ నాయుడు ఆకస్మిక మృతి పట్ల రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మద్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ప్రముఖ పారిశ్రామికవేత్త, సంఘ సేవకులు, ఆధ్యాత్మిక వాది సత్యన్నారాయణ నాయుడు అకాల మరణం తనను కలసివేసిందని, ఆయన పవిత్రాత్మకు శాంతి చేకూరాలని అన్నారు. దిగ్భ్రాంతి కరమైన ఈ వార్తను తట్టుకొని ముందుకు సాగే ధైర్యాన్ని గుండె నిబ్బరాన్ని ఆయన కుటుంబ సభ్యులకు ప్రసాదించాలని భగవంతుని ప్రాదిస్తున్నానని మంత్రి శ్రీనివాస్ ఈ ప్రకటనలో తెలియజేశారు.

## ఘనంగా కలియుగ భీమ కోడి రామమూర్తి నాయుడు ఆరాధన ఉత్సవం

విజయనగరం, జనవరి 28 ప్రభాతవార్త



కోడి రామమూర్తి వ్యాయమ సమాజం ఆధ్వర్యంలో విజయనగరం పట్టణంలో గల కోడి రామమూర్తి మున్సిపల్ పార్క్ నందు నిర్వహించిన "కలియుగ భీమ కోడి రామమూర్తి నాయుడు ఆరాధన ఉత్సవం" కార్యక్రమంలో శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు పాల్గొన్నారు.

## పంచాయతీ అధికారులను కుదించడం తగదు

రామభద్రపురం, జనవరి 28 ప్రభాతవార్త

పంచాయతీ అధికారులను కుదించడం తగదని సర్పంచ్‌లను నిర్వీర్యం చేయడం ఎంతవరకు సమంజసమని జిల్లా సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు మద్ది రాంబాబు అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గత ప్రభుత్వం చేస్తున్న తప్పుడు విదానాలే ఈ కూటమి ప్రభుత్వం చేస్తూ సర్పంచ్‌లకు ఎటువంటి అధికారం లేకుండా చేస్తుందని ఆరోపించారు. ముఖ్యంగా గత ప్రభుత్వంలో క్లస్టర్ వ్యవస్థలో భూ ఇష్టంగా ఉందని అప్పటి రాజకీయ సమీకరణలు అధికారాలు ఇష్టారాజ్యంగా పంచాయతీ కార్యాలయాలకు బదులుగా సచివాలయం ఏర్పాటు చేశారన్నారు. అలాగే రిప్రజేషన్‌లో కూడా సచివాలయ సిబ్బంది సర్పంచ్ ఆదీనంలో ఉండేటటుప్లే చూడాలని అన్నారు. ఇప్పటికైనా పంచాయతీరాజ్ ఉన్న అధికారులు గ్రామ పంచాయతీలో బలోపేతడం చేయడమే కాకుండ పంచాయతీరాజ్ వ్యవస్థ నెలకొన్న వివిధ లోపాలపై దృష్టి సారించాలని కోరారు. ఈ సమావేశంలో పాత రేగ సర్పంచ్ ప్రతినిధి గొట్టాపు పైడపునాయుడు, దుప్పలపూడిస సర్పంచ్ వైకుంతరావు విజయబాస్కరనాయుడు వలస సర్పంచ్ ప్రతినిధి నడిమింటి సత్యం పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యక్రమాలు చేసేటప్పుడు ప్రోటోకాల్ పాటించాలి

గుర్ల, జనవరి 28 ప్రభాతవార్త



ప్రభుత్వ కార్యక్రమాలు చేపట్టేడప్పుడు ప్రోటోకాల్ ప్రకారం స్థానిక సర్పంచ్‌లకు తెలియజేయాలని జిల్లా పరిషత్ చైర్మన్ చిన్నశ్రీను అధికారులకు ఆదేశం చారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపిపి పొట్నూరు ప్రమీల అధ్యక్షతన మండల సర్వ సభ్యసమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిదిగా ఆయన హాజరయ్యారు. ముందుగా వ్యవసాయ అధికారి తిరుపతిరావు సమీక్ష జరిపినప్పుడు ఆయన మాట్లాడుతూ రెండు నెలల క్రితం వచ్చిన తుఫాన్‌కు వరి, మొక్కజొన్న పంట వేల ఎకరాల్లో పూర్తిగా నష్టం జరిగింది. రైతులకు ఎటువంటి నష్ట పరిహారం అందించలేదున. కొన్ని ఎకరాలకు మాత్రమే నష్ట పరిహారం వచ్చిందని అధికారులు చెప్పడంతో అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలోని అన్ని శాఖల అధికారులతో సమీక్ష చేశారు. పలు శాఖలు అధికారులు తమ శాఖలు ప్రగతి నివేదికలను సభకు చదివి వినిపించారు. ప్రభుత్వం ఇంకా మిగలి ఉన్న దాన్యాన్ని కొనుగోలు చేసే విదంగా చూడాలని గ్రామ సర్పంచ్‌ల వ్యవసాయశాఖ అధికారులు కోరారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల్లో మంజూరైన గోకులాలను సర్పంచ్‌లకు తెలియజేసే విధంగా చూడాలని ఏపివో కామేశ్వరరావు సూచించారు. గ్రామ సభలో తీర్మనం చేసిన గోకులాలకు అసమర్థులకు మంజూరు చేసి విద్దూరంగా ఉందని పలువురు సర్పంచ్‌లు వాపోయారు. జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహించేటప్పుడు అధికారులు స్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులకు ఇతర ప్రజాప్రతినిధులక సమాచారం ఇస్తూ ప్రోటోకాల్ పాటించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిధి పొట్నూరు సన్యాసినాయుడు, జడ్పీటీసీ అప్పలనాయుడు, వైస్ ఎంపిపి తోట తిరుపతిరావు, వైకాపా నాయకులు అంబళ్ల చిన్నారావు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసి సబ్యులు తహశీల్దార్ ఆదిలక్ష్మి, ఎంపిడివో శేషుబాబు తదతరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బేబినాయనపై వచ్చి ఆరోపణలు నిరాధారమైనది

బొబ్బిలి, జనవరి 28 ప్రభాతవార్త :

లోకాయుక్తలో ఎమ్మెల్యేపై నమోదైన ఫిర్యాదు నిరాధారణమైనది అడ్వకేట్ గంటి శర్మ విలేకర్ల సమావేశంలో మంగళవారం తెలిపారు. గొల్లపల్లి రెవెన్యూకి సంబందించిన సర్వే నెంబర్ 632,633, 634,635 భూములను అక్రమించుకున్నట్లు ఫిర్యాదు నమోదైందని అసలు ఫిర్యాదిదారులు ఆరోపిస్తున్న భూమికి ఈ సర్వే నెంబర్లకి సంబందం లేదని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే బేబినాయనపై బురద జల్లే విధంగా ఈ ఆరోపణలు చేస్తున్నారని, నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే బేబినాయన ఎటువంటి వారో తెలుసునన్నారు. ఇలాంటి తప్పుడు ఆరోపణలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. అవసరమైతే ఆరోపణలు చేసినవారిపై పరువు నష్టం దావా వేస్తామని హెచ్చరించారు.

## రెండు గ్రామాలలో పశువైద్య శిబిరాలు

దత్తిరాజేరు, జనవరి 28 ప్రభాతవార్త



మండలంలోని రెండు గ్రామాలలో పశువైద్య శిబిరాలు మంగళవారం నిర్వహించారు. వింద్యావాసి గ్రామంలో పశువైద్యాధికారి దినేష్ కుమార్ ఎస్.చింతలవలస గ్రామంలో పశువైశువైద్యాధికారి అవినాష్ పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. విందా్యఆసి గ్రామంలో సర్పంచ్ రంభ చంద్రశేఖర్ పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో 60 పశువులకు వైద్య సేవలు అందించారని 26 పశువులకు గర్భకోస చికిత్సలు అందించడం జరిగిందన్నారు. గొర్రెలకు మేకలకు నట్టల నివారణ మందులు వేశామన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలకు వచ్చి పశువులకు వైద్య సేవలు అందించడం జరుగుతుందని రైతులందరూ పాడి పశువులను పశు శిబిరాలకు తీసుకొచ్చి వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రజాప్రతినిదులు పాల్గొన్నారు.

## విద్యార్థులపై దాడులు బాధకరం : మాజీ డిసిఎం



సాలూరు, జనవరి 28 ప్రభాతవార్త

ప్రభుత్వ స్కూళ్ళలో అలాగే ప్రైవేటు స్కూళ్లలో విద్యార్థులు అనేక సమస్యలు ఎదుర్కొనాల్సి వస్తుందని మాజీ డిప్యూటీ సీఎం రాజన్నదొర ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రభుత్వం నడిపిస్తున్న గురుకుల పాఠశాల, ఏకలవ్య స్కూల్స్, ప్రభుత్వ ఆశ్రమం పాఠశాల, మహాత్మగాంధీ జ్యోతిరావుపూలే అలాగే బిసి గురుకుల పాఠశాల విద్యార్థులపై జరుగుతున్న సంఘటనలు చూస్తే బాధాకరంగా ఉందన్నారు. సాలూరు పరిధిలో ఉన్న పిఎం బొడ్డవలస ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థినిపై యాసిడ్ దాడి జరిగిన సంఘటనపై ఉన్నతాధికారులు ప్రభుత్వం వెంటనే స్పందించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలోనూ కళాశాలల్లోను ప్రైవేటు పాఠశాలల్లోనూ ఇలాంటి సంఘటనలు జరగకుండా నియంత్రణ చేయాలన్నారు. ప్రభుత్వం ఇలాంటి సంఘటనలు నియంత్రణ చేయకపోతే పిల్లల తల్లిదండ్రులు ఆశలు అడియాశలవుతాయని స్పష్టం చేశారు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25 Glorious years

## ఏజెన్సీలో కాఫీతోటలపై ఏరియల్ సర్వే

### జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో వందనకు రజత పతకం
### -అభినందించిన మిమ్స్ చైర్మన్ సత్యనారాయణరాజు

నెల్లిమర్ల,జనవరి 28 ప్రభాతవార్త



జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో నెల్లిమర్ల మిమ్స్ ఫిజియోథెరపీ కళాశాల ద్వితీయ సంవత్సరం విద్యార్థిని ఆర్.వందన సత్తా చాటి రజత పతకం సాధించింది.జనవరి 19 నుంచి నాలుగు రోజుల పాటు జరిగిన జాతీయ స్థాయి పవర్ లిఫ్ట్ంగ్ పోటీల్లో వందన పాల్గొని ఈ పతకం సాధించింది. మిమ్స్ ఫిజియోథెరపీ కళాశాలలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో వందనను మిమ్స్ చైర్మన్ అల్లూరి సత్యనారాయణరాజు,మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ ప్రవీణ్‌వర్మలతో పాటు డీన్ డాక్టర్ లక్ష్మీకుమార్, మెడికల్ డైరెక్టర్ డాక్టర్ రఘురామ్, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ వేణుగోపాలరావు,మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు,ఫిజియోథెరపీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రవికుమార్, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ కళావెంకటరావు, పరిపాలన అధికారి గణేష్ తదితరులు అభినందించారు. అలాగే ఆమెకు శిక్షణ ఇచ్చిన కోచ్ మహేష్‌ను, వందన తల్లిదండ్రులు లక్ష్మీగాయత్రి, శంకరరావులను ప్రశంసించారు.

## విద్యాశాఖ మంత్రి నారాలోకేష్‌కు వినతి పత్రం



లక్కవరపుకోట, జనవరి 28 ప్రభాతవార్త

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యారంగ అభివృద్ధికి విశేష సేవలను అందిస్తున్న అతిది అద్యాపకులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కూటమి ప్రభుత్వం తరపున మా సమస్యను క్యాబినెట్ సమావేశంలో చర్చించాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ అతిది అద్యాపకులు, అసోసియేషన్ నాయకుడు కిత్తన్నపేట గ్రామానికి చెందిన ఎస్.కోట ప్రభుత్వ డిగ్రీ కళాశాల అద్యాపకుడు కిలారి అప్పలరాజు మంగళవారం విశాఖపట్నంలో తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంఅ కలిసి వినతి పత్రం అందజేశారు. రెగ్యులర్ అద్యాపకులతో సమానంగా పని చేస్తున్నప్పటికీ వేతనాలు విషయంలో అతిది అద్యాపకులు చాలా తక్కువస్థాయిలో వేతనాలు పొందుతున్నారని మంత్రికి విన్నవించారు. లోకేష్ దీనికి స్పందించి విద్యాశాఖ అధికారులతో చర్చించి అద్యాపకులకు మినిమం టైమ్ స్కేల్ అమలు ఏసేలా తన వంతు సుహకారం అందిస్తానని లోకేష్ హామీ ఇచ్చారని అప్పలరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గెస్ లెక్చరర్స్ అసోసియేషన్ సభ్యుడు, అద్యాపకులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పరీక్ష సమయంలో ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి

పార్వతీపురం, జనవరి 28 ప్రభాతవార్త



కిశోర బాలికల్లో రక్తహీనత నివారణ, ఆరోగ్యం మెరుగుకై కృషి చేయాలని వైద్య ఆరోగ్యశాఖ జిల్లా పొగ్రాం అధికారి డాక్టర్ టి.జగన్మోహనరావు పేర్కొన్నారు. మంగళవారం ఆయన వైద్య బృందంతో కలిసి పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఆరోగ్య అవగాహన సదసుస నిర్వహించారు. త్వరలో ఇంటర్ పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థులు ఆరోగ్య రీత్యా ఇబ్బందులు ఎదుర్కొకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు రక్తహీనతకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. రక్తహీనత వల్ల ఆలసట, ఏకాంగ్రత కోల్పోవడం ద్వారా చదువుపై ప్రభావం చూపుతుందన్నారు. శరీరానికి తగు పోషకాలు అందించే ఆకుకూరలు, అందుబాటులో ఉండే పండ్లు వంటివి తీసుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు నీరు తాగాలని, నిమ్మరసం లాంటి అందుబాటులో ఉండే ద్రావణాలు తీసుకోవడం వల్ల విటమిన్ సి రోగ నిరోధకశక్తికి దోహదపడి శరీరంలో ఐరన్ పోషణను తోడ్పడుతుందన్నారు. చేతుల పరిశుభ్రత తప్పనిసరి హ్యాండ్ వాష్ పద్ధతులు వివరించారున. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ రవిచంద్ర, ప్రిన్సిపాల్ ఆరోగ్య కార్యాలయం డెమె, ఎపిడిమిక్ ఈఓ, సూపర్‌వైజర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయ, ప్రతిభగల మాస్టార్‌కు ఘన సత్కారం

గుర్ల, జనవరి 28 ప్రభాతవార్త



స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో భౌతికశాస్త్ర (ఫిజిక్స్) సీనియర్ ఉపాధ్యాయులు సి.హెచ్.ఉమామహేశ్వరరావును మండల విద్యాశాఖాధికారులు బాను ప్రకాష్ శ్రీనివాస్, ఉపాధ్యాయ సిబ్బంది మంగళవారం ఘనంగా సత్కరించారు. ఈ నేపథ్యంలో మహేశ్వరరావు మాస్టారు ఇటీవల సదరన్ ఇండియా సైన్స్‌ఫెయిర్ 2025 సంవత్సరంలో భాగంగా ఉపాధ్యాయ విభాగంలో రాష్ట్రస్థాయిలు చాటి పుదుచ్చేరిలో జరిగిన ఈ నెల 21 నుంచి 25 జాతీయ స్థాయిలో డిజిటల్ మైక్రోస్కోప్ ఆవిష్కరణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఆయనకు తృతీయ బహుమతి, జిల్లాస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు సాదించడంతో పాఠశాల సిబ్బంది మాట్లాడుతూ మాస్టారు మండలానికి జిల్లాకి పేరు ప్రఖ్యాతలు తీసుకురావడం తోటి ఉపాధ్యాయులు అందరూ స్ఫూర్తిగా తీసుకుని వృత్తిలో మంచి సేవలు అందించాలని కోరారు. ఉపాధ్యాయ వృత్తుల ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఎవరికైనా సేవకు తగ్గట్లు గుర్తింపు లబిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయయేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు చేయాలి

నెల్లిమర్ల,జనవరి 28 ప్రభాతవార్త



ఐసిడిఎస్‌ను క్రమబద్ధీకరణ చేయాలని, అంగన్‌వాడీ బోధకులకు కనీస వేతనం 26 వేల రూపాయిలు చేయాలని డిమాండ్‌చేస్తూ భారత రాష్ట్రపతికి అంగన్‌వాడీ బోధకులు వ్యక్తిగత దరఖాస్తులను పోస్టు ద్వారా పంపిస్తున్నారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్‌యూనియన్ (సిఐటియు) జాతీయ సంఘం పిలుపు మేరకు రాష్ట్రపతికి వ్యక్తిగత దరఖాస్తులను పంపిస్తున్నట్లు ఆ సంఘం నెల్లిమర్ల సెక్టార్ కమిటి గౌరవ అధ్యక్షురాలు మంగవేణి చెప్పారు.నెల్లిమర్ల సెక్టార్ సమావేశంలో ఆమె మంగళవారం మాట్లాడుతూ బాలింతలకు, గర్భిణీలకు పౌష్టికాహారం అందించాలనే లక్ష్యంతో ఐసిడిఎస్ ఏర్పాటై 50 ఏళ్ల పూర్తయిందని, ఈ నేపద ్యంలో ఐసిడిఎస్‌ను క్రమబద్ధీకరించి, బడ్జెట్‌లో కేటాయింపులు పెంపుదల చేయాలని అన్నారు. సుప్రీం కోర్టు గైడ్‌లైన్స్ ప్రకారం గ్రాట్యుటీ చెల్లించే విధంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్మ్ము చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ బోధకులు పాల్గొన్నారు.


కెనరా బ్యాంక్ Canara Bank — చింతలవలస బ్రాంచ్ (3119). చింతలవలస, విజయనగరం జిల్లా. ఫోన్: 9493959541

**బంగారు నగల వేలం ప్రకటన**

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా ఈ క్రింది పేర్కొనబడిన ఖాతాదారు మా బ్యాంకు శాఖనందు బంగారు నగలు తాకట్టు పెట్టి తీసుకున్న ఋణములు చెల్లించాల్సిందిగా బ్యాంకు వారు పలుమార్లు కోరినను, నోటీసులు పంపినను, వారు తమ బాకీలు చెల్లించలేదు. కావున ఈ పత్రికాప్రకటన ద్వారా దిగువ ఖాతాదారులకి తెలియజేయునది ఏమనగా తేది 15.02.2025 మధ్యాహ్నం 1.00 గంటలోపుగా బకాయి సొమ్ము, వడ్డీ & ఇతర ఖర్చులను కలిపి మొత్తంను బ్యాంక్‌కు చెల్లించి మీరు తాకట్టుగా ఉంచిన బంగారపు వస్తువులను విడిపించుకొనవచ్చును లేని యెడల సదరు బంగారు నగలను మా బ్యాంకు శాఖ ఆవరణలో తేది. 15.02.2025 శనివారం సా॥ 04:00 గం॥లకు బహిరంగ వేలము వేసి మీ పేరున ఉన్న బకాయిలు జమకట్టుకొనబడును. ఖాతాదారునికి ఎవరికైననూ బ్యాంకు వారి నోటీసులు అందని యెడల లేదా నోటీసులు తిరస్కరించిన వారికి పత్రికాముఖంగా చివరగా తెలియజేయడమైనది. వేలము వేసినా బకాయి సొమ్ముకు సరిపోనియెడల వారిపై చట్టరీత్యా తగుచర్యలు తీసుకొని మిగిలిన బకాయిలు వసూలు చేయబడును మరియు వేలము తదితర ఖర్చులు వారి ఖాతాకు వ్రాయబడును. ఈ దిగువ ఖాతాదారు మరణించిన యెడల వారి వారసులకు ఈ వేలము నోటీసు వర్తిస్తుంది.

| ఖాతా నెంబరు | ఖాతాదారుని పేరు మరియు చిరునామా | స్థూల బరువు |
|---|---|---|
| 180035276183 | మోపాడ లక్ష్మి, భర్త: మోపాడ శ్రీనివాస్, చింతలవలస గ్రామం & మండలం-535005 | 50.8 గ్రాములు |

వేలం నియమనిబంధనలు: (1) వేలంలో పాల్గొనువారు 15-02-2025 తేదీన మధ్యాహ్నం 1.00 గంటలోపు ఆధార్ కార్డు, పాన్ కార్డు మరియు ఒక ఫోటో ఇచ్చి రూ.10,000/- ధరావత్తు సొమ్మును "కెనరా బ్యాంక్, చింతలవలస బ్రాంచ్" పేరున కెనరా బ్యాంక్ డి.డి. తీయవలెను. (2) ఏకారణం చూపకుండానే వేలం షరతులు మార్చుటకు, వేలం వాయిదా వేయుటకు, రద్దు చేయుటకు బ్యాంకు వారికి సర్వహక్కులు కలిగియున్నవి. (3) మరిన్ని వివరములకు బ్రాంచ్‌ను సంప్రదించండి. ఫోన్: 9493959541

తేది: 29.01.2025, ప్రదేశం: విజయనగరం — సం/- బ్రాంచ్ మేనేజర్, కెనరా బ్యాంక్

# 'మదగజరాజా' ప్రీ రిలీజ్

విశాల్ సెన్సేషనల్ హిట్ మదగజరాజా సినిమా సంక్రాంతి సందర్భంగా తమిళం లో విడుదలై భారీ విజయాన్ని సాధించింది. వరలక్ష్మి శరత్ కుమార్, అంజలి హీరోయిన్స్‌గా సుందర్ సి దర్శకత్వంలో జెమిని ఫిల్మ్ సర్క్యూట్ నిర్మించిన ఈ సినిమా 50 కోట్లకు పైగా వసూళ్ల రాబట్టి, పండుగ సీజన్‌లో తమిళంలో నంబర్ వన్ చిత్రంగా రికార్డు సృష్టించింది. ఈ యాక్షన్‌కామెడీ ఎంటర్ టైనర్ సత్యకృష్ణన్ ప్రొడక్షన్స్ ద్వారా జనవరి 31న తెలుగులో విడుదల కానుంది. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించింది. హీరోయిన్ అంజలి మాట్లాడుతూ, ఇది మంచి కమర్షియల్ సినిమా. ఇందులో చేసిన క్యారెక్టర్‌ని చాలా ఎంజాయ్ చేశాను. విశాల్ డియర్ ఫ్రెండ్. ఈ సినిమా కోసం చాలా హార్డ్ వర్క్ చేశారు. తను చాలా ఫన్ పర్సన్. ఈ సినిమా తమిళ్‌లో పెద్ద హిట్ అయ్యింది. తెలుగు ఆడియన్స్ కి కూడా నచ్చుతుందని ఆశిస్తున్నాను. విశాల్ యాక్షన్, సంతానం కామెడీ, మ్యూజిక్, సుందర్ సర్ డైరెక్షన్ తో కలర్ ఫుల్ మూవీ ఇది. మూవీ లవర్స్ అందరికీ ఈ సినిమా నచ్చుతుంది. థియేటర్స్‌లో చూడండి. తప్పకుండా నచ్చుతుంది అన్నారు. హీరోయిన్ వరలక్ష్మి శరత్ కుమార్ మాట్లాడుతూ, ఇది హీరోయిన్‌గా నా ఫస్ట్ కమర్షియల్ సినిమా. అంజలి నుంచి చాలా విషయాలు నేర్చుకున్నాను. తను అద్భుతమైన యాక్టర్. ఇందులో వెస్ట్రన్ హీరోయిన్‌గా కనిపించాను. ఈ సినిమా తమిళ్‌లో చాలా పెద్ద హిట్. మంచి ఎంటర్ టైనర్. ప్రతి ఎపిసోడ్‌ని ఎంజాయ్ చేస్తారు. ఫుల్ అండ్ ఫుల్ ఎంటర్ టైనర్. జనవరి 31న తెలుగు రిలీజ్ అవుతుంది. అందరూ తప్పకుండా థియేటర్స్‌లో చూసి ఎంజాయ్ చేయండి అన్నారు. నిర్మాత జెమిని కిరణ్ మాట్లాడుతూ, ఒక హీరో ఇద్దరు హీరోయిన్స్‌తో వెంకటేష్ సంక్రాంతికి వస్తున్నాం అని ఈ సంక్రాంతికి ఇక్కడ పెద్ద హిట్ కొట్టారు. అలాగే అక్కడ విశాల్ మదగజరాజాతో తమిళ్‌లో పెద్ద విజయం అందుకున్నారు.



# బాలకృష్ణని సన్మానించిన 'అఖండ 2: తాండవం' టీం

ప్రతిష్టాత్మక పద్మభూషణ్ పురస్కారం పొందిన గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణని అఖండ 2: తాండవం మూవీ టీం సెట్‌లో సన్మానించింది. పద్మభూషణ్ పురస్కారం పొందిన తర్వాత బాలయ్య షూటింగ్‌కు వచ్చారు. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ బాలయ్యను ఘనంగా సన్మానించారు. కేక్‌ని కట్ చేసి తమ అభినందనలు



తెలియజేశారు. బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ మేకర్ బోయపాటి శ్రీను హైలీ యాంటిసిపేటెడ్ మూవీ అఖండ 2: తాండవం. ఇది వారి మునుపటి బ్లాక్ బస్టర్ అఖండకు ఈ సీక్వెల్ యాక్షన్, ఇంటెన్స్ నెక్స్ట్ లెవల్‌కి తీసుకెళ్లనుంది. 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్‌ఆచంట, గోపీచంద్‌ఆచంట నిర్మించిన ఈచిత్రాన్ని ఎం తేజస్విని నందమూరి సమర్పిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతోంది. ఈ సీక్వెల్‌ను భారీ బడ్జెట్‌తో బిగ్ కాన్వాస్ పై నిర్మిస్తున్నారు. సెప్టెంబర్ 25, 2025న దసరా సందర్భంగాలో విడుదల కానుంది.




నభా నటేష్ నయా లుక్

# 'బద్మాషులు' ఫస్ట్ లుక్ రిలీజ్

మహేష్ చింతల, విద్యాసాగర్ కారంపురి, మురళీధర్ గౌడ్ లీడ్ రోల్స్‌లో శంకర్ చేగూరి దర్శకత్వంలో ఓ హిలేరియస్ ఎంటర్టైనర్ రూపొందుతోంది. తార స్టోరీ టెల్లర్స్ బ్యానర్‌పై బి.బాలకృష్ణ, సి.రామ శంకర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. గ్రామీణ నేపథ్యంలో సాగే ఈ కంప్లీట్ ఎంటర్ టైనర్‌కి బద్మాషులు అనే క్రేజీ టైటిల్‌ని ఖరారు చేశారు. మహేష్ చింతల, విద్యాసాగర్ కారంపురి, మురళీధర్ గౌడ్ కనిపించిన ఫస్ట్ లుక్ పోస్టర్ చాలా ఇంట్రస్టింగ్‌గా వుంది. టైటిల్ డిజైన్ చాలా క్రియేటివ్ ఎట్రాక్ట్‌చేస్తోంది. గ్రామీణ నేపథ్యంలో జరిగే హాస్య భరిత చిత్రమిది. ప్రతి సన్నివేశంలో కడుపుబ్బా నవ్వుకుని ఆ అనుభూతిని నలుగురు పంచుకునే చిత్రం. ఈ చిత్రంలోని ప్రతి పాత్ర మీ నిజజీవితంలో మీ ఊరిలోని మీరు కలిసిన వారిలాగే ఉంటూ నవ్విస్తుంటాయి. కథనం పరంగా నవ్విస్తూనే గొప్ప సందేశాన్ని ఇస్తుంది. ఈ చిత్రానికి తేజ కూనూరు సంగీతం అందిస్తున్నారు. వినీత్ పబ్బతి



సినిమాటోగ్రాఫర్. గజ్జల్ రక్షిత్ కుమార్ ఎడిటర్. నటీనటులు మహేష్ చింతల, విద్యాసాగర్ కారంపురి, మురళీధర్ గౌడ్, బలగం సుధాకర్ రెడ్డి, కవిత శ్రీరంగం, దీక్ష కోటేశ్వర్, అన్షుమన్, అంజి ఇతరులు, దర్శకత్వం: శంకర్ చేగూరి, నిర్మాతలు: బి.బాలకృష్ణ, సి.రామ శంకర్
బ్యానర్: తార స్టోరీ టెల్లర్స్,
సంగీత దర్శకులు: తేజ కూనూరు
సినిమాటోగ్రాఫర్: వినీత్ పబ్బతి
ఎడిటర్: గజ్జల రక్షిత్ కుమార్, పీఆర్వో: వంశీ శేఖర్.

# 'రాచరికం' ప్రీ రిలీజ్ ఈవెంట్

అప్సరా రాణి, విజయ్ శంకర్, వరుణ్ సందేశ్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన చిత్రం 'రాచరికం'. ఈశ్వర్ నిర్మాతగా చిల్ బ్రోస్ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై ఈ మూవీని నిర్మించారు. సురేశ్ లంకలపల్లి ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజ్ చేసిన కంటెంట్, పాటలు, పోస్టర్లు, టీజర్, ట్రైలర్ అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ మూవీని జనవరి 31న గ్రాండ్‌గా రిలీజ్ చేస్తున్నారు. ఈ క్రమంలో మూవీ ప్రీ రిలీజ్‌ను నిర్వహించారు. ఈ కార్య



క్రమంలో హీరో విజయ్ శంకర్ మాట్లాడుతూ, రాచరికం టైటిల్లోనే ఓ రాయల్టి ఉంటుంది. ఈ సినిమాను ఎప్పుడెప్పుడు చూపిస్తామా? అని అంతా ఆత్రుతగా ఎదురుచూస్తున్నాం. సురేష్ గారి పనితనం, డెడికేషన్ ప్రతీ షాట్‌లో కనిపిస్తుంది. నా బ్రదర్ మన్మథరావు సపోర్ట్ వల్లే నేను ఈ రోజు ఈ స్థాయిలో ఉన్నాను. ఈ సినిమాను గొప్పగా తీయాలని ఈశ్వర్ గారు అహర్నిశలు కష్టపడ్డారు. రాయలసీమ అంటే ఏంటో ఈ సినిమా చూపిస్తుంది. ఇంత పెద్ద పాత్రను నాకు ఇచ్చిన దర్శకుడు సురేష్‌గాకి థాంక్స్ అన్నారు. దర్శకుడు సురేశ్ లంకలపల్లి మాట్లాడుతూ, రాచరికం సినిమాకు నాటీం ఎంతో సహకరించింది. నటించిన ఆర్టిస్టులందరికీ థాంక్స్. మ్యూజిక్ డైరెక్టర్ వెంగి, డీఓపీ ఆర్య సాయి, రైటర్ రాం ప్రసాద్, వీఎఫ్ఎక్స్ చందు, ఎడిటర్ జేపీలకు ప్రత్యేకంగా థాంక్స్ అన్నారు. నిర్మాత ఈశ్వర్ మాట్లాడుతూ, ఆదిత్య మ్యూజిక్ నిరంజన్, మాధవ్‌కి థాంక్స్. మా సినిమాకు పని చేసిన ప్రతీ ఒక్కరి గురించి సురేశ్ చాలా బాగా చెప్పాడు. మా ట్రైలర్‌ను అశోక్ అద్భుతంగా కట్ చేశాడు. డైరెక్టర్ మారుతి ట్రైలర్ లాంచ్ చేయడంతో ఎక్కువగా రీచ్ అయింది. శ్రీవిష్ణు మోలా పాటను లాంచ్ చేశారు. టిక్కుటిక్కు పాటను రాహుల్ సంకృత్యాన్ రిలీజ్ చేశారు అన్నారు. అప్సరా రాణి మాట్లాడుతూ, 'రాచరికం' మూవీ జనవరి 31న రాబోతోంది. ఈ చిత్రంలో ఇంత మంచి పాత్రను నాకు ఇచ్చిన సురేశ్, ఈశ్వర్‌కి థాంక్స్. ఒకే రకమైనపాత్రలు వస్తున్నాయని సినిమాలు వదిలేయాలని అనుకున్నా. ఆటైంలోనే ఆ దేవుడు వీళ్లని నా దగ్గరకు పంపించాడు. విజయ్ శంకర్‌తో నటించడం ఆనందంగా ఉంది. సురేశ్ ఈ మూవీని అద్భుతంగా తెరకెక్కించారు. ఈ మూవీ అందరికీ నచ్చుతుంది. జనవరి 31న మా సినిమాను అందరూ చూడండి' అని అన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ వెంగి మాట్లాడుతూ, రాచరికం సినిమాలోని పాటలు చాలా బాగా వచ్చాయి. ఐపీఎల్ మూవీకి సురేశ్‌తో పని చేశాను. ఈ మూవీని చాలా రిచ్‌గా తీశారు. నిర్మాత చాలా ఖర్చు పెట్టారు. విజయ్ శంకర్, అప్సరా రాణి, వరుణ్ సందేశ్ ఇలా అందరూ అద్భుతంగా నటించారు. విజువల్స్ నెక్స్ట్ లెవెల్లో ఉంటాయి. ఆర్టిస్టుల పర్ఫామెన్స్, కెమెరా వర్క్‌కి తగ్గట్టుగా నేను మ్యూజిక్ ఇచ్చాను. ఈ చిత్రం పెద్ద హిట్ కావాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.

# 'నిదురించు జహాపన' గ్రిప్పింగ్ టీజర్

ప్రేమించుకుందాం రా, సూర్యవంశం, మనసంతా నువ్వే లాంటి ఎన్నో సూపర్ హిట్ చిత్రాలతో ప్రేక్షకులని అలరించిన పాపులర్ చైల్డ్ ఆర్టిస్ట్ ఆనంద్ వర్ధన్ హీరోగా పరిచయం అవుతున్నారు. ఆనంద్ వర్ధన్ హీరోగా ప్రసన్న కుమార్ దేవరపల్లి దర్శకత్వంలో ఏఆర్ ఎంటర్ టైన్మెంట్స్‌పై సామ్ నిర్మిస్తున్న యూనిక్ ఎంటర్ టైనర్ 'నిదురించు జహాపన'. నవమి గయాక్, రోష్ని సాహోతా హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన ప్రమోషనల్ కంటెంట్‌కి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మేకర్స్ టీజర్‌ని రిలీజ్ చేశారు. మనిషి నిద్రపోయే వరకు సైన్స్ అయితే నిద్రపోయాక ఏం జరుగుతుందనేది మాయ అనే వాయిస్ ఓవర్ మొదలైన టీజర్ చాలా గ్రిప్పింగా వుంది. కాన్సెప్ట్, స్క్రీన్ ప్లే లవ్ స్టోరీ బ్యాక్ డ్రాప్ అన్నీ చాలా యూనిక్‌గా వున్నాయి. ఆనంద్ వర్ధన్ స్క్రీన్ ప్రజెన్స్ చాలా ఎట్రాక్టివ్‌గా వుంది. ఆనంద్ వర్ధన్ నవమి గయాక్, రోష్ని సాహోతా మధ్య లవ్ స్టోరీ చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంది. డైరెక్టర్ ప్రసన్న కుమార్ దేవరపల్లి మైండ్ బెండింగ్ స్క్రీన్ ప్లే, కాన్సెప్ట్‌తో సినిమాని తీర్చిదిద్దారని టీజర్ ప్రామిస్ చేస్తోంది. అనూప్ రూబెన్స్ బీజీఎం ఎమోషన్‌ని మరింత ఎలివేట్ చేసింది. టీజర్ సినిమాపై చాలా క్యూరియాసిటీ క్రియేట్ చేసింది. రామరాజు, పోసాని కృష్ణ మురళి కీలక పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి ఆనంద రెడ్డి నడకట్ల కెమరామెన్‌గా పని చేస్తున్నారు. ఈ చిత్రానికి వెంకట్, నానిబాబు కారుమంచి ఎడిటర్స్. వాలెంటైన్స్ డే కానుకగా ఫిబ్రవరి 14న ఈ మూవీ గ్రాండ్‌గా రిలీజ్ కానుంది.

తారాగణం: ఆనంద్ వర్ధన్, నవమి గయాక్, రోష్ని సాహోతా, రామరాజు, పోసాని కృష్ణ మురళి, కల్పలత గార్లపాటి, కంచరపాలెం రాజు, వీరేన్ తంబిదొరై, జబర్దస్త్ శాంతి కుమార్ తదితరులు. సాంకేతిక విభాగం:
రచన, దర్శకత్వం: ప్రసన్న కుమార్ దేవరపల్లి
నిర్మాతలు, నిర్మాత: సామ్
సహ నిర్మాత: లోకేష్ ఆకుల



సంగీతం: అనూప్ రూబెన్స్, డీవోపీ: ఆనంద రెడ్డి నడకట్ల, ఎడిటర్: వెంకట్, నానిబాబు కారుమంచి, లిరిక్స్: కళ్యాణ్ చక్రవర్తి, శ్రేష్ఠ, ప్రసన్న కుమార్ దేవరపల్లి, ఆర్ట్ డైరెక్టర్: టాగోర్
యాక్షన్: నందు
పీఆర్వో: వంశీ – శేఖర్.

# 'రాజా మార్కండేయ' ఆడియో విడుదల

శ్రీ జగన్మాత రేణుకా క్రియేషన్స్, ఫోర్ ఫౌండర్స్ పతాకాలపై బన్నీ అశ్వంత్ దర్శకత్వంలో సామా శ్రీధర్, పంజాల వెంకట్ గౌడ్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం రాజా మార్కండేయ. వేట మొదలైంది అనేది ఉప శీర్షిక. గౌరిశెట్టి శ్రీనివాస్, బన్నీ అశ్వంత్ కో ప్రొడ్యూసర్స్. యస్ కె మీరావలి, రాయారావు విశ్వేశ్వరరావు, సత్యదీప్ సంగీతాన్ని అందించారు. ఈ చిత్రం ఆడియో ఆవిష్కరణ కార్యక్రమం జనవరి 27న హైదరాబాద్ రామానాయుడు స్టూడియోలో ఆత్మీయ అతిధుల మధ్య ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ హీరో సుమన్, ప్రతాని రామకృష్ణ గౌడ్, హీరో తేజస్ వీరమాచినేని, హీరోయిన్స్ రోమి, దేవిక, ప్రత్యూష, దర్శకుడు బన్నీ అశ్వంత్, నిర్మాతలు సామా శ్రీధర్, పంజల వెంకట్ గౌడ్, సహ నిర్మాతలు గౌరిశెట్టి శ్రీనివాస్, మాజీ టూరిజం ఛైర్మెన్ శ్రీనివాస్ గుప్తా, హైకోర్ట్ అడ్వకేట్ రాపోలు భాస్కర్, హాస్యబ్రహ్మ శంకర్ నారాయణ, సామాజికవేత్త ప్రొడ్యూసర్ డాక్టర్ మూసా అలీ ఖాన్, కటకం శ్రీనివాస్ గుప్తా, ఇన్నా ఫేమ్ కవిరాజ్ దంపతులు, ప్రముఖ సామాజికవేత్త గంగాపురం పద్మా గౌడ్ తదితరులు పాల్గొన్నారు. చిత్రంలోని ఒక్కో పాటను విచ్చేసిన అతిధులు ఆవిష్కరించగా, టీజర్‌ను రాపోలు భాస్కర్ విడుదల చేశారు. సినిమా ట్రైలర్ ను హీరో సుమన్ రిలీజ్ చేశారు. అనంతరం హీరో సుమన్ మాట్లాడుతూ, రాజా మార్కండేయ సినిమా సాంగ్స్ అన్నీ చాలా బాగున్నాయి. టీజర్, ట్రైలర్ చూస్తుంటే మంచి కంటెంట్‌ను నమ్ముకొని తీసినట్టు వుంది. అందరూ కొత్తవాళ్ళైనా సినిమాలో మంచి కథ వుందని అర్థం అవుతుంది. ఇలాంటి కొత్తవాళ్ళని ఎంకరేజ్‌చేయాలి. అప్పుడే మంచి సినిమాలు వస్తాయి. చిత్రంలో శివయ్య పాట చాలా అద్భుతంగా ఉంది. రాబోయే శివరాత్రి పండుగకు ప్రతి దేవాలయంలో ఈ పాట మార్మోగుతుంది. ఈ చిత్రం మంచి విజయం సాధించి నిర్మాత దర్శకులకు మంచి లాభాలు రావాలి అన్నారు. సంగీత దర్శకులు యస్ కె.మీరావలి, రాయారావు విశ్వేశ్వరరావు మాట్లాడుతూ, బన్నీ ఆధ్వర్యంలో ఫోర్ ఫౌండర్స్ టీం మమ్ములను తీసుకొచ్చి ఈ చిత్రానికి మ్యూజిక్ చేయించారు. వారివల్లే మేము ఇండస్ట్రీకి రాగలిగాము. ఆడియోతో పాటు సినిమాని కూడా పెద్ద విజయం చేయాలని కోరుకుంటు న్నాము అన్నారు. ప్రతాని రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ, చిత్ర దర్శకుడు బన్నీ మా సభ్యుడే. చాలా టాలెంట్ వున్న వ్యక్తి. నిర్మాతలు మా జిల్లాకు చెందినవారు. అందరూ చాలా కష్టపడి ఈ సినిమా చేశారు. సాంగ్స్ ట్రైలర్ అద్భుతంగా వున్నాయి. డెఫినెట్‌గా ఈ సినిమా హిట్ అవుతుంది అన్నారు.



# 'బ్రహ్మా ఆనందం' నుంచి సెకండ్ సింగిల్ సాంగ్

మళ్ళీ రావా, ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ, మసూద వంటి హిట్ చిత్రాలతో స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రేక్షకుల్లో తనదైన ముద్రను వేసుకుంది. హ్యాట్రిక్ హిట్ల తరువాత ప్రస్తుతం ఓ సున్నితమైన అంశంతో ఎంటర్‌టైన్మెంట్ ఇచ్చేందుకు 'బ్రహ్మా ఆనందం' అనే చిత్రంతో వస్తోంది. సక్సెస్ ఫుల్ ప్రొడక్షన్ హౌస్‌కి ఇది నాలుగో ప్రాజెక్ట్. ఈ చిత్రంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత బ్రహ్మానందం, అతని కుమారుడు రాజా గౌతమ్ ప్రధాన పాత్రలు పోషించారు. ప్రియా వడ్లమాని, ఐశ్వర్య హోలక్కల్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. శ్రీమతి సావిత్రి, శ్రీ ఉమేష్ కుమార్ సమర్పణలో రూపొందించిన ఈ చిత్రాన్ని నూతన దర్శకుడు ఆర్‌వీఎస్ నిఖిల్ అద్భుతంగా తెరకెక్కించారు. విజయవంతమైన నిర్మాత రాహుల్ యాదవ్ నక్కా ఈ సినిమాను భారీ ఎత్తున నిర్మించారు. 'బ్రహ్మ ఆనందం' టీజర్ అందరినీ నవ్విస్తూనే గుండెకు హత్తుకునే ఎమోషన్స్‌ను చూపించింది. ఈచిత్రాన్ని ఫిబ్రవరి 14న గ్రాండ్‌గా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే ప్రమోషన్స్‌ను పెంచేశారు. ఇందులో భాగంగా విలేజ్ సాంగ్ అనే రెండో పాటను మేకర్లు రిలీజ్ చేశారు. ఈ పాటను ఆస్కార్ విన్నింగ్ మ్యూజిక్ డైరెక్టర్ ఎం.ఎం.కీరవాణి విడుదల చేశారు. ఈ పాటకు శాండిల్య పిసపాటి బాణీ అందరినీ హత్తుకునేలా ఉంది. సురేష్ బనిశెట్టి రాసిన సాహిత్యం ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. ఇక ఈ లిరికల్ వీడియోని చూస్తుంటే బ్రహ్మానందం, రాజా గౌతమ్ మధ్య సన్నివేశాల్ని ఆడియెన్స్ ఎంజాయ్ చేసేలా ఉన్నాయి. రామ్ మిరియాల గాత్రం ఈ పాటకు స్పెషల్ అట్రాక్షన్ అయింది. ఆయన గాత్రంలో ఈ పాట మళ్లీ మళ్లీ వినాలనే కుతుహలాన్ని పెంచేస్తోంది. ఈచిత్రంలో వెన్నెల కిషోర్, సంపత్ రాజ్, రాజీవ్ కనకాల కీలక పాత్రల్లో నటించారు. శాండిల్య పిసాపాటి సంగీతం సమకూర్చగా, మితేష్ పర్వతనేని కెమెరామెన్‌గా, ప్రణీత్ కుమార్ ఎడిటర్‌గా పనిచేశారు.




నటీనటులు: రాజా గౌతమ్, పద్మశ్రీ బ్రహ్మానందం, వెన్నెల కిషోర్, ప్రియా వడ్లమాని, ఐశ్వర్య హోలక్కల్, రాజీవ్ కనకాల, సంపత్ రాజ్, రఘు బాబు, ప్రభాకర్, దివిజ ప్రభాకర్, దయానంద్ రెడ్డి తదితరులు.

# 'తల్లి మనసు'కు పన్ను మినహాయింపు ఇవ్వాలి

## ఆర్ నారాయణ మూర్తి

రచిత మహాలక్ష్మి, కమల్ కామరాజు, సాత్విక్, సాహిత్య ప్రధాన పాత్రధారులుగా ముత్యాల మూవీమేకర్స్ పతాకంపై సీనియర్ దర్శకుడు ముత్యాల సుబ్బయ్య సమర్పణలో ఆయన తనయుడు ముత్యాల అనంత కిషోర్ తొలి సారి నిర్మాతగా మారి, నిర్మించిన చిత్రమిది. పూర్వాశ్రమంలో దర్శకత్వ శాఖలో పనిచేసి, అనుభవం గడించిన వి.శ్రీనివాస్ (సిప్పీ) దర్శకుడిగా పరిచయమైన ఈ చిత్రం ఇటీవల విడుదలైన సంగతి తెలిసిందే. కాగా తెలుగు సినీడైరెక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ చిత్రం యూనిట్‌కు అభినందన సత్కారం జరిగింది. ఈ సందర్భంగా దర్శకుల అసోసి యేషన్‌కు ఈ చిత్రం ప్రదర్శనను హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్‌లో ఏర్పాటు చేశారు. చిత్రాన్ని తిలకించిన అనంతరం ఆర్. నారాయణమూర్తి మాట్లాడుతూ, ధూమపానం, మద్యపానం హానికరమని తెలియజేసేందుకు ప్రకటనల కోసం ప్రభుత్వాలు కోట్లాది రూపాయలు వెచ్చిస్తుంటాయి. అవయవ దానం విశిష్టతను సైతం ప్రభుత్వాలు ప్రచారం చేస్తుంటాయి. అయితే అవయవదానం ప్రాముఖ్యతను తెలియజేయ డంతో పాటు తల్లి త్యాగనిరతిని, గొప్పతనాన్ని ఆవిష్కరించిన ఇలాంటి మంచి చిత్రాలను ప్రేక్షకులతో పాటు ప్రభుత్వా లు ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అందుకోసం ఈ చిత్రానికి వినోదపు పన్ను మినహాయింపు ఇవ్వాలి అని అన్నారు. సీనియర్ నిర్మాత పోకూరి బాబూరావు మాట్లాడుతూ, మనసుకు హత్తుకునే సినిమా ఇది. సెకండ్ ఆఫ్ హైలైట్ అని పేర్కొనగా, సినిమాను చూస్తున్నంత సేపు ప్రేక్షకులు కథలో, పాత్రలలో లీనమవుతారు అన్న అభిప్రాయాన్ని దర్శకులు భీమనేని శ్రీనివాసరావు, ముప్పలనేని శివ వ్యక్తంచేశారు. చిత్ర సమర్పకులు ముత్యాల సుబ్బయ్య మాట్లాడుతూ, చాలాకాలం తర్వాత ఓ మంచి చిత్రాన్ని చూశామంటూ ప్రేక్షకులు చెబుతుండటం ఎనలేని సంతోషాన్ని కలిగించిందని చెప్పారు. తల్లి తపన, భావోద్వేగాన్ని ఆవిష్కరించిన ఈ చిత్రంలో మంచి ఎంటర్ టైన్మెంట్ ఉందని అన్నారు. మంచి చిత్రాలు రావడం లేదని కొందరు అంటుంటారని, అయితే ఇలాంటి మంచి చిత్రాలు చూసి, ఆదరించినప్పుడు ఇలాంటి చిత్రాలు తీసేందుకు స్ఫూర్తిదాయకం అవుతుందని అన్నారు. తమ తమ కుటుంబ సభ్యులతో కలసి మహిళలు మరింతగా ఆదరించాల్సిన చిత్రమిదని అన్నారు. చిత్రానికి వచ్చిన మంచి టాక్ తో కలెక్షన్లు మరింతగా పెరుగుతాయని తాము భావిస్తున్నామని చెప్పారు. అలాగే నిర్మాతగా ఓ మంచి చిత్రం తీయాలన్న మా పెద్ద అబ్బాయి అనంత కిశోర్ సంకల్పం, అభిరుచే ఈ చిత్ర నిర్మాణానికి దోహదం చేసిందని అన్నారు.






# మహిళల అండర్ 19 వరల్డ్ కప్‌లో భారత్ భారీ విజయం

**ఢిల్లీ:** అండర్ 19 మహిళల టీ20 ప్రపంచ కప్ లో భాగంగా స్కాంట్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత్ భారీ విజయం సాధించింది. భారత జట్టు ఈ మ్యాచులో 150 పరుగుల భారీ విజయాన్ని అందుకుంది. భారత్, స్కాట్లాండ్ మహిళల జట్ల మధ్య మంగళవారం జరిగిన ఈ మ్యాచ్‌లో భారత ప్లేయర్లు ఓ వైపు బ్యాటుతో, మరోవైపు బాల్‌తో రెచ్చిపోయారు. ఈ మ్యాచ్‌లో మొదట టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకోగా, ఓపెనర్లు గొంగడి త్రిష, కమలిని మొదటి వికెట్ 147 పరుగులు భాగస్వామ్యాన్ని అందించారు. అనంతరం కమలిని 53 పరుగుల వద్ద అవుట్ కాగా, త్రిష స్కాట్లాండ్ బౌలర్లపై విరుచుకుపడింది. 59 బంతులు ఆడి 4 సిక్సర్లు, 13 ఫోర్లతో ఏకంగా 110 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచింది. అలాగే మరో బ్యాటర్ సానిక చాల్కే కూడా 20 బంతుల్లో 29 పరుగులు చేయగా, నిర్ణీత 20 ఓవర్లకు భారత్ 208 పరుగుల భారీ స్కోరు చేసింది. ఈ మ్యాచ్‌లో భారత బౌలర్లు, అయుషి శుక్ల 4 వికెట్లు, వైష్ణవి శర్మ, త్రిష 3 వికెట్లు తీసుకున్నారు. దీంతో స్కాట్ లాండ్ జట్టు 14 ఓవర్లకు 58 పరుగుల వద్ద ఆలౌట్ అయింది. ఫలితంగా భారత జట్టు ఈ మ్యాచ్‌లో 150 పరుగుల విజయాన్ని అందుకుంది.

మహిళల టెన్నిస్ ర్యాంకింగ్స్‌లో..

# సహజ నం.2

## సుమిత్, బోపన్నలకు షాక్



ఢిల్లీ: రెండు నెలల విరామం తర్వాత తెలంగాణ టెన్నిస్ క్రీడాకారిణి యామలపల్లి సహజ మళ్లీ టాప్-300లోకి దూసుకువచ్చింది. మహిళల టెన్నిస్ సంఘం (డబ్ల్యూటీఏ) తాజా విడుదల చేసిన సింగిల్స్ ర్యాంకింగ్స్‌లో సహజ ఏకంగా 21 స్థానాలు పురోగతి సాధించి 294వ స్థానానికి చేరుకుంది. ప్రస్తుతం డబ్ల్యూటీఏ ర్యాంకింగ్స్‌లో భారత్ నుంచి అత్యుత్తమ ర్యాంక్ సహజదే కావడం విశేషం. ఫలితంగా ఆమె మళ్లీ భారత్ నంబర్ వన్ ప్లేయర్‌గా నిలిచింది. తొమ్మిది స్థానాలు పడిపోయిన అంకిత రైనా 295వ ర్యాంక్‌కు చేరుకోగా, తెలంగాణకే చెందిన మరో ప్లేయర్ భమిడిపాటి శ్రీవల్లి రష్మిక 332వ ర్యాంక్‌లో ఉంది. ఇక 2024 నవంబర్ 286వ స్థానంలో నిలిచిన సహజ ఆ తర్వాత ర్యాంకింగ్స్‌లో పడిపోయి 300 నుంచి బయటకు వచ్చింది. అయితే గతవారం బెంగళూరులో జరిగిన అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య (ఐటీఎఫ్) డబ్ల్యూ 100 టోర్నీలో క్వార్టర్ ఫైనల్ చేరుకోవడంతో ఆమె ర్యాంక్ మెరుగైంది. కాగా అసోసియేషన్ ఆఫ్ టెన్నిస్ ప్రొఫెషనల్స్ (ఏటీపీ) ర్యాంకింగ్స్‌లో భారత ప్లేయర్ సుమిత్ నగాల్ ర్యాంక్ దిగజారింది. పదినెలల తర్వాత అతను టాప్-100లో చోటు కోల్పోయాడు. ఈ తాజా ర్యాంకింగ్స్‌లో నగాల్ 15 స్థానాలు పడిపోయి 106వ ర్యాంక్లో నిలిచాడు. గత ఏడాది ఫిబ్రవరిలో టాప్-100లోకి వచ్చిన నగాల్ గత వారం వరకు వందలోపు కొనసాగాడు. అయితే ఆస్ట్రేలియన్ ఓపెన్లో తొలి రౌండ్లోనే ఓడిపోవడంతో నగాల్ ర్యాంక్ పడిపోయింది. భారత్‌కే చెందిన శశికుమార్ ముకుంద్ 365వ ర్యాంక్‌లో, రామ్ కుమార్ రామనాథన్ 406వ ర్యాంక్‌లో, కరణ్ సింగ్ 496వ ర్యాంక్‌లో ఉన్నారు. మరోవైపు పురుషుల డబుల్స్ ర్యాంకింగ్స్‌లో భారత్ వెటరన్ స్టార్ రోహన్ బోపన్న ఐదు స్థానాలు పడిపోయి 21వ ర్యాంక్‌లో నిలిచాడు. గత ఏడాది ఆస్ట్రేలియన్ ఓపెన్ డబుల్స్‌లో విజేతగా నిలిచిన బోపన్న ఈసారి తొలి రౌండ్ లోనే వెనుదిరగడం అతని ర్యాంక్‌పై ప్రభావం చూపింది. టాప్-100లో భారత్ నుండి ఆరుగురు ఉండటం విశేషం. యూకీ బాంబ్రీ 47వ ర్యాంక్‌లో ఎలాంటి మార్పు లేదు. శ్రీరామ్ బాలజీ 64వ ర్యాంక్‌లో ఉండగా, హైదరాబాద్ ప్లేయర్ బొల్లిపల్లి రిత్విక్ ఏడు స్థానాలు పడిపోయి 79వ ర్యాంక్‌కు చేరుకున్నాడు. అర్జున్ ఖడే 83వ ర్యాంక్, జీవన్ నెడుంజెళియన్ సరిగ్గా 100వ ర్యాంక్‌లో ఉన్నారు.

వరల్డ్ అథ్లెటిక్స్ ఇండోర్‌లో..

# హర్డిల్స్‌లో జ్యోతికి స్వర్ణం

## తేజాస్‌కు కాంస్యం





**ఢిల్లీ:** భారత్ అథ్లెట్ యర్రాజి జ్యోతి ఈ ఏడాది పోటీపడ్డ తొలి రేసులోనే సత్తా చాటింది. ఫ్రాన్స్‌లోని నాన్‌టెస్‌లో జరిగిన ఎలీట్ ఇండోర్ మీటింగ్ టోర్నీలో జ్యోతి 60 మీటర్ల హర్డిల్స్‌లో స్వర్ణం సాధించింది. అది కూడా జాతీయ రికార్డు టైమింగ్‌తో విజేతగా నిలిచింది. వరల్డ్ అథ్లెటిక్స్ ఇండోర్ టూర్ లెవెల్ మీట్‌లో భాగంగా జరిగిన ఈ రేసులో జ్యోతి రెండుసార్లు తన జాతీయ రికార్డును అధిగమించడం విశేషం. తొలుత హీట్స్‌లో 8.07 సెకన్ల టైమింగ్ నమోదు చేసి ఫైనల్స్‌లో ఏకంగా 8.04 సెకన్లలోనే గమ్యాన్ని చేరుకుంది. ఈ క్రమంలో గతంలో తన పేరిటనున్న 8.12 సెకన్ల ప్రదర్శనను జ్యోతి మరింత మెరుగుపరచుకుంది. అయితే, ఈ ఏడాది మార్చిలో చైనాలో జరిగే ప్రపంచ ఇండోర్ ఛాంపియన్‌షిప్‌కు అర్హత మార్క్ 7.84 సెకన్ల టైమింగ్‌ను మాత్రం ఇంకా అందుకోవాల్సి ఉంది. ఇక, ఇదే టోర్నీ పురుషుల 60 మీటర్ల హర్డిల్స్ ఈవెంట్‌లో భారత అథ్లెట్ తేజాస్ షిర్సే 7.68 సెకన్ల టైమింగ్‌తో కాంస్య పతకం అందుకున్నాడు.

# హరికేన్స్‌కే బిగ్‌బాష్ టైటిల్

**ఢిల్లీ:** ఆస్ట్రేలియా లీగ్ బిగ్‌బాష్-2025 సీజన్ టైటిల్‌ను హోబర్ట్ హరికేన్స్ జట్టు చేజిక్కించుకుంది. సోమవారం జరిగిన ఫైనల్లో హోబర్ట్ హరికేన్స్ జట్టు ఏడు వికెట్ల తేడాతో సిడ్నీ థండర్స్‌ను చిత్తుచేసింది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన సిడ్నీ జట్టు 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 182 పరుగుల భారీస్కోర్‌ను నమోదు చేయగా, ఆ లక్ష్యాన్ని హోబర్ట్ జట్టు 14.1 ఓవర్లలో కేవలం 3 వికెట్లు కోల్పోయి ఛేదించింది.

హోబర్ట్ ఓపెనర్ మిచెల్ ఓవెన్ (108 నాటౌట్‌గా 42 బంతుల్లో 6ఫోర్లు, 11 సిక్సర్లు) ఒంటి చేత్తో మ్యాచ్‌ను ముగించాడు. అంతకుముందు సిడ్నీ జట్టు ఓపెనర్ సింఘ్వా (67), వార్నర్ (48) తొలి వికెట్‌కు 97 పరుగులు జతచేశారు. ఆ తర్వాత బిల్లింగ్స్ (20), డేవిస్ (26), గ్రీన్ (16) రాణించడంతో సిడ్నీ జట్టు 182 పరుగుల భారీస్కోర్‌ను నమోదు చేసింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ మిచెల్ ఓవెన్‌కు దక్కింది.



# ఒకే మ్యాచ్‌తో వన్డే కెరీర్ క్లోజ్

## వారికి అదే లాస్ట్ ఛాన్స్

## బ్లూ జెర్సీకీ భారత్ దిగ్గజాలు దూరం

**ఢిల్లీ:** ప్రతి క్రికెటర్ తన దేశం కోసం క్రికెట్ ఆడి ఎంతో పేరు సంపాదించాలని కలలు కంటారు. కానీ, భారతదేశం తరపున వన్ డే ఇంటర్నేషనల్ ఆడే అవకాశం పొందిన దిగ్గజ భారతీయ క్రికెటర్లు కూడా ఉన్నారు. కానీ అదే మ్యాచ్ వారి చివరి మ్యాచ్ అని నిరూపితమైంది. కేవలం ఒక మ్యాచ్ ఆడిన తర్వాత వన్డే కెరీర్ ముగించిన నలుగురు భారతీయ దిగ్గజ క్రికెటర్లు ఉన్నారు. 35 ఏళ్ల పర్వేజ్ రసూల్ జమ్మూ కాశ్మీర్‌లో జన్మించిన ఆల్‌రౌండర్. పర్వేజ్ రసూల్ కుడిచేతి వాటం బ్యాట్స్‌మెన్, ఆఫ్‌బ్రేక్ బౌలర్. 2014 ఐపీఎల్ వేలంలో పర్వేజ్ రసూల్‌ను సన్‌రైజర్స్ హైదరాబాద్ రూ.95 లక్షల రూపాయలకు కొనుగోలు చేసింది. ఐపీఎల్‌లో ఆడే అవకాశం పొందిన జమ్మూ కాశ్మీర్‌కు చెందిన తొలి క్రికెటర్‌గా పర్వేజ్ రసూల్ రికార్డు సాధించాడు. పర్వేజ్ 15 జూన్ 2014న మిర్పూర్‌లో బంగ్లాదేశ్‌తో జరిగిన భారత క్రికెట్ జట్టు కోసం తన వన్డే అంతర్జాతీయ అరంగేట్రం చేశాడు. అయితే, అతని మొదటి వన్డే మ్యాచ్ అతని చివరి మ్యాచ్ అని నిరూపితమైంది. ఈ మ్యాచ్‌లో పర్వేజ్ రసూల్‌కు బ్యాటింగ్ చేసే అవకాశం రాలేదు. కానీ, బౌలింగ్‌లో 2 వికెట్లు పడగొట్టాడు. మరో ప్లేయర్ పంకజ్ సింగ్ 5 జూన్ 2010న శ్రీలంకతో తన కెరీర్‌లో మొదటి వన్డే ఇంటర్నేషనల్ మ్యాచ్ ఆడాడు. అయితే, అతని మొదటి మ్యాచ్ అతనికి అదే చివరి మ్యాచ్ అని అయింది. ఉత్తరప్రదేశ్‌కు చెందిన పంకజ్ ఒక ఫాస్ట్ బౌలర్. శ్రీలంకపై పంకజ్ సింగ్ 42 బంతుల్లో 45 పరుగులు ఇచ్చాడు. కానీ, ఒక్క వికెట్ కూడా తీయలేదు. అలాగే మహారాష్ట్ర ఫైజ్ ఫజల్ ఎడమచేతి వాటం బ్యాట్స్‌మెన్. గతంలో సెంట్రల్ జోన్, ఇండియా రెడ్, ఇండియా అండర్19, రైల్వేస్, రాజస్థాన్ రాయల్స్ తరపున ఆడిన విదర్భ క్రికెట్ జట్టు తరపున ఆడాడు. 2015-16 దేవధర్ ట్రోఫీలో, ఫైజ్ ఫజల్ ఇండియా బితో జరిగిన ఫైనల్‌లో ఇండియా ఎ తరపున 112 బంతుల్లో 100 పరుగులు చేశాడు. 2015-16 ఇరానీ కప్‌లో ముంబైకి వ్యతిరేకంగా 480 పరుగుల విజయవంతమైన పరుగులో రెస్ట్ ఆఫ్ ఇండియా తరపున ఫైజ్ ఫజల్ 127 పరుగులు చేశాడు. అతను 2018-19 దులీప్ ట్రోఫీకి ఇండియా బ్లూ జట్టుకు కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. ఫైజ్ ఫజల్ 2016 సంవత్సరంలో జింబాబ్వేతో తన మొదటి వన్డే ఇంటర్నేషనల్ మ్యాచ్ ఆడాడు. ఇందులో అతను 61 బంతుల్లో 90.16 స్ట్రైక్ రేట్‌తో 55 పరుగులు చేశాడు. కానీ, ఇప్పుడు ఈ తొలి వన్డే అంతర్జాతీయ మ్యాచ్ అతని చివరి మ్యాచ్ అయింది. ఇక బీఎస్ చంద్రశేఖర్ 16 ఏళ్ల కెరీర్‌లో 58 టెస్టు మ్యాచ్‌లు ఆడి 29.74 సగటుతో 242 వికెట్లు తీశాడు. తన మొత్తం టెస్ట్, ఫస్ట్‌క్లాస్ కెరీర్‌లో సాధించిన పరుగుల కంటే ఎక్కువ వికెట్లు తీసిన ప్రపంచంలోని ఏకైక క్రికెటర్ చంద్రశేఖర్. 1972లో ఆయనకు పద్మశ్రీ పురస్కారం లభించింది. చంద్రశేఖర్ 1972లో విస్డెన్ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్‌గా ఎంపికయ్యాడు. 2002లో భారతదేశానికి విస్డెన్ అవార్డును గెలుచుకున్నాడు. అయితే వన్డే ఇంటర్నేషనల్ మ్యాచ్‌లో చంద్రశేఖర్ 1976లో న్యూజిలాండ్‌తో ఆడాడు. అందులో అతను బౌలింగ్‌లో 12 సగటుతో 36 పరుగులకు 3 వికెట్లు తీసుకున్నాడు. అతను బ్యాటింగ్‌లో 13 బంతుల్లో 11 పరుగులు చేశాడు.

# బడ్జెట్‌లో మధ్యతరగతికి ఊరట!

**న్యూఢిల్లీ, జనవరి 28:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి ఒకటో తేదీన పార్లమెంట్‌లో కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. దేశ ప్రగతి, ప్రజల సంక్షేమాన్ని లెక్కలోకి తీసుకుని బడ్జెట్‌లో రాయితీలు, మినహాయింపులు ఇస్తారు. ప్రస్తుతం నిత్యావసరాలు, ఇతర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. వాటికి అనుగుణంగా వేతనాలు లేవు. దీంతో జీతంలో ఎక్కువ భాగంగా ఖర్చు చేయాల్సివస్తోంది. ఈ నేపథ్యంలో ఆదాయపు పన్ను చెల్లించే వేతన జీవులందరూ పన్ను మినహాయింపు కోసం ఎదురు చూస్తున్నారు. సాధారణంగా బడ్జెట్ ప్రక్రియలో ఖరారు చేసిన చివరి అంశాలలో ఆదాయపు పన్ను రేట్లు ఉంటాయి. చాలా మంది ఆర్థిక వేత్తలు, నిపుణులు ఆదాయపు పన్ను మినహాయింపు పెంపు పైనే ప్రభుత్వానికి సలహాలు, సూచనలు చేశారు. ముఖ్యంగా మధ్య తరగతిపై భారాన్ని తగ్గించడానికి పన్ను రేట్లను పునర్నిర్మించాలని వాదించారు. గతేడాది ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ జీతం పొందే వ్యక్తుల కోసం స్టాండర్డ్ డిడక్షన్‌ను రూ.75 వేలకు పెంచారు. అలాగే పన్ను శ్లాబ్ లను కూడా సవరించారు. ఈ మార్పుల వల్ల పన్ను చెల్లింపుదారులకు రూ.17,500 నికర లాభం వస్తుందని తెలిపారు. కొత్త బడ్జెట్‌లో స్టాండర్డ్ డిడక్షన్‌ను మరింత పెంచడంపై ప్రభుత్వంలో చర్చలు జరిగాయి. దీన్నిపెంచితే పన్ను చెల్లింపుదారులందరికీ గణనీయమైన ఉపశమనం కలుగుతుంది. ప్రధానంగా మధ్యతరగతి ప్రజలకు ఆదాయాన్ని పొదుపు చేసుకునే వీలుంటుంది. ప్రస్తుతం పాత, కొత్త విధానాల్లో ఆదాయపు పన్ను చెల్లింపులు జరుగుతున్నాయి. కొత్త పన్ను విధానంలో రూ.మూడు లక్షల వరకూ పన్ను ఉండదు. రూ.3 లక్షల నుంచి రూ.7 లక్షల వరకూ ఐదు శాతం, రూ.7 లక్షల నుంచి రూ.పదిలక్షల వరకూ పదిశాతం, రూ.10 లక్షల నుంచి రూ.12 లక్షల వరకూ 15 శాతం, రూ.12 లక్షల నుంచి రూ.15 లక్షల వరకూ 20 శాతం, రూ.15లక్షలకు పైబడి 30శాతం చెల్లించాలి. ఒక పాత పన్ను విధానంలోరూ.2.50 లక్షల వరకూ పన్ను ఉండదు. రూ.2.50 లక్షల నుంచి రూ.5 లక్షల వరకూ ఐదు శాతం, రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకూ 20 శాతం, రూ.10 లక్షలకు పైబడి 30 శాతం పన్ను విధిస్తారు. కొత్త పన్ను విధానంలో రేట్లను మెరుగుపర్చడంతో పాటు ఆరోగ్య బీమా, పెన్షన్ కాంట్రిబ్యూషన్ వంటి ఖర్చులకు రాయితీలు పెంచే ప్రతిపాదనలు కూడా ఉన్నాయి. ఎస్‌బీఐ నుంచి వచ్చిన నివేదిక ప్రకారం రూ.50 వేల వరకూ ఆరోగ్య బీమా మినహాయింపులు, రూ.75 వేల నుంచి రూ.1 లక్ష వరకూ నేషనల్ పెన్షన్ స్కీమ్ విరాళాలు ఉన్నాయని సూచించారు.





# పిఎఫ్ ఖాతాల్లో కీలక మార్పులు

**ముంబై, జనవరి 28:** ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ (ఈపీఎఫ్‌వో) పర్యవేక్షణలో ఈపీఎఫ్ ఖాతాలు ఉంటాయి. ఈ నేపథ్యంలో 2025 లో కొత్తగా ఐదు మార్పులను ఈపీఎఫ్‌వో తీసుకువచ్చింది. చందా దారులకు ప్రయోజనం కల్పించే ఈ మార్పులను గురించి తెలుసుకుందాం. సాధారణంగా ఒక వ్యక్తి ఉద్యోగంలో చేరినప్పుడు ఈపీఎఫ్ ఖాతాను ప్రారంభిస్తారు. అతడు ఉద్యోగం చేస్తున్న కొద్దీ దానికి చెల్లించే మొత్తం పెరుగుతుంది. ఒక కంపెనీకి నుంచి మరో కంపెనీకి మారినప్పుడు కూడా ఎలాంటి ఇబ్బంది ఉండదు. అయితే కాలనుగుణంగా ఈపీఎఫ్ ఖాతాలకు సంబంధించి మార్పుల ప్రక్రియ గతంలో కొంచెం కష్టతరంగా ఉండేది. దీనివల్ల చాలామంది చందా దారులు వాటిని అలాగే వదిలేసేవారు. ఇప్పుడు వాటిని సులభతరం చేస్తూ ఈపీఎఫ్‌వో కొత్తగా నిబంధనలు మార్చింది. జాయింట్ డిక్లరేషన్ ప్రాసెస్ జాయింట్ డిక్లరేషన్ ప్రాసెస్ విషయంలో ఈపీఎఫ్‌వో కొత్త సర్క్యులర్ జారీ చేసింది. చందాదారుల సౌలభ్యం కోసం ఈ మార్పు చేసింది. దీని ద్వారా ఎస్ వోపీ వెర్షన్ 3.0 ప్రతిపాదనల్లో కొన్నింటిని మార్చడం సులభతరమవుతుంది. 2024 జూలై 31 నుంచి అమల్లోకి వచ్చిన స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ పాత వెర్షన్ ను మార్పు చేసింది. కొత్త వెర్షన్‌లో సభ్యుల కోసం నూతన వర్గీకరణలు, సవరించిన డాక్యుమెంట్ సమర్పణ పద్ధతులు, యజమానులు హక్కుదారుల కోసం నవీకరించిన విధానాల్లో కొన్ని మార్పులు వచ్చాయి. సెంట్రలైజ్డ్ పెన్షన్ పేమెంట్ స్కీమ్ (సీపీపీఎస్) ఈపీఎఫ్‌వో 2025 జనవరి ఒకటి నుంచి సెంట్రలైజ్డ్ పెన్షన్ పేమెంట్ స్కీమ్ (సీపీపీఎస్)ను అందుబాటులోకి తీసుకువచ్చింది. నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా పెన్షన్ ఇవ్వనుంది. దీని ద్వారా దేశంలోని ఏ బ్యాంకు నుంచైనా పెన్షన్ తీసుకునే అవకాశం కల్పించింది. తద్వారా ఇకపై పెన్షన్ పేమెంట్ ఆర్డర్ల అవసరం ఉండదు. ఉద్యోగుల పెన్షన్ స్కీమ్ (ఈపీఎస్) కింద అధిక సంపాదన పొందుతున్న వ్యక్తుల పెన్షన్ కేసుల ప్రాసెసింగ్ విధానాలను వివరిస్తూ ఈపీఎఫ్ వో కొత్త సర్క్యులర్ విడుదల చేసింది.




# ఎన్విడియాకు 600 బిలియన్ డాలర్ల లాస్

**వాషింగ్టన్, జనవరి 28:** అమెరికాకు చెందిన అతిపెద్ద చిప్ తయారీదారు ఎన్విడియా గత ఏడాది ఒక్క రోజునే భారీగా లాభపడి వాల్ స్ట్రీట్‌లో కొత్త చరిత్రను సృష్టించింది. అయితే ప్రస్తుతం ఇదే కంపెనీ ఒక్క రోజులో భారీ పతనాన్ని చూస్తూ మరోసారి చరిత్రలోకి ఎక్కింది. సోమవారం అమెరికా మార్కెట్లలో ఎన్విడియా షేర్లను విక్రయించటానికి పెట్టుబడిదారులు పోటీ పడటంతో కంపెనీ మార్కెట్ విలువ ఒక్క రోజులో ఏకంగా 600 బిలియన్ డాలర్ల మేర తుడుకుపోయింది. వాస్తవానికి ఇంత భారీ స్థాయిలో కంపెనీ షేర్ల పతనానికి కారణం చైనీస్ ఏఐ యాప్ డీప్‌సీక్ కారణంగా తెలుస్తోంది. అమెరికా మార్కెట్లతో పాటు ఇండియా మార్కెట్లు కూడా సోమవారం చెత్త పనితీరును కనబరిచాయి. ఈ క్రమంలో ఎన్విడియా స్టాక్ ధర ఇంట్రాడేలో 18 శాతంమేర క్షీణతను చూసి కనిష్ఠంగా 116.70 డాలర్లకు దిగ జారింది. అయితేమార్కెట్ల ముగింపు సమయంలో ఎన్విడియా స్టాక్ ధర ఒక్కోటి 118.58 స్థాయికి చేరుకోగా కంపెనీ మార్కెట్ క్యాప్ 592.74 బిలి యన్ డాలర్ల మేర ఆవిరైపోయిం ది. విపరీతమైన అమ్మకాల ఒత్తిడికి లోనైన కంపెనీ తన మూడు లక్షల కోట్ల డాలర్ల మార్కును విలువ విష యంలో కోల్పోయింది. దీంతో ప్రస్తు తం ఎన్విడియా మార్కెట్ క్యాప్ 2.9 లక్షల కోట్ల డాలర్ల వద్ద కొనసాగుతోంది. దీంతో విలువైన కంపెనీల జాబితాలో ఎన్విడియా మైక్రోసాఫ్ట్, ఆపిల్ తర్వాతి స్థానానికి పడిపోయింది. చైనీస్ ఏఐ స్టార్టప్ డీప్‌సీక్ ప్రజాదరణ పొందడం వల్ల సోమవారం పెట్టుబడిదారులు ఎన్విడియాపై విశ్వాసం కోల్పోయారు. ఎన్విడియాకు డీప్‌సీక్ పెద్ద పోటీదారుగా మారుతుందనే వార్తల నేపథ్యంలో ఇన్వెస్టర్లు ఆందోళనకు గురయ్యారు. తక్కువ సమయంలో అలాగే తక్కువ పెట్టుబడితో డీప్సీక్ లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్ అభివృద్ధి చేసిందని నిపుణులు చెబుతున్నారు.




# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జనవరి 28:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలున్నా, దేశీయంగా బ్యాంకింగ్, ఫైనాన్షియల్ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతుతో సూచీలు భారీగా లాభపడ్డాయి. బ్యాంకింగ్ వ్యవస్థలోకి నిధులను జొప్పించేందుకు రూ.60వేల కోట్ల విలువైన ప్రభుత్వ సెక్యూరిటీస్‌ను బహిరంగ మార్కెట్ కార్యకలాపాల ద్వారా కొనుగోలు చేయనున్నట్లు ఆర్‌బిఐ ప్రకటించడం ఇందుకు నేపథ్యంలో ముఖ్యంగా హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్ వంటి షేర్లు సూచీలకు దన్నుగా నిలిచాయి. చివరికి సెన్సెక్స్ 535.24 పాయింట్ల లాభంతో 75,901.14 పాయింట్ల వద్ద నిలిచింది,. నిఫ్టీ కూడా 128.10 పాయింట్లు పెరగఇవ 22,957.25 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 22 పైసలు క్షీణించి రూ.86.53 వద్ద నిలిచింది. బజాజ్ ఫైనాన్స్, యాక్సిస్ బ్యాంకు, బజాజ్ ఫిన్‌సర్వ్, హెచ్‌డిఎఫ్‌సిబ్యాంకు, టాటా మోటార్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. సన్‌ఫార్మా, ఎల్అండ్‌టి, ఎల్అండ్‌టి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఐటిసి, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ వంటి షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ 77 డాలర్ల వద్ద ట్రేడవగా, బంగారం ఔన్సు 2748 డాలర్ల వద్ద కొనసాగింది. ఇటీవల కాలంలో మార్కెట్లు భారీగా పతనమైన నేపథ్యంలో ఇదే సదవకాశంగా భావించి ఇన్వెస్టర్లు కొనుగోళ్లకు దిగడంతో మార్కెట్లు పెరగడానికి ఒక కారణమని నిపుణులు చెబుతున్నారు.

# వాణిజ్యం

# సెబి కొత్త చీఫ్ కేంద్రం కోసం ప్రకటన..

**ముంబై, జనవరి 28:** ప్రస్తుత సెబి చైర్ పర్సన్ మాధాబీ పురి బుచ్ పదవీ కాలం మరో నెల రోజుల్లో ముగియనుంది. దీంతో కేంద్ర ఆర్థిక మంత్రి కొత్త వ్యక్తి నియామకానికి ఆసక్తి గత వారి నుంచి దరఖాస్తులను స్వీకరించేందుకు ఆహ్వానించింది. ఈ పదవికి ఎంపికైన వారు 5 యేళ్ల పాటు కొనసాగుతారు. దేశీయ స్టాక్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెక్యూరిటీస్ అండ్ ఎక్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా చైర్ పర్సన్ నియామకానికి కేంద్ర ప్రభుత్వం దరఖాస్తులు ఆహ్వానించింది. ప్రస్తుత సెబి చైర్ పర్సన్ మాధాబీ పురి బుచ్ పదవీ కాలం ఫిబ్రవరి 28తో ముగియనుంది. ఆమె పదవీ కాలానికి నెల రోజుల ముందే కేంద్రం కొత్త సెబి చైర్ పర్సన్ నియామకానికి దరఖాస్తులు ఆహ్వానించింది. మాధాబీ పురి బుచ్ పరస్పర ప్రయోజనాల వివాదంలో చిక్కుకున్న సంగతి విదితమే. యితే సెబి చైర్ పర్సన్ పదవి కోసం ఆసక్తి గత వారు వచ్చే నెల 17వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని కేంద్ర ఆర్థిక శాఖ జారీ చేసిన వాణిజ్య ప్రకటనలో తెలిపింది. 50 యేళ్ల పైబడిన వారు 25 యేళ్ల పాటు వృత్తి నైపుణ్యం ఉన్నవారు ఈ పోస్టుకు అర్హులని పేర్కొంది. స్టాక్ మార్కెట్లో తలెత్తే సమస్యలను పరిష్కరించగల సామర్థ్యం ఉండాలని పేర్కొంది. న్యాయ, ఫైనాన్స్, ఆర్థిక, అకౌంటెన్సీలో ప్రత్యేక నాలెడ్జ్ ఉండాలి. సెబి చైర్ పర్సన్ పదవికి ఇబ్బంది కలిగించే విధంగా ఆర్థిక, ఇతర ప్రయోజనాలు పొందుతూ ఉండరాదని కేంద్రం తెలిపింది. కాగా ఈ పదవికి ఎంపికైన వారు 5యేళ్ల పాటు, వారికి 65యేళ్ల వయసు వచ్చే వరకు కొనసాగుతారని కేంద్రం వివరించింది.అయితే 2022లో సెబి చైర్‌పర్సన్‌గా నియమితులైన మాధాబీబుచ్ పదవీకాలం 3 యేళ్లకే ముగిసిపోతోంది.



# క్షీణించిన స్విగ్గీ షేర్లు

**ముంబై, జనవరి 28:** ప్రముఖ ఫుడ్ డెలివరీ సంస్థ స్విగ్గీ షేర్లు వరుసగా కుదేలవుతున్నాయి. గత మూడు ట్రేడింగ్ సెషన్లుగా నష్టాల బాటపట్టాయి. మంగళవారం ట్రేడింగ్‌లో షేర్లు మరో 4 శాతం క్షీణించాయి. దీంతో కంపెనీ ఇష్యూ ధర రూ.390 కంటే దిగువమార్క్ రూ.389ను తాకింది. గత ఆరు ట్రేడింగ్ సెషన్లలో ఐదు రోజుల వరుస నష్టాల్ని మూటకట్టుకున్న షేర్లు ఈ వారంలోనే దాదాపు 15శాతం నష్టపోయాయి. ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ జొమాటో గత వారంలో మూడో త్రైమాసిక ఫలితాల్ని ప్రకటించింది. బలహీన ఫలితాల్ని నమోదు చేసిన నేపథ్యంలో కంపెనీ షేర్లు కుదేలయ్యాయి. తన క్విక్ కామర్స్ ప్లాట్‌ఫామ్ బ్లింకిట్ ఆర్డర్లను త్వరితగతిన పూర్తి చేసేందుకు, దూకుడుగా స్టోర్ల విస్తరణ చేపట్టడంతో లాభం తగ్గిందని జొమాటో వివరణ ఇచ్చింది. స్టోర్ విస్తరణ కోసం పెట్టుబడుల్ని వేగవంతం చేయడం వల్ల సమీపకాలంలో నష్టాలు నమోదు కావచ్చని తెలిపింది. ఫలితాల అనంతరం బ్రోకరేజీ సంస్థలు అంచనాలను తగ్గించాయి. దీంతో ఈ షేర్లు అమ్మకాల ఒత్తిడి ఎదుర్కొన్నాయి. క్విక్ కామర్స్ విభాగంలో పోటీ పెరుగుతున్న వేళ, బలహీన త్రైమాసిక ఫలితాలను ప్రకటించడం కూడా జొమాటో షేర్లలోఅమ్మకాల ఒత్తిడికి కారణమైంది. ఈఫలితాల ప్రభావం అటు స్విగ్గీపైనా పడింది. అప్పటి నుంచి క్రమంగా స్విగ్గీ షేర్లు క్షీణిస్తూనేవచ్చాయి.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.